
ఆంధ్రపత్రిక


సచిత్ర వారపత్రిక



4 అణాలు

4-2-'53

ANDHRA PATRIKA ILLUSTRATED WEEKLY


పంచతంత్రం
మిత్రలాభం
కర్త... విశ్వాత్ముల నరసింహమూర్తి
మాయదారి పిల్లి మమ్ము తరిమి తరిమి కొట్టినది. అందినన్ని మూషికాల నట్టే చప్పరించినది.
హత శేషుల తోడ కలిసి బ్రతుకు జీవుడాయంచును దూరంగా పారిపోయి చింతనొందా సాగితిని.
ఒక ఎలుక
"నీ మూలంగానే మాకు ఇంత చేటు వాటిల్లెను. ఉన్నచోటు వుంచకుండ లేవగొట్టి తీసుకొచ్చి కొందరినా పిల్లినోటు కొందరినీ అడవిబాట పట్టించిన అవివేకివి."
ఆప్త జనుల శ్రేయస్సును కోరిన నాకీ విధముగ భంగపాటు ఒదవినందు కెదలోనే వ్యథ పడుతూ తలవంపులకు నొంటరిగా అల్లనల్లన నడిచితిని.
నడిచి నడిచి మరునాటికి - మాపూర్వ నివాసమైన - చూడాకర్ణుని గుహకడ - చేరి తేరి చూచితిని.
అప్పటికే యతులిద్దరు - మాకోటను గునపముతో - నిర్మూలము చేశారు - కంటపడిన నా మిత్రుల కర్ర విసిరి చంపారు - నేనూ నా ప్రజలూ - ఎళ్లకాలలది పోగుచేసి - దాచుకొన్న ధనధాన్యా - లన్నీ దోచుకొన్నారు
"అయ్యయ్యా! అయిందయ్యా! పీడ విరగడయిందయ్యా" ఇంక నీవు నిశ్చింతగ నిద్రపోవచ్చునోయి !!!"
నాయిల్లూ, నా ఆస్తీ, - ధ్వంసధూళి కాగా, నా - మతి చలించిపోయినది - ఇంతలోన చావు తప్పి - బయటపడ్డ మిత్రజనము - నన్ను చూసి దరికి వచ్చి - గొల్లున విలపించారు
అచటినుండి కదలలేక - ఆస్తులపై మమత పోక - కనుచీకటి పడిన వెనుక - గుహను ప్రవేశించాము - మా అలికిడి విని చూడా - కర్ణుడు తన కర్రతోటి - నేల తట్ట సాగాడు.
"పిచ్చి పట్టలేదు గదా? ఎలుకలెక్కడున్నవయా? కర్రతోటి కొడుతావు?"
"అదికాదో యతిపుంగవ! ఎలుకటున్న అలికిడైతే ఊరికె అదిలిస్తున్నా!"
"ఆ ఎలుకలు తమ చోటును వదలలేక వస్తున్నవి అయినా అవి వెనుకటివలె అల్లరిగా తిరగలేవు. ఆస్తంటూ వున్నవరకె ఎవరికైన మిడిసిపాటు!"
అసలే పుట్టెడు దుఃఖం లోన మునిగి వున్న నాకు ఈ మాటల వెటకారం బాణంవలె గుచ్చుకొంది.
కోపంతో వళ్లెరుగక లేని శక్తి తెచ్చుకొని భిక్షాన్నపు పాత్రపైకి ఒక్క వురుకు వురికాను
చూడాకర్ణుడు నాపై కర్ర విసిరి కొట్టాడు ఆయువు బాగున్నందున దెబ్బ తప్పి బతికాను

సంవత్సర చందా
రు. 12-0-0
విడిప్రతికి 4 అ.

ఆంధ్రపత్రిక

సచిత్రవారపత్రిక

Founder : K. NAGESWARA RAO

సంపుటము 45
సంచిక 23
4-2-53

నందన మాఘ బహుళ పంచమి బుధవారము




భారత రిపబ్లిక్ ఉత్సవాలు : ఢిల్లీలో జానపద నృత్య ప్రదర్శనం

ముఖచిత్రం: అవరిండియా వారి 'నా యిల్లు' లో రాజకుమారి.

కాలక్షేపం—	2
గోడమీద బొమ్మ—	6
విస్నెల మబ్బులు—	12
గాలిలో దీపం—	20
చింతామణి దేశముఖ్—	23
విజ్ఞానవీధులు—	26
ప్రభాతం, సంధ్య—	28
ముద్దుపాట—	30
జంతుకోటిలో మానవలక్షణాలు	31
పాడైన ఆట—	34
విచిత్ర వ్యక్తి—	38
సినిమా—	44

రచయితలకు మనవి

మాకు కథలు, గేయాలు, చిత్రాలు, ఫొటోలు పంపేవారు వానిని త్రిప్పి పంపగోరినట్లయితే, రచనలూ చిత్రాలతోపాటు అవసరమైన స్టాంపులను గాని, స్టాంపులు అంటించి చిరునామా వ్రాసిన పెద్దకవర్లనుగాని చేర్చి పంపవలసిందని మనవి. స్టాంపులను పంపేవారికి మాత్రమే వారి రచనలను గాని, చిత్రాలనుగాని ప్రచురించే ముందు ప్రచురణ విషయమై తెలియ పరచగలము. మొందట స్టాంపులనుచేర్చి పంపక, తరువాత ఉత్తరాలు వ్రాసి స్టాంపులు పంపినట్లయితే, వానికి పంపడం కష్టమని రచయితలూ, చిత్రకారులూ గుర్తించ ప్రార్థన. ఈ సందర్భములో రచయితలు, చిత్రకారులు మాకు సహకార మివ్వగలరని ఆశిస్తున్నాము.



తెలియని మనుజుని సుఖముగ
దెలుపందగు; సుఖతరముగ - దెలుపగ
వచ్చున్
దెలిసినవానిం; దెలిసియు
దెలియని నరు దెల్ప బ్రహ్మ-దేవునివశమే.

తా॥ తెలియని మనుష్యునకు సులభముగా దెలుపవచ్చు - తెలిసినవానికి ఇంకా ఎక్కువ సులభముగా తెలియజెప్పవచ్చు. కాని, తెలిసీ తెలియని మనుష్యునకు తెలియజెప్పుట బ్రహ్మదేవునకైనను సాధ్యమా ? సాధ్యముకాదు అని భావము.

ఈ పద్యం చదివినప్పుడు లోకప్రచారమైన ఒక చిన్నకథ జ్ఞాపకం వస్తుంది. పూర్వమొక ఉపన్యాసకుడు సభావేదిక మీద ఎక్కి సభ్యులనందరిని ఉద్దేశించి "ఆర్యులారా! నేను నేడు యీ సభలో ఉపన్యసించబోయెడి విషయము యేమిటో మీ కందరకు తెలిసియే యుండగలదు. నేను యిప్పుడు చెప్పిన మాట సత్యమంటారా ? అసత్యమంటారా ? జవాబు చెప్పండి" అన్నాడు. ఆయన ఫలానా విషయమును గూర్చి ఉపన్యసిస్తాడని అది వరకే నోటీసులు ఊళ్లో పంచిపెట్టబడి యున్నందున, సభలో చాలామంది ముంగ్ర వాళ్లు లేచి, "అవును మాకు తెలుసు"నని సభలో కేకలు వేశారు. వెంటనే ఉపన్యాసకుడు ఆ మాట అందుకొని, "ఆర్యులారా ! మీ కందరకూ తెలిసియున్న విషయమును గూర్చి నేను మీయెదుట ఉపన్యసించుటకు ప్రయత్నించడం కుమ్మర వీధిని కుండలమ్మిన రీతిగా, కమ్మర వీధిని కత్తులమ్మిన విధముగా, కేవలం హాస్యాస్పదంగా ఉంటుందని నాకు తోచుచున్నది. కనుక విషయమంతయూ తెలిసిన మీవంటివారి యెదుట నావంటివాడు ఉపన్యసించక మౌనము వహించడమే మంచిది. ఇంతకంటే నేను మీకు మనవి చేయవలసినది ఏమీ లేదు" అన్నాడు.

అటువంటి మహాపండితుడు సభలో ఉపన్యసించకుండా, అలుక వచ్చిన పెండ్లికొడుకువలె లేచిపోవడం, మంచిపని కాదని కొందరు పెద్దలు వెంటనే సభలో లేచి "అయ్యా, మీరు చెప్పబోయేది మాకు తెలియనే తెలియదు కనుక దయచేసి ఉపన్యాసం చెప్పండి" అని కేకలు వేశారు. తిరిగి ఆ ఉపన్యాసకుడు తన తలపాగా సవరించుకుంటూ లేచి, "సభాసదులారా ! నేను చెప్పబోయేది మీకు తెలియనే తెలియదు అన్నారు. ఆమాట నాకు కర్ణకంటకంగా ఉంది. నేను చెప్పబోయేది మీకు తెలియగలదనే ఆశతో, మీరు దీనిని అర్థం చేసికొని జీర్ణము చేసికోగలరనే ఆశతో నేను యీ సభ ఏర్పాటు చేయించాను. కాని, నేను శ్రమపడి ఉపన్యసించినప్పటికీ, నేను చెప్పబోయేది మీకు తెలియదనిన్నీ, మీకు అర్థము కాదనిన్నీ అంత ఖండితంగా ఖచ్చితంగా మీరు చెప్పుచున్న సందర్భంలో నేను చేయబోయే ఉపన్యాసం అంతా చెవిటివానికి శంఖం ఊదినట్లే అవుతుంది. నేను మీకు అర్థం కాజాలనట్టి అనేకక్లిష్టమైన విషయాలన్నీ ఉపన్యసించడమున్నూ, తద్వారా మిమ్ములను నా ఉపన్యాస శ్రవణముతో కష్టపెట్టడమున్నూ భావ్యమైన పనికాదు. కనుక, యీ ఉపన్యాస సంకల్పమును నేను యింతటితో మానుకొనుచున్నందుకు నన్ను క్షమించవలెను" అని చెప్పి తనకుర్చీలో కూర్చున్నాడు. సభలో కల్లోలం ప్రారంభమైంది. బహు దూరప్రాంతమైన ఉత్తర హిందూస్థానమునుంచి ఆంధ్రదేశానికి యిటువంటి పండితోత్తముడు రాక రాక వచ్చాడు. ఆయన ముఖతః కొన్ని అమూల్యములైన విషయాలు వినవలెనని కుతూహలాయత్తచిత్తులై శతసహస్రంగా సమీపగ్రామాల నుంచికూడా సభ్యులు శ్రమకోర్చివచ్చి సమావేశమైనారు. తల్లక్రిందులుగా తపస్సు



చేసినప్పటికీ, యిటువంటి మంచితరుణము మరల రాదు అనేభావం అందరికీ కలిగింది. అందువల్ల సభలో రెండు పార్టీలు ఏర్పడ్డాయి. కొందరు లేచి "మాకు మీరు చెప్పేవిషయం తెలియదని తలంచకండి" అని కేకలు వేశారు. మరి కొందరు లేచి "మీరు చెప్పబోయేది ఏమిటో మాకు తెలియదు గనుక వినగోరుచున్నాము" అని కేకలు వేశారు. ఈ విధంగా సభలో రెండు భిన్నపక్షాలవారు ఏర్పడి, వేర్వేరు నినాదాలు చేయడం ఆ ఉత్తర హిందూస్థాన్ కోవిదుడు బాగా గమనించాడు. ఆయన వెంటనే లేచి "ఆంధ్ర మహాజనులారా! మీలో మీరు ప్రతికలియక వివాద పడవద్దు. ఇప్పుడిందువల్ల కలిగిన దుర్భర ప్రమాదం ఏమీ లేదు. నే చెప్ప బోయే విషయము తెలిసినవారు మీలో కొందరైనా ఉన్నారనే మాట నిశ్చయము. నే చెప్పబోయేది ఏమిటో ఏమీ తెలియదనే వారు మరికొందరు మీలో ఉన్నారనే మాటకూడ నిశ్చయం. కాబట్టి నా ఉపన్యాస విషయాలు తెలిసినటువంటివారు, అవి తెలియనటువంటివారికి, తెలియజెప్పినట్లయితే, నాకు ఈ ఉపన్యాసశ్రమ లేకుండా చేసిన వారవుతారు. నేను మీవల్లకోరే సహాయం అంతకంటే ఏమీ లేదు. ఈ సహాయం మీరు నాకుచేస్తే, మీరు నన్ను సన్మానించినట్లుగానే ఎంచుకుంటాను" అని చెప్పి విరమించి సభవారికొక నమస్కారం చేసి తనకు మెడలో మొదట వేసిన గులాబీ పూలదండతో సహా గిరున తిరిగి గుర్రపుబండి ఎక్కి మెరుపుతీగవలె మాయమైనాడు.

తెలిసినవానికి సులభముగా తెలియజెప్ప వచ్చుననే మాటకూడా, తెలిసి చెప్పిన మాటగా లేదు. తెలిసినవానికి తెలియజెప్ప వలసిన అవసరం ఏమిటి? "ఏ" అను వాడు తెలిసినవాడు. "బి" అనేవాడు కూడా తెలిసినవాడే. అటువంటి సందర్భములో "ఏ" అనేవానికి "బి" అనేవాడు బోధించ వలసిన అవసరంఏమిటి? ఏమీలేదు. అతడూ పండితుడే, యితడూ పండితుడే. అయితే, పాండిత్యం అనేదికూడా పరస్పర విద్యా వ్యాపార వస్తువువంటిది. మనకు ధాన్యం పండితే, వారికి ధనియాలు పండవచ్చు. వీరిసరకు వారికి యిచ్చి, వారి సరకును వీరు తెచ్చుకోవచ్చు. ఒకరు సంస్కృతంలో పండితులు. ఇంకొకరు ఇంగ్లీషులో పండితులు. వీరి ఇంగ్లీషును వారికి నేర్పవచ్చు—వారి సంస్కృతమును వీరు నేర్చుకోవచ్చు. కనుక సంస్కృత పండితుడు సంస్కృతంబాగా తెలిసినవాడే అయినప్పటికీ, యింగ్లీషు విషయంలో తెలియని వాడే అవుతాడు. అదేవిధంగా ఇంగ్లీషు తెలిసినవాడు సంస్కృత విషయంలో తెలియనివాడే అవుతాడు. కాబట్టి, ఒకవిధం • తెలిసిన వాడై, ఇంకో విధంగా తెలియనివాడై ఉండడంచేత యితడు కూడా తెలిసియు తెలియని మనుష్యులలో చేరుతాడా? అనే సందేహం కలుగుతోంది. ఉభయులలో ఎవరికి గీర్వాణం ఎక్కువైనా (విద్యాగర్వం ఎక్కువైనా) వారి వినిమయ విద్యా వ్యాపారం వెనుకంజవేస్తుంది. విద్వాంసులకు గీర్వాణం బలిస్తే విద్యకు అవరోహణమే గాని ఆరోహణం లేదు. మన పండితుల గీర్వాణమే శాస్త్రాలను రహస్యంగా పూడ్చి మన విద్యలకు నిర్వాణం ప్రాప్తింప జేసింది.

ఆ లెక్కకు వస్తే, ఏదైనా ఒక్క శాస్త్రంలో అయినప్పటికీ, "పూర్తిగా తెలిసినవాడు" అని ఎవరివిషయంలోనైనా చెప్పడానికి సాధ్యమవుతుందా? "సర్వజ్ఞత్వము సాంబమూర్తిది, మనుష్యప్రజ్ఞ యల్పంబు, దుర్గర్వంబుల్ కొలగావు" అన్నారు. సర్వం తెలిసినవాడు సాంబమూర్తి ఒక్కడే. అందువల్ల సాంబమూర్తికి "సర్వజ్ఞుడు" అనే నామధేయంకూడా ఉంది. మనుష్యులలో, ఎవరైనా "సర్వజ్ఞుడను"

కురువంశమువారే తురుష్కులు

కర్నల్ టాడ్ రచించిన "రాజస్థాన్ చరిత్ర"లో యిట్లు వ్రాసియున్నాడు:

మన పురాణములలో "తురుష్కుడు" అని చెప్పబడినవాడు "తుర్క"యొక్క కుమారుడైన "టామక్" అని చెప్పట కెట్టిసందేహమున్నూ లేదని తురుష్కస్థాన చరిత్రకారుడగు అబ్దుల్ గాజీ యొక్క అభిప్రాయమై యున్నది ఇతని సంతతివారిని బట్టి ఆ దేశమునకు "తుకారిస్తాన్" లేక "తుర్కిస్థాన్" అని పేరువచ్చెను.

మహాభారత యుద్ధానంతరము చంద్రవంశములోని యదుశాఖవారు మున్నగువారు టర్కీలోని ఖొరాసానును పరిపాలించి యుండిరని రాజపుత్రస్థానములో జైసల్మేరు వద్ద దొరికిన ప్రాచీన చరిత్ర గ్రంథములలో చెప్పబడి యున్నది.

పైన జెప్పిన యదు వంశము (యాదవ వంశము) వారు మాత్రమే గాక, కురువంశములోని వారైన కురుపుత్రులు కూడా చాలా మంది యీ ఖొరాసాను మున్నగు ప్రాంతములకు వెళ్ళి విస్తరించిరి. మన పురాణములలో చెప్పబడిన "ఉత్తర కురువంశీయులు" యీ ప్రాంతములలోనే యుండిరని చెప్పవచ్చును. ప్రాచీన గ్రీకు గ్రంథకర్తలు వీరిని "ఉత్తురు కురే"యని వ్యవహరించిరి. "ఉత్తురు కురే" జాతి వారే "తురుకురే"లు లేదా తురుష్కులు అని పిలువబడుట సంభవించెను. "తురుకురే" శబ్దమే "తుర్క"గా మారెను.

భారత దేశములోని సూర్య చంద్రవంశములవారు తమలో ఎక్కువగా నున్న జనులను యీ దూర దేశములకు ఎడతెగకుండ బంపుచుండిరి. ఈ తురుష్కస్థాన ప్రాంతము లే ఉత్తర కురు భూములు.

అనే బిరుదు తగిలించుకొనుటకు వీలు లేదు. అది కేవలము దుర్లభ్యం. అట్టి అహంకారం, కొఱగాని వికారంగా ఉంటుంది. సకలశాస్త్రపారంగతుడనని చెప్పుకొనుటకు ఎవరికీ సాధ్యం కాదు. ఎందుచేతనంటే, "శాస్త్రము లపారములు, మన్కి క్షణికతరము." మన జీవిత కాలము క్షణికతరమైనటువంటిది.

జగత్తును గూర్చిన నియమ ధర్మములను వివరించేవి శాస్త్రములు. జంతు ధర్మమును వివరించేది జంతుశాస్త్రము. వృక్ష ధర్మమును వివరించేది వృక్షశాస్త్రము.

నక్షత్రమండలిని గూర్చిన శాస్త్రము ఖగోళ శాస్త్రం. ఈవిధంగా శాస్త్రాలు అనంతంగా ఉన్నాయి. ఒక్కొక్క శాస్త్రం అగాధంగా ఉంది. కాబట్టి యీ జగత్తు ఎంత అనంతమైనదో దానిని గూర్చిన ధర్మములను సత్యమును నిరూపించేటటువంటి శాస్త్రజ్ఞానం కూడా అనంతమైనదే. "సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ"- సత్యమున్నూ, జ్ఞానమున్నూ అనంతమైనవి. అటువంటి సందర్భంలో పూర్తిగా తెలిసినవాడుగాని సర్వశాస్త్ర పారంగతుడుగాని సర్వజ్ఞుడుగాని మానవమాత్రులలో ఉండడు. అటువంటి వాడు యీ మహిలో నహి. కనుక, యీ మానవకోటిలో ఉన్న పండితులు మొదలుకొని పామరులవరకూ అందరూ అసమగ్ర విషయజ్ఞులేగాని, సర్వజ్ఞులెవ్వరూ లేరు. కనుక మనమందరమూ అసంపూర్తిగా తెలిసినవాళ్లమే. అంటే ఏమిటి? మనకు ఏ విషయమును గూర్చియైనా కొంతవరకే తెలుసు; చాలావరకు తెలియదు. కాబట్టి, ప్రపంచంలో ఉన్న మనుష్యులందరూ తెలిసీ తెలియని మనుష్యులే.

అంతేకాదు. తెలియని విషయాలుకూడా తెలిసినట్లుగా పరిపాటిగా ప్రస్తావిస్తాం. ఒక సినిమాతారను ఒక ఫిల్ములో ఒక కళోపాసకుడు తెరపుతీరా చూచిన తర్వాత, తాను సాక్షాత్తు, స్వర్గసౌఖ్యం అనుభవించినట్లుగా తన్మయత్వం పొందుతాడు. ఆ ఫిల్ము స్వర్గానికి బెత్తెడు హెచ్చు తగ్గుగా ఉంది అంటాడు. తా మెచ్చిన తార రంభ అంటాడు. అందం విషయంలో ఆమె నిజంగా "రంభ" వంటిదే అని నిర్ధారణ చెయ్యడానికి, ఆ కళోపాసకుడు అదివరకెప్పుడైనా రంభను చూచియున్నాడా? లేదు. రంభను చూచిన వాళ్ళు ప్రస్తుతం సజీవులైన కవులలోగాని, కళోపాసకులలోగాని ఎవ్వరూ లేరు. స్వర్గస్థులైన కళోపాసకులు ఎవరైనా ఆ స్వర్గలోకంలో ఆ సౌందర్యరాశిని చూస్తే చూడవచ్చు. దివంగతులైన కవులకు మాత్రమే, రంభతో మన మానవస్త్రీలను పరిపోల్చి శ్లాఘించడానికి తగిన అర్హతగాని యోగ్యతగాని ఉంటుంది. సజీవకవులు ఎంత సజీవ కవిత్వం వ్రాసినప్పటికీ, ఒక స్త్రీని "రంభ" యని వర్ణిస్తే అది వట్టి దంభాచారి ప్రగల్భంగా ఉంటుంది. అసలైనరంభను తాను అదివరకు చూచినట్లుగానూ, తాను దివికేగి వచ్చినట్లుగాను, బడాయిమాటలు చెప్పినట్లవుతుంది. దివి కేగిన కవులు అట్లా వర్ణించవచ్చును గాని, బ్రతికియున్న కవులు అట్లా వర్ణించడంవల్ల ప్రయోజనం లేదు. వారి మాట విలువలేనిమాట అవుతుంది సత్యం లేని సత్తువలేనిమాట అవుతుంది సజీవ కవుల నిర్జీవకవిత్వం అవుతుంది రంభ అంటే ఎట్లా ఉంటుందో చూడకపోయినా చూచినట్లుగానూ, స్వయంగా ఆమెతో తాను మాట్లాడి వచ్చినట్లుగాను, పదిమంది మధ్య ప్రస్తావించడం ప్రలాపించడం చాలామందికి అలవాటు. స్వర్గం అనేది చూడకపోయినా, "స్వర్గతుల్యంగా ఉంది" అని మెచ్చడంకూడా ఇచ్చకపు మాటయేగాని, ఇంకొకటి కాదు. గుచ్చిగుచ్చి అడిగితే, గుడ్లు మిటకరించి "టెంకాయ పిచ్చికొండ" అనవలసినదే ఆ కవీశ్వరుడు. కాని అటువంటి కవియొక్క కవిత్వ మాధుర్యం అమృతతుల్యంగా ఉంది అని మనము మెచ్చుకొంటాము. "అమృతం" అంటే ఎన్నడూ రుచిచూచి యుండనటువంటి మర్త్యులం గనుక నిజంగా మనము ఎప్పుడైనా ఒకసారి అమృతమును రుచిచూచి యుండినట్లయితే, మృత్యుభయం అనేది మనకు ఉండదు. అప్పుడు మనము మర్త్యులంగాని మానవులంగాని కాము. మనము అమరులము "(దేవతలము)" అవుతాము. కాని, ప్రస్తుతం మర్త్యులమై యుండిన్నీ, అమృతంయొక్క రుచి ఎరిగియున్నట్లుగా దంభములు పలకడం ఎందుకు? "స్వామీ! మీకవిత్వం అమృతతుల్యంగా ఉంది" అని వ్యర్థాలాపములు చేయడం ఎందుకు?

కాని, కవిత్వంలో వ్యర్థపదాలు లేకుండా పద్యం నడకసాగదంటారు.

"అరయన్ శంతనపుత్రుపై విదురుపై నక్రూరుపై...బరగన్ జాలు భవత్కృపారసము నాపై గొంత రానిమ్ము!"

అనే పద్యం చూడండి; పద్యం బాగా ఉంది. కాని, పద్యం ప్రారంభించడంలో "అరయన్" అనే మాట ప్రయోగించాడు కవి - "అరయన్" అంటే అర్థం ఏమిటి? "అరసి చూడగా" లేదా "పరిశీలించి చూడగా" అని అర్థం - ఆ మాట లేకపోతే ఆ పద్యానికి వచ్చిన ప్రమాదం ఏమీ లేదు. నిజమే - కాని, "హైలేస! హైలేస" అని అంటేనే గాని, బండి చక్రాన్ని గండిలోనుంచి కంకరరోడ్డుమీద కెక్కించడానికి వీలులేదు. ఏదో ఒక పదంతో పద్యాన్ని "హైలేస" అని ఎత్తుకున్న తర్వాత, అది ఇక రస్తామీద కెక్కి రయ్యిమని నడుస్తుంది. "హైలేస" అనేది ఏవిధంగా వ్యర్థపదం కాదో, "అరయన్" కూడా అదేవిధంగా వ్యర్థపదం కాదు. కనుక అటువంటిపదాలు కొన్ని కవిత్వధారకు నడకకు అవసరము. ఆ పదములను కేవలము వ్యర్థపదములని త్రోసిరించడానికి వీలులేదు. ఇటువంటి పదాలు కొన్ని పద్యారంభంలోనే గాక మధ్య మధ్య కూడా కొందరికి అవసరమౌతూ ఉంటాయి.

మరికొందరికి పద్యంచివరకూడా అవి ముక్తాయింపులాగున అవసరమవుతూ ఉంటాయి. 'ధరలో సుమతీ' అని పద్యం ముగిసినప్పుడు "శ్రీమద్రమారమణ గోవిందోహరి" అన్నట్లు ఉంటుంది. సభ అంతా అయిన తర్వాత ఏదో ఒక జయజయధ్వానం చేస్తేనే తప్ప తృప్తిగా సభ సమాప్తమైనట్లుగా తోచదు. సత్యాగ్రహం రోజులలో సభంతా అయిన తర్వాత "అలీ సోదరులకూ జై" అనేవారు. ఆ మాట గృహస్థు అయినవాడు నోటినిండా అంటే, ఏ యిల్లాలు సంతోషించదు? పదరు "అలి సోదరులు" (బావమరదులు) అంతికన్నా అధికానందం పొందుతారు. కాని "ఆత్మ సోదరులకూ జై" అని మనము నోటినిండా అనవలసిన రోజులివి. మద్రాసులో ఉన్న ఆంధ్రుల సంగతి మనకెందుకు? అని కోస్తా ఆంధ్రులు అనడానికి వీలులేదు. మద్రాసు ఏమైతే మనకేమి? అని రాయలసీమ ఆంధ్రులున్నూ కోస్తా ఆంధ్రులున్నూ చూస్తూ కూర్చుండడానికి వీలులేదు. "మా కారోగ్యం మాకాయుష్యం" అనే తత్వంలోకి ప్రతివాడూ దిగినట్లయితే, "ఎవరికి వారే యమునా తీరే" అన్నట్లవుతుంది. "నా కారోగ్యం నాకాయుష్యం" అనేవానికి "నా" అనే వాళ్లు ఉండరు. తన లాభం తనకు తెలియనివాడే "తాను పట్టిన కోడికి మూడు కాళ్ళు" అని వాదిస్తాడు.

త్రిలింగదేశానికి మూడు కోట్ల జనాభా ఉండడంచేతనే దానికి సంబంధించిన ఏ వ్యవహారమైనా తీన్ తేరా అవుతూ ఉన్నదని కొందరి నమ్మకం. మద్రాసునగరము విషయములో "ఒక మాట, ఒక బాణము" అన్నట్లుగా ఆంధ్రులందరూ ప్రవర్తించాలి అని దివంగతులైన పొట్టి శ్రీరాములుగారు నెత్తిమీద మొట్టి కొట్టి చెప్పినట్లుగా మద్రాసులోనే ప్రాయోపవేశదీక్ష సాగించి, ఆ మద్రాసు నగరమునే ఈ మహా పవిత్రాంధ్రతపస్వి పుణ్యభూమిగా చేసెను. ఆంధ్రరాష్ట్రమునకై ఇంతకంటె మహాత్యాగం ఏ ఆంధ్రుడు చేయగలడు? కాని, అటువంటి ఆంధ్ర తపోనిధియొక్క స్వజనస్థానమును, స్వసంకల్ప సాధన క్షేత్రమును ఆంధ్రులు ఎంగిలి విస్తరివలె విడచిపెట్టి పోతారా?

నేటి మద్రాసు రాజధానిలోని తెలుగు జిల్లాలన్నీ ఆంధ్రరాష్ట్రంగా ఏర్పడినట్లయితే, మద్రాసు రాజధానిలో యిక మిగిలి ఉండేటటువంటి ఛిన్నభాగమంతా

(49-వ పేజీ చూడండి)

గోడ మీద బొమ్మ

శ్రీ బలివాడ కాంతారావు (చిన్ననవల)

(గతసంచిక తరువాయి)

3

శ్రీకాకుళం వీధిలో వున్న అత్తవారింటికి రామం చేరేసరికి రాత్రి పదిన్నరైంది. తలుపింకా తట్టకుండానే జానకి వచ్చి తలుపుతీసి గబ గబ లోనికి వెళ్ళిపోయింది.

రామం మేడమీదకు వెళ్ళాడు. ఇంతవరకూ వున్న పులివేషాన్ని వూడబెరికేసరికి యైదు నిముషాలు పట్టింది. జానకి గదిలో లేదు. టేబిలుమీద మూతపెట్టి వున్న వెండిగ్లాసు తీసి చూశాడు. కాఫీ చల్లారిపోయివుంది. ముఖం ప్రక్కకు త్రిప్పినా మోదాన్ని గొలిపే ముగ్ధమధురమంతా దానిలో దాచిపెట్టిందన్నట్లుగా ఆప్యాయంగా, "చాలబాగుంది కాఫీ" అన్నాడు గుమ్మందగ్గర నిల్చుని.

జానకి గాబరాగా వస్తూ, "అబ్బే! అబ్బే! చల్లని కాఫీ త్రాగకండి!"

అలక సాగించటంవల్ల, ముసక వెన్నెల్లో కలువపువ్వులావున్న యిల్లాలివైపు కళ్ళెప్పగించి చూశాడు. జానకి తొట్రుబాటుతో తన ఓటమిని గుర్తించకుండా చేసుకోబోయింది. ఎర్రబడిన ఆమె ముఖంవైపు చూచి, "కోపంవచ్చిందా?" అన్నాడు. వెంటనే జానకి ముఖం భర్తవైపు త్రిప్పి నవ్వింది.

జానకి గదిలోనికి వస్తూ, భర్తచేతిలోని వెండిగ్లాసు తీసికుని, "అన్నమాట నిలబెట్టారు కారు!" అంది.

"ఏం మాట?"

"ఇక మరేం చెప్తాను? అంతలోనే మరచిపోతే!"

రామం నాలిక కరచుకుంటూ; "అయ్యో! మరచిపోయాను సుమా! సాయంత్రం వరకూ వల్లె వేసుకుంటూనే వున్నాను ఈ రోజు సినిమాకు వెళ్ళాలని. అసలు ఈ వేళ భోజనం మీద"

"సరి సరి! పదండి. అన్నం తినగలరో లేదో చూడాలి!"

"మరేం రుచీ లేదు. అలవాటు పడ్డాంగా!" జానకి నవ్వుతూ, "రామ రామ! పశువులైన తినవండీ యీరోజు బియ్యం. మీకు వడ్డించి ప్రక్కకు తప్పుకుంటాను."

"మరేం ఫరవాలేదు! మనిషికి పశువుకు మధ్య రాను రాను తేడా తగ్గిపోతూందిలే! నగునవడు."

వరండాలో భోజనం చేస్తూండగా సుందరమ్మ దగ్గరగా వచ్చి నిల్చుంది. అమ్మ నిద్రపోయిందనుకుని నాలుగుమాటలు రామం మీద విసరినందులకు జానకి నాలుక కరచుకుని సిగ్గుతో ముఖం చూపించలేక పోయింది.

"ఎనిమిదైనా ఇంటికి రాకపోతే పెద్దాడ్ని వారింటికి పంపించాను. అప్పుడే వెళ్ళిపోయావని చెప్పారుట. అసలే ఆఫీసులో పనిహెచ్చు. వేళకు భోజనం లేకపోతే యెల్లా నాయనా!"

రామం అత్తగారి మాటలకు యేమీ జవాబీయలేదు. సుందరమ్మ తన నూటయెనభై పౌనుల శరీరాన్ని సర్దుకుని పదిలంగా కూర్చుంటూ, "మన పెద్దాడ్ని ఎక్కడికి త్రిప్పినా రూపాయి పావలాకయినా సేరు బియ్యం దొరకలేదు. పోనీ యిదైనా వేడిగావుంటే కొస్త తినేవాడివి!"

ఈ మాటలు ఆమె అనేసరికి పంతం పట్టినట్లుగా పళ్ళెం ఖాళీ చేసేశాడు. సుందరమ్మ, "అమ్మా! కొత్త అన్నం తెచ్చిపెట్టు" అంది. జానకి ముసిముసినవ్వుతో లోకుంచే తియ్యని కంఠస్వరంతో అంది. "ములగకొండలు నమిలిన క్రొత్తల్లుడిలా వుంటే...!"

ఈ మాటలతో అల్లుడి చల్లనినవ్వు చూసి ముఖం త్రిప్పి లేచిపోయింది. అత్తగారు గదిలోనికి వెళ్ళిపోవటం చూచి రామం వంటయింటివైపు చూస్తూ, "నీయిష్టం. ఎంత అన్నం వేస్తావో వెయ్యి!" అన్నాడు.

"అలా అంటే సేరుబియ్యం అన్నం వేసేగలను!"

"నేను తినవప్పుడు గా!"

"అయితే పందెం వెయ్యండి."

"సరే! నీ ఇష్టంవచ్చిన పందెం వేస్తాను."

జానకి నవ్వుతూ దగ్గరకువచ్చి తేలిగ్గా, "నేనే ఓడిపోయానండీ" అంది.

"మామూలేగా."

"ఏమిటి?"

"ఓడిపోవటం" అంటూ లేచి చెయ్యి కడుగుకొని మేడమీదకు వెళ్ళిపోయాడు. పనులన్నీ సరిచేసికొని జానకి వచ్చేసరికి పదినిముషాలయింది. గదిలో ఎదురుగా నిల్చున్నా రామం ముఖం యెత్తకుండా ఆలోచనలో పడ్డాడు. జానకి వెనుకనుండే వచ్చి, "అంత ఆలోచనేమిటో?"

"అబ్బే ఏమీ లేదు!"

జానకి కిలకిల నవ్వుతూ, "నాలిక చివరన వుంటుంది" అంది.

"ఏమిటి, అబద్ధమేనా?"

జానకి దరహాసవదనంతో ముఖం క్రిందకు దించింది. రామం ఆమె చెయ్యి పట్టుకుని గవాక్షం దగ్గరకు లాగుతున్నాడు. అతని వక్షమునకు ముఖమును ఆన్చి భర్తవైపు సిగ్గుతో క్రీగంట చూసింది. రామం ఆమె ముఖాన్ని చేతితో పైకెత్తి మీనములవంటి ఆమె కళ్లలో వలపు దృష్టులను గ్రోలుతున్నాడు. హఠాత్తుగా క్రింద గదిలోనుండి యేడుపు వినిపించింది. ఆ ఏడుపు కొద్దికాలములోనే గగ్గోలుగా మారేసరికి యిద్దరు క్రిందకు పరుగెత్తారు. ఆ ప్రక్క కుర్రాడు ఆ మూలగదిలో కుడి చేతిని పట్టుకుని యెగిరి గంతులువేస్తూ గగ్గోలు పెడ్తున్నాడు. సుందరమ్మ గెంతుతున్న కొడుకును పట్టుకుని గాబరాపడుతోందిగాని యేమీ చెయ్యలేకపోతోంది. జానకిని చూడగానే సుందరమ్మ ఆత్ర



"రాధికా విరహం"—చిత్రకారుడు శ్రీ కె. రామచంద్ర రావుగారు విజయవాడ

అప్పటికి అర్ధరాత్రి దాటిపోయిందేమో, ఆరైలు పెట్టెలోవున్న అంత మందికీ నిద్ర ముందుకు వస్తోంది. కానీ కునుకు తీయటానికి వీలు లేకుండా తోటి ప్రయాణీకుడు ఒకడు పెద్దగా గుర్రు పెట్టుతున్నాడు.

ఆ గురకను చూసి ప్రతివాడూ చిరాకు పడ్డాడు. ఒక ముసలాయన మాత్రం ఎలాగో ధైర్యంచేసి ఆగురక పెట్టుతున్నాయనను తట్టి నిద్ర లేపాడు.

"ఏం? ఎందుకు?" అని అడిగాడు గురకపెట్టిన వ్యక్తి, కళ్లు నలుపు కొంటూ.

"నువ్వు పెట్టే గురకతో మాకు ఎవ్వరికీ నిద్ర పట్టకుండా వుంది." అని ఆ ముసలాయన అనేశాడు.

"నేను గురక పెట్టుతున్నానని మీ కెలా తెలుసు?" - ఆవ్యక్తి అడిగాడు.

"తెలియటమేమిటి? నా చెవులార వింటేను!" ఆ ముసలాయన విసుగ్గా సమాధానమిచ్చాడు.

"మీ చెవులకు వినిపించే ప్రతిదానినీ నమ్మకండి." అంటూనే ఆవ్యక్తి మళ్లా ముసుగుదన్ని గుర్రుపెట్టి నిద్రపోయాడు.

★ గోడమీద బొమ్మ

తగా, "అముష్టి తేలువిడికోసమే పుట్టిం దే!" అంటుంటే రామం దగ్గరగా వచ్చి బావ చెయిపట్టుకుని, 'ఏది యేది యెక్కడోయ్" అని వూదుతూ, "మరేం ఫరవాలేదోయ్. వుండు మంత్రం వేశాను. ఒక్క నిముషంలో పోతుందిలే! జానకీ - వేగంగా వెళ్లి ఉల్లిపాయలు నూరి ముద్దతీసుకురా నేను వెంకట్రావును తీసికొని వస్తాను."అని బయటకు వెళ్ళాడు.

వెంకట్రావు వస్తూనే చాల ధీమాగా, నీగోల ఆచివరకు వినిపిస్తూంది." కుర్రాడిని పట్టుకున్న సుందరమ్మ వేపు చూస్తూ, "మా అబ్బాయికూడ ఈ యీడువాడే నా- రక్తం చిమ్మినట్లు యెంత బాధినా యేడవ దండి. ఏవో పంది కొక్కు చేష్టలు చేస్తూంటాడు. నేను మరి స్పెర్ చెయ్యను."

రామం చివాలున చిన్న బావను దగ్గరకు తీసికుంటూ, "చస్తుంటే! ముందు మంత్రం వెయ్ బావా! తరువాత అవన్నీ చెప్పొచ్చు!"

"ఏస్! ఇదెంత సేపటిలో కోయ్" అంటూ మంత్రం వెయ్యటానికి వుపక్రమించినాడు. "చెయ్యి గట్టిగా దులుపు" అన్నాడు.

"కొంచెం సేపు ఆగు ఇంకోమంత్రం వేస్తే చాలుతే" రామం వరండాలోనికి కుర్రవాడిని ఎత్తుకుని తీసుకుని పోతూ, ఆ చెయ్యిగట్టిగా పట్టుకుని గాలిమంత్రాలు మధ్య మధ్య మాటలతో వేస్తున్నాడు. వెంకట్రావు మంత్రం మాట యెలావున్నా జానకి వేసిన ఉల్లిపాయరసం కొంతవరకు పనిచేయటం వలన యేశుపు కొంతతగ్గింది.

తలుపుకు చేరబడి కూర్చున్న సుందరమ్మతో వెంకట్రావు నెమ్మదిగా మాటలు కలుగజేసుకున్నాడు.

"ఉదయం వచ్చాను. మీరేదో పని తొందరలోవుండి వుంటారు"

"ఆహా...!అయ్యో వచ్చారని తెలియనే లేదండి"

"ఫరవాలేదులెండి! మా అమ్మాయి సమాధానం యిచ్చింది"

"దానికి మంచీ చెడ్డా తెలియదండి బాబూ! చిన్నపిల్ల."

"అబ్బే! ఈమాత్రానికి యింత యిదౌతారేమండీ! ఏదో మా బావకోసం వచ్చాను. అప్పటికే ఆఫీసుకు వెళ్లాడని తెలిసింది!"

సుందరమ్మ యేదో అనాలనుకున్న మాటలను, రామం కుర్రాడ్ని తీసికుని వచ్చి, "ఇంకోమంత్రం వెయ్యి బావా!" అనటంతోనే అర్థోక్తిలోనే ఆపేసింది. వెంకట్రావు తిరిగి మంత్రం వేసి, "ఈ నిమిషంనుండి నిన్ను చూస్తే చాలు తేళ్లు పారిపోతాయిలే. సరే! ఇక పడుకో!" అన్నాడు.

"బావగారు! మీరు మళ్ళీ మంత్రం వెయ్యరూ!" అంటూ కుర్రాడు రామం వేపు తిరిగాడు కళ్ళు నులుపుకుంటూ. వెంకట్రావు నవ్వి, "ఆరి పిడుగా! చూడమ్మా నీ కొడుకెంత కృతఘ్నుడో!" సుందరమ్మ నవ్వుతూ, "ఆ బావంటే యెంత అభిమానంవుందో అంత భయం కూడా వుందండీ!"

"కుర్రాడు మరి!"

"నీ మంత్రమే బాగా పనిచేసింది బావా!" అంటూ రామం కుర్రాడ్ని తీసుకపోతూనే వెంకట్రావ్ సుందరమ్మతో అంటున్న మాటలు విని ఆగాడు.

"ఈ మంత్రం నేను నేర్చకపోదును. మా మరదలుపిల్లమీద కసితీర్చుకోడానికి పట్టుబట్టి నేర్చాను!"

"ఏమిటి బావోయ్ కథ?"

"మా అత్తారింటిసంగతి నీకు తెలుసుగా! ఇల్లాంటి భవనాల్లోనే తేళ్లంటే అత్రేతాయుగంనాటి పెంకుటిండ్లో వాటికి కరువా? ఒకసారి అంటే అప్పుడు నేను యిలాంటి పేడా పరక మనిషిలా లేనులే. అత్తవారింటికి ఆ వూర్లో యే అల్లుడూ అంత హుషారుగా తయారై వెళ్లలేదంటే నమ్మ. సరిగ్గా పండగరోజునాటి రాత్రి మా అత్తగారి యెడమకాలి వ్రేలుకు తేలు ముద్దెట్టుకుంది. దానితో ఆవిడగారు పెంకు లెగిరేలా గగ్గోలు పెట్టోంది. సమయంలో సమయమని మా మరదలు నన్నాడించబోయింది."

"ఏం చేసింది బావా?"

"ఏముంది? మాటల్లో మాట! ఇంత లావుగా అంత పొగ్గా వున్నావుకదా-తేలు మంత్రమే రాదా? అంది. దీనితో అందరితోపాటు మా అత్తగారు కూడా నవ్వేశారు. నాకు చాలా నామోషి కనిపించింది!"

రామం నవ్వుతూ "అది యెక్కడవుందో కాని, మా కృతజ్ఞత చూపించాల్సిందే" అన్నాడు. మళ్ళీ వెంకట్రావు అందుకుని,

"పూర్తిగా వినవోయ్! ఇంకోసారి వాళ్లింటికి వెళ్ళినప్పుడు నేను కోరినట్లుగానే జరిగిందిలే. నేను వెళ్లేసరికి చీకటిపడింది. మరి రెండుకూరలు వండాలిగా. మరదలు పిల్ల వంటకు తయారయ్యింది. అటకమీద కట్టెలు తీస్తూంటే మాగట్టిగా యిచ్చిందిలే. ఇలాంటి అలాంటి తేలు కాదది. ఇంక చూడవోయ్ బావా! - వెక్కిరించి వెక్కిరించి పిల్లను యేడిపించేశాననుకో."

రామం వెటకారంగా, నవ్వుతూ, "మా మంచి పనిచేశావులే" అన్నాడు.

"కాదూ? అందరి ఆడవాళ్ళలో మీసంగల మగాడ్ని అలా కమ్మకట్టేసిందికదా? పెళ్ళయితే తన మొగుడ్ని ఆడించదూ? మాంచిగుణపాఠంలే!"

"అయితే ఇంతకీ మంత్రం వేశావా?"

"కొంతవరకూ యేవో మందులుమాకులూ వాడారు. దేనికీ లొంగలేదు. అప్పుడు మరి మన ప్రతాపం చూపించాలంటే వూరుకుంటే లాభంలేదుగా! క్రొత్తగా నేర్చానేమో — ఒక్కమంత్రంతో నే పుఫ్‌మని పోయింది."

వరండాలోంచి జానకినవ్వుకు రామం నవ్వు తోడైంది. సుందరమ్మకూడ నవ్వాపుకోలేక ముఖం ప్రక్కకు త్రిప్పింది. వెంకట్రావు లేచిపోతూ, "బావా! నవ్వుతావుగానీ, ఆ పెంకితనం, అగోర్వాణం, ఆభోగట్టా — అసలు ఆ రోజులే వేరులే! పది అడుగులు వెళ్ళటానికి కూడ సైకిలే. ఆఫీసర్ని సహితం రాస్కెల్ అని తిట్టినరోజులవి-ప్రభుత్వం మారిపోయింది. ఎక్కడ చూసినా కరువు తాండవిస్తోంది. మీరూ సంసారం చేస్తున్నారు తెలియదా సుందరమ్మగారూ?"

"నిజమేనండీ ఎవరిబ్రతుకువాళ్లు బ్రతికే సరికేసరి!"

"అసలైన మాటన్నారు. మరివస్తానండీ! చాలరాత్రయింది" అంటూ కదిలాడు వెంకట్రావు "ఇలాగైనా మాయింటికి వచ్చారు. అప్పుడప్పుడూ వస్తుంటారుకదూ?"

"అబ్బే! రాకేమండీ! వస్తానోయ్ బావా?" వెంకట్రావు వెళ్ళిపోగానే రామం మేడమీదకు వెళ్లాడు. జానకి అప్పుడే పరుపుమీద వ్రాలింది.

"ఆచివరగదిలో కుర్రాడు పడుకున్నాడేం?"

"తమ్ముడా? అలిగాడు సాయంత్రం నుండి క్రొత్తబట్టలు కావాలని మారాం చేశాడు. వాళ్ళబడిలో కుర్రాళ్ళంతా మంచిమంచి బట్టలు వేసికొన్నారుట. అమ్మకు కోపంవచ్చి రెండువేసింది. దానితో యేడుస్తూ ఆ కొట్లోకిపోయి పడుకున్నాడు."

"మీ అమ్మ చెయ్యిచేసుకుంటే-నివ్వేం చేస్తున్నావు?" జానకి రామంవేపు ముఖం త్రిప్పిచూసింది. రామం అలా నిల్చునే వున్నాడు. "నాకెందుకని వూరుకున్నావా?"

జానకి నెమ్మదిగా. "అమ్మవాడిదగ్గరకు వెళ్ళవద్దండి!"

"బాగుంది" అంటూ మంచమెక్కాడు. భర్త అన్నమాటలను వల్లెవేసుకుంటూంది జానకి. అంతకుముందే రామం నిద్రపోయాడు.

ప్రొద్దున్నే జానకి లేచేసరికి రామం స్నానం అయిపోయింద.

"మీ చిన్న తమ్ముడు ధర్మమా అని వేగం స్నానమయింది" అన్నాడు. జానకి యీ మాటలు వినిపించుకోనట్లేవెళిపోంది. కొంతసేపయ్యాక "అక్కయ్య రమ్మంటోందని" చిన్నబావ కబురు మోసుకొచ్చాడు. రామం క్రిందకు వెళ్లేసరికి హోటలునుంచి తెప్పించిన యిడ్లీ వెండిపళ్లెంలో పలుకరిస్తోంది. అత్తిగారు గదిలో ఎవరితోనో సోదపోస్తూంది. జానకి వెండి గ్లాసుతో కాఫీ దగ్గరగా పెట్టి ప్రక్కన నిలబడడం చూచి తలపైకెత్తి భార్య కళ్ళలోకి నవ్వుతూ చూశాడు. అద్వితీయంగా అతిస్వల్పకాలంలో అలంకరించుకున్నందుకు తన చాకచక్యాన్ని భర్త సంతోషించారని గ్రహించింది. రామంఅటూ ఇటూ చూచి నవ్వుతూ,

"నే బాగున్నానండీ? అనిఅడగలేదేం?" అన్నాడు. జానకికి గిలిగింతలు పెట్టినట్లయింది. సిగ్గుతో కాలి బ్రొటన వ్రేలు నేల రాస్తూ చీర చెరగు నోటిదరకు వెళ్ళింది.

"ఈ మధ్య ఒక పేరున్న రచయితరాసిన కథ చదివానులే. అందులో ఆ ప్రేయసి యెంత బాగా అలంకరించు కుందనుకున్నావే? సర్వాంగ సుందరంగా తయారై తన ప్రియుని పట్టుకుని, నే బాగున్నానా అంటూ ప్రశ్నల వర్షం కురిపించేసరికి ఆ మధ్యను వచ్చిన ప్రియుడు ముగ్ధుడైపోయి- అప్రశ్నలను యిక వినలేం? ఏం నవ్వుతున్నావే?"

ఒకానొక పత్రికా సంపాదకుడు తన పత్రికలో పడే ప్రతివార్తా అటు అతిశయోక్తిగానూ వుండరాదనీ, యిటు అసత్య పూరితంగానూ వుండరాదనీ పట్టుదలగా వుండేవాడు.

ఒకరోజున ఆపత్రిక తాలూకు విలేఖరి ఒకడు ఒక వార్త వ్రాసి పట్టుకొచ్చాడు. అందులో యిలా వుంది: "నిన్న రాత్రి మన పట్నంలో నాటక ప్రదర్శనం జరిగిన ఆమూడున్నర గంటల సేపూ ఆహాలులో చేరిన 15987 కళ్లూ ఒక్కసారి అయినా రెప్ప వాల్చకుండా నటుల హావభావ ప్రకటనలను చూస్తూ వుండిపోయాయి."

సంపాదకుడు అది చదివి మండి పడ్డాడు..."ఇదేమిటయ్యా?-వుంటే 15988 కళ్లు వుంటాయి. లేకపోతే 15986 కళ్లువుంటాయి; కానీ, 15987 ఎలా వుంటాయ్?" అని గద్దించాడు.

"నన్నేం చెయ్యమంటారండీ? ప్రతికీ అంత నిక్కచ్చిగా వుండాలన్నారు కాబట్టే అక్కడకు వచ్చిన వాళ్ల కళ్లు అన్నీ లెక్కపెట్టాను. అందులో ఒకడికి ఒకే కన్నువుంది; మొత్తం సంఖ్య సరిసంఖ్యకాక బేసిసంఖ్యవస్తే, అది నా తప్పా, చెప్పండి?" అంటూ అతగాడు సంజాయిషీ చెప్పుకొన్నాడు.

★ గోడమీద బొమ్మ ★

"నవ్వకపోతే యేడవమన్నారా ?"

"అలా కథ వ్రాసి మనసెత్తిన రుద్దినందులకు..." అంటూ వెండిగ్లాసు పట్టుకోబోయాడు. "వుష్" అంటూ చెయ్యివిదిలించుకుని, "ఈ వెండిగ్లాసుకో నమస్కారం. ఈ ఇంట్లో చాలా వున్నాయని తెలుసు కానీ యీవేళనుంచి ఆ గాజు గ్లాసుతో కాఫీ యిద్దూ! నీకు పుణ్యం వుంటుంది."

జానకి నవ్వు అణచుకుంటూ, "రుమాలు యిచ్చేదా ?"

"ఏం! మూతి తుడకాలాలీ ?"

ఇంతలో చిన్న బావ వచ్చాడు. జానకి గాజుగ్లాసు తెచ్చి కాఫీపోసింది. చిన్న బావతో మాటలు కలిపేవాడే కాని అత్త గారి గొంతుక కొస్త స్ఫుటంగా లోనుండి వినబడడంవల్ల ఆగాడు. కాఫీ త్రాగుతూ ఆమాటలను విననట్టునటిస్తూ వింటున్నాడు.

చేసిన గొప్పలు యితరులతో చెప్పకో డానికి ఒక హద్దు పెట్టుకోకపోతే పరిస్థితులు మరింత అధ్వాన్నంగా తయారవుతాయి కాని, మరేం లాభం వుండదు. సుందరమ్మ గొప్పలు చెప్పకుంటూ తన లోని లోపాలను తనే బహిర్గతం చేసుకొని బయటపడుతోందని అనుకున్నాడు. ఇంతవరకూ శ్రద్ధగావిన్న ఆ క్రొత్త ఆవిడను సుందరమ్మ బయటకు తీసికునివచ్చి అల్లుడ్ని చూపించింది. రాముం విన్న విషయాల్లో కొన్ని ముఖ్యమైనవి–తన యింట్లో ఎంతమందికో చోటుయిచ్చి అభిమానంగా ఆదరించిందని ఆమె భర్తకూ హెడ్ కానిస్టేబుల్ నుండి సర్కిల్ యినస్పెక్టరు అయ్యే వరకు అండగా నిలిచి యెందరిచేతో సీతమ్మ తల్లిని మ్రొక్కబడిందని చివరకు నా పిల్లలగతి యిలా వచ్చిందని విలపించింది.

రాముం మేడమీదకు వెళిపోతూ, వెంట వస్తున్న జానకితో, "ఆవిడ ఎవరు ?" అని అడిగాడు.

"ఈ పొరుగాయన అత్తగారు. రాజమండ్రినుండి నిన్ననే వచ్చింది."

రాముం కొంచెం కించపడ్డా మరేమీ మాట్లాడలేదు. ఆఫీసుకు వెళ్ళే ప్రయత్నం జరుగుతూండడం చూచి,

"ఈ రోజైనా వేగంగా వస్తారా ?"

"నీవు చెప్పావని జ్ఞాపకంవుంటే ఆపని అలా వదలి మరీ వస్తాను !"

"వాలిక చివరనుంటుంది."

"అబద్ధమేనా ?"

రాముం వీధి గుమ్మంలోకి వచ్చేసరికి అత్తగారు ఆవిడతో అంటున్న మాటలు వినపడ్డాయి. "ఆ కొడుకు కోపిష్టి – నాఒక్క గాని ఒక్క అల్లుడు ముద్దుగా నా యింటిలో బ్రతకక వాళ్ళింటిలో దొంగలా బ్రతికే గతేం వచ్చింది ?"

రాముం బయట ఆగి మరికొన్ని మాటలు విన్నాక, తలుపు త్రోసుకుంటూ మేడమీదకు వెళ్ళాడు. "మీ అమ్మకైనా

నిక్కైనా యేమన్నా అనాలనివుంటే వినన్నవండిగాని మావాళ్లననకండి" అని జానకికి నొక్కి చెప్పాలని గబగబవచ్చాడు. ఏకాంతంగా గుమ్మందగ్గర నిల్చుని భార్య పొందే ఆనంద సమయాన్ని చూసి గోడ చాటునే నిల్చుండిపోయాడు. మళ్ళీ వెను వెంటనే తిరుగుముఖం పట్టాడు.

4

నుక్కమంచంమీద కిష్టయ్య భార్య సీతాలక్ష్మి కూర్చుని చంటిపిల్లాడిని ఒడిలో వేసుకొని వుంది. ఇంట్లో పెద్ద కూతురు, మిగతా నలుగురుపిల్లలూ హరికేన్ లాంతరుచుట్టూ మూగారు. కిష్టయ్య మెల్లగా కనుచీకటిపడేసమయానికి తేరిన తాలూకా ఆఫీసు డిస్పాచింగుపని చాలించి యింటికి చేరాడు. రూపాయిపావులాఖరీదు టైరు బోటమ్‌చపల్స్‌ను జాగ్రత్తగా స్తంభంమీద పెట్టాడు. కాలరులేని సగంచేతుల దళసరి కాకీకమీజు ఫిలేట్‌కి తగిలించిన యినుప పిన్ను తీసి గాలికోసం అటుఇటించి పోతూ గబగబ వాకిటకు వచ్చాడు. భార్య మంచం మీదనుంచి లేచేవరకు యిటుఅటు పచారు చేసి, ఆమె లేచినవెంటనే కూర్చున్నాడు.

సీతాలక్ష్మి నిద్రపోతున్న కుర్రాడిని చీరతో కట్టిన వుయ్యాలలో వేసి వచ్చేసరికి, నాన్న వచ్చినట్టు తెలుసుకున్న నాలుగేళ్ళ మల్లిగాడు, ఆరేళ్ళసుందరి అక్కమాట వినకుండానే పరుగెత్తివచ్చారు.

దిగంబర మల్లిగాడు వీపెక్కాడు. చింకి మురికిగౌనుతో సుందరి ఒడిలో చార బడింది. కిష్టయ్య చిరాకుగా, "బ-బట్టలు మాపేకండ్రా?" అన్నాడు.

"ఊఁ—వెళ్ళండి - చదువుకోండి!" అని తల్లి మీదకు రావటంచేత సుందరి వెళిపోయింది కాని మల్లిగాడుమాత్రం తండ్రి పీకను గట్టిగానే మెలివేశాడు.

"అబ్బబ్బ! ఒక్కగడియ మాట్లాడ నివ్వరుకదా - ఏకష్టసుఖాలు చెప్పుకుందా మన్నా!"

భార్య చించుకోవడంతో కిష్టయ్య మెల్లగా వాడిచేతుల ముడివిప్పి ఒడిలో కూర్చోబెట్టుకున్నాడు. ఆ నిముషంలోనే శాంతించిన సీతాలు (భర్త పెట్టిన ముద్దు పేరు) భర్తతో,

"మొన్న పొరుగున వీగారే - మనవాళ్లేనండీ!"

కిష్టయ్య"ఆహాఁ—"అనైనా అనకపోవడం వల్ల సీతాలుఉత్సాహం కొంతతగ్గి, "వింటున్నారా?" అంది.

ఆఁ—అన్నాడు.

"ఆ ఇంటావిడ యీవేళ మనయింటికి వచ్చింది. అబ్బబ్బ యీపిల్లలగోడుబ యింతా అంతా కాదు. నాతలైనా దువ్వుకోలేదు. చాపవేద్దామంటే మల్లిగాడు రాత్రి తడి పేశాడు. చాల సిగ్గేసిందండీ ఈ నుక్కమంచంమీదనే కూర్చోబెట్టాను." కిష్టయ్య కమీజు విప్పి ప్రక్కను పెట్టాడు. సీతాలు చెప్పుకపోతోంది—

"ఏ కాఫీఐనా కాద్దామంటే, యింట్లో యెప్పుడేంవుంది యేడుస్తున్నాయ్? మనిషంత మనిషివచ్చి మంచీ చెడ్డా అడుగుతూంటే మర్యాదేం చెయ్యను? చెయ్యకపోతే బాగుంటుందా? ఇదిగోనమ్మా అరకాయ పెట్టుకున్నాం కొంచెం రుచిచూడమని రెండుముక్కలు యిచ్చాను. కొంచెం మంచినీరు కావాలంది. ఆ గ్లాసు సరిగ్గా తోమేలేదు. అమ్మాజీ గబగబతోమి నీరు తెచ్చి యిచ్చింది-చాలా బాగుందని తృప్తి పడింది"

"నయం"

"ఆనరసమ్మ ఆమాత్రం యివ్వబట్టి యీమాత్రం పరువు నిలిచింది. ఆ - అన్నట్టు చెప్పడం మరచాను. మన అమ్మాజీ గురించి యెన్ని విషయాలడిగిందనుకున్నారు? ఆ బుద్ధికి ఆ వినయానికి యెంతో మెచ్చుకుంది మంచి పిల్లమ్మా! అంది"

"ఇంకేం అ-అనలేదూ?"

సీతాలక్ష్మి గొంతుక ధాటి తగ్గించి మాటలు మ్రింగుతూనే,

"నా తల్లికి సరియైనబట్టలు, నగలు ఏమున్నయ్! నా బ్రతుకిల్లా కాలింది. ఈ చింకి పాతలతో ఆ తల్లి వుండాలా? దాన్ని యెల్లాంటి వాడిచేతుల్లో పెడ్తామో కాని."

నత్తి కిష్టయ్య యిది సత్యమన్నట్లు నొక్కి అన్నాడు. "దే-దేనికైనా, అ-ఆరోజు రావాలికదే!"

సీతాలులోతు గొంతుకతో," అలాగే అంటూ కూర్చోండి!"

"ఎ-ఎ-ఎందుకలా అవుతావ్. ఎ-ఎవరి బ్రతుకు వా-వారి నొసటనే వుంటుంది. మ-మనచేతుల్లో ఏమిటుందే?" సీతాలు నెత్తి బాదుకుంటూ, "ఎక్కడి వేదాంతమండీ యిదీ? మీకేం మహారాజులా వున్నారు." కళ్లు చీరకొంగుతో వొత్తుకుంటూ, "మధ్యను నాకు చావు రాకుండా వుంది!"

కిష్టయ్య మంచంమీదనుంచి లేచిపోయాడు. మల్లిగాడ్ని భుజంమీద వేసుకుని "ఇదంతా మా - మా య. అ - అంతే!" అన్నాడు.

"నాదే-మాయ! మీదే నిజం లెండి!!"

"అ-అలగన్నానా?"

"ఇటు వినండీ! వాళ్ళ కుర్రాడు న్నాడు."

కొంచెం గొంతుక మారటంచేత కిష్టయ్య భార్య ముఖంవైపు చూశాడు.

"ఏవో సంబంధాలు వస్తున్నాయని చెప్పింది — ఏ పిల్లా ఆ కుర్రాడికి నచ్చలేదట. ఎంచేతనమ్మా అని అడిగాను - ఏమోనమ్మా - ఈ కాలం పిల్లలకు ఏం చెప్పగలం అంది."

"అయితే" అన్నాడు కిష్టయ్య.

(52 వ పేజీ చూడండి)

వెనుక ఒకసారి ఏదో పని మీద మా పల్లెటూరు వెళ్లాను. అక్కడ మమ్మల్ని బాగా ఎరుగివున్న పేదరైతు ఒకాయన వుంటే ఆయనను చూడటానికి వాళ్ల యింటికి వెళ్లాను.

నేను వెళ్లే సమయానికి ఆ రైతు ముక్కిపోయిన ఎండు గడ్డి తీసి పూరి పాకమీద పడేస్తున్నాడు.


"అదేమిటి తాతా, ఆగడ్డి అంతా పాకమీద పడేస్తున్నా వేం?" అని అడిగాను.

"అబ్బే; మరేం లేదు బాబూ! ఈ గడ్డి ముక్కిపోయింది. గాట్లో పడేస్తే ఎద్దులు ముట్టనైనా ముట్టటం లేదు. అందుకని ఆటికి అందీ అందకుండా అట్టా సూరు మీద పడేస్తే నైనా సొమ్ము జేత్తా యేమో నని ఆశ బాబూ!" అన్నాడు.

వెన్నెల మబ్బులు

ప్రవాసిగా ఉన్న రామ్మూర్తి ఒత్తైన వెం(డుకలు దూముడి వేసుకున్న కాంతమ్మ తలను చూస్తూ తలపుల తలుపులు తెరుచుకుంటున్నాడు!

నెర్రెలుపడ్డ నేలను చూస్తూ ఆర్ద్రికార్తె వచ్చినా ఆకాశాన చాటంత మబ్బుముక్క అవుపడక అవుపడక కొండచివర్ల కంట



కాపేసిన కళ్ళకు కొత్తగా నీళ్ళు పోసిన కుంపవంటి నల్లని మబ్బు ఎక్కడ్నో దూరదూరాల కనిపిస్తే, స్వర్గానికి నిచ్చెన వేయాలని ఎడ్లకొట్టంలోకి వెళ్లికోడె మెళ్లో మువ్వలు గలగలాడించి దుక్కిటెద్దు మెడ దువ్వాడు ముసలితాతరంగయ్య!

తలంటుకుని మేడమీద వెం(ట్రుకలు గోళ్లతో విరజిమ్ముకుంటూ సాం(బ్రాణి పొగలతో ఆరబోసుకున్న కాంతమ్మ దీర్ఘ శిరోజాలలో చిక్కుకుపోయిన వలపు ములుపు తిప్పుకోలేక ఉద్విగ్నమైన తలపోతల కలపోతలలో ఊరిపోతున్నాడు రామ్మూర్తి!

నక్షత్రాలులేని అమావాస్య రాత్రంటి చిక్కని నలుపుల్లో ఆకాశమంతటా అలముకొన్న మేఘాలు చూసి నిద్రమానుకుని ఇంట్లోకి వస్తూ బైటికివెళ్లి ఆకాశాన్ని చూస్తూ మోక్షోన్ముఖమైన యోగిహృదయం వలె తానొక చినుకై, తానే ఒకవానై, తనే ఒకమబ్బుతునకై, కేవలం తను కొండ కొమ్ములూ - చరియలూ, అంతటా కప్పుకున్న మహామేఘమైనట్టు తన్మయోత్సాహంతో తాండవశివునిలా నందివంటి పందిరికింది పెద్దెద్దు మూపురంమీద చెయ్యివేశాడు రంగయ్య!—

చీరసింగారించుకుని పొడుగ్గా పైటజార విడిచి మేడపై ముంగిటివసారాలో ఒక్కసారి అటునుంచి ఇటువచ్చి నిల్చుంది వంపుగా కాంతమ్మ!

తూర్పుకొత్తాలమీద సింగిణివంగింది సొంపుగా!—

రామ్మూర్తిగుండెలో మోహం. రంగయ్య ఎండిన ఎదలో దాహం—

రామ్మూర్తికి, పెద్దచదువులేకా - అసలే ఆస్తిలేకా, పెండ్లికాలేదు! కొంచెం సాయిలా ఫాయిలామనిషి. పాతికేళ్లొచ్చి పల్లెకానందున ఊళ్లో ఉంటేందుకు

శ్రీ బెల్లంకొండ చంద్రమౌళిశాస్త్రి

ముహంచెల్లక అటుతిరిగి ఇటుతిరిగి 'అల్లిపల్లి' చేరుకుని రంగయ్యగారింట్లో కమతం మీద పెత్తందారుగా కుదిరాడు!

రంగయ్య ముసలాడై రెండో పెళ్లి చేసుకున్నాడు. మొదటి సమ్మంధం కొడుకు రామయ్య అమాయకుడు. ఇతని భార్య సూరమ్మకూ సవతితల్లికీ కుదరనందున, రంగయ్య మొదటకట్టిన మేడా, ఆస్తి రామయ్యకు పంచియిచ్చి పక్కన పూరిల్లు వేసుకు ఉంటున్నాడు-రంగయ్య, (బతికి చెడ్డరకం. ఇప్పుడున్న నాలుగెకరాలకొం(డా పండితేనే (బతుకు! కాంతమ్మ రామయ్య బిడ్డ. భర్త వదిలేశాడు - అందకత్తెలో సుందరి కాంతమ్మ! రంగయ్యని తాతా అని పిల్చేవాడు రామ్మూర్తి! రామయ్యను మామా అంటూ మేడకు వస్తోపోతోంటాడు రామ్మూర్తి! రంగయ్య తెల్సుకున్నాడు తన మనమరాలుమీద రామ్మూర్తి చూపు. కులంవాడు గదా. ఎలైనా ఫర్వాలేదని చూసీచూడనట్టు ఊరుకున్నాడు. రంగయ్యభార్య వీరమ్మకూ ఇది తెలిసింది. ఆమె ఎంతపడుచుదైనా పూర్వకట్టుమనిషి! ఇటువంటివాటికి ఒప్పుకోదు!—'ఈయేడు 'ఛా' అని కొం(డే వెయ్యలేదు' ఎల్లాగురా 'దేముడా' అని రంగయ్య ఏడుస్తోంటే, 'ఈకాస్తా వీరమ్మ వెళ్లగొడితే. ఎప్పటికీ ఏమౌనని పెంచుకుంటున్న ఆశలు - మాపులే దూరమౌతాయి ఎట్లాగా భగవంతుడా' అని ఏడుస్తున్నాడు రామ్మూర్తి!! కాంతమ్మ మేడదిగి కింద అడుగు అన్నదు! ఆకాశంనుంచి వాన బొట్టు నేలమీద పడదు!—

కాంతమ్మను మరో సమ్మంధం వాళ్లు చూడ్డానికి వచ్చారు. తల్లిదండ్రులకు సమ్మతి అయింది కూడా! కాంతమ్మ 'ఊహూఁ' అన్నది! 'నాకసలే పెళ్ళొద్ద'న్నది! కాంతమ్మ ఇంతమటుకు రామ్మూర్తిని చూడకపోలేదు! ఎంతో చూసింది! ఇంతగా తనను చూస్తోందని రామ్మూర్తికి తెలీదు! చూసినా ఏం చూపులు! అర్థం లేకుండా చూడకూడదా! ఒక పటాన్ని చూస్తే, కౌగిలం నిండానో, అద్దానికో

ఇన్ని రంగులు పులిమినట్లనిపిస్తుంది! నానా వికృతంగానూ తోస్తుంది! దృష్టి ఉంచి చూస్తే, ఎంత చక్కని రేఖలు! ఎంత సొగసైన వర్ణాలు! ఇల్లా బొమ్మ బొమ్మలా కాక సాక్షాత్కారంగా తోస్తుంది! ఇంగులో కాంతి చూపు లెట్లాటివో!! —

గాలీ — వానా వచ్చింది. పెద్ద పెద్ద మాకులే మొదలు కొట్ట అల్లాకదలనట్టు ఉండి, సాంతం కొత్తగా చౌరికంటే ఎక్కువగా ఊగిపోయాయి! ఎన్నో కొమ్మలు విరిగాయి! ఎన్ని పూలో వడి జల్లినట్టు రాలిపోయాయి. ఇంతకూ చినుకు తక్కువ — చిత్తడి ఎక్కువ! నల్లటి మబ్బులు బూడిద రంగుగా మారి ఆకాశం సర్వ శరీరానా విభూతి పూసుకున్న మహా మునిలావుంది! — ఇదంతా చూసి రంగయ్య 'ఈసాలు సన్యాసమే' అన్నాడు! ఈ కరువు పరిస్థితుల్లో రామ్మూర్తిని ఇంట్లో ఉంచుకుని అన్నమూ, బట్టా గడపటం కష్టమే! కాని, పని కింత చేతికి, కాలికీ అడ్డం వచ్చేవాడు గదా అని రంగయ్య!,— విస్తు విస్తుకూ వేసమాడుతుంది వీరమ్మ! రెండోది మనమరాలుమీద ఇతను వేసిన చూపుల వలలూ పసిగట్టింది! 'రామ్మూర్తినిక భరించలేం. కాలం బాగుంటే అప్పుడే కబురంపుదాం; వెళ్ళిరమ్మనండి' అన్నది రామ్మూర్తి వింటూండగానే — రంగయ్యతో! రామ్మూర్తి కాళ్లకింద భూమి జరిగిపోతోన్నట్టూ — గుండెల్లో రైళ్ళు — మెదడులో విమానాలూ, పరుగెత్తుతున్నట్టూ, కదిలిపోయి వెర్రి మొహం వేశాడు! ఉంటానికిక వీలు లేదని తెలిసింది, పోవటానికి కాళ్లు రావటమూ లేదు! ఎక్కడికి పోయి ఏం కావాలో తోచక — ఉంటూనే ఉన్నాడు! ఏవో తోచీ తోచని పనులు నామాలుగా చేస్తూనే వున్నాడు! కాంతమ్మ కరుణా కటాక్షాలను గవాక్షాలనిండా — కవాటాల గుండా, చూసి చూసి, మరీ పిచ్చివాల కానవడ్డాడు!—

కాంతమ్మకు కథలు తెల్సు! మొగుడు తన నెందుకు వదిలాడో తనకు మాత్రం తెలుసు! పైకి అల్లా ఏమీ ఎరగనిదానిలా, అన్నీ ఎరిగినదానిలా నటించినా తన కా భర్తమీద అభిరక్తి లేక పోవటం, ఏమో అవటం, ఇతరులు కళ్లు మూసుకున్నారను కోటం! ఇల్లాకొద్ది కాలానికి ఎడబాటు!! పుట్టినింట ఎంత స్వేచ్ఛ — అంత ఇనప కటకటాల జీవితమూ — యౌవనపు పొంగును కుంగదీస్తున్నాయి! — రామ్మూర్తి సిక్కు పుష్టి — జబ్బల పొంగుతో నాగలి బుజం మీద పెట్టుకు నడుస్తోంటే బలరామ దేవుడిలా ఆమె భావించుకోగలిగి ఉంది!

కత్తిగంటు పడని ఆ కొత్త మీసాలూ — గంప క్రాఫూ — రెండు గోచీలూ తిప్పి పెట్టి అఫ్ హాండ్ షర్టు వేసుకుని పిల్లనగ్రోవి పాడుతో రంగయ్య ఇంటి ముందున్న పున్నాగ కొమ్మ పంగలో కూచుని ఉండే రామ్మూర్తిని చూసి మన్మధావతారంగా అనుకోకుండానూ లేదు!! ఏమైనా తాను నిండుకుండ! అతను ఓటి అటక! — ఒకరింటికి పక్క ఒకరిల్లు — కాని, ఆమె పాల కెక్కువ ఎడం! రామ్మూర్తి ఈనాలుగైదు దినాలనుండీ రామ్మూర్తిలా లేడు. పిచ్చివాడు! నిజంగానా? వ్యవసాయం సాగక ఇల్లా ఐనాడా?? — కాంతమ్మ గుండెల్లో ఊటలు పుట్టినై!"

పంగలిలో పొన్న కొమ్మ
గున్న కోయిలే కూయదు!
బావా బావా పన్నీరూ!
బావను చూస్తే కన్నీరూ!! "

ఇల్లా భావాలు కవ్వించుకుని, — కవిత్వమూ తెలియదు, సంగీతమూ రాదు — ఎగసెగసి గొంతులో కంచు గంటలు గలగల లాడినటు పాడుతోంటే అది దివ్య గాంధర్వమై దేవగాంధార రాగంగా, నాశనమైన అనురాగాల బాధగా విన్న వాళ్లెల్లా నిలిచి చూశారు! మేడమీది పాటా — సినిమాకింది బాటా!! సినిమా పాటరా! దేంటోది ఇది? సినిమానే, పాటనే ఎరగనివాడు ఎరిగినట్టూ — ఎరిగినవాడు ఎవరూ ఎరగంది ఎరిగినట్టూ ఎగిరిపడుతోంటే — తిమ్మబాలయ్య తిన్న 'అని మరో నాజూకు వాల్లనుకోనేవాడు చమత్కరిస్తోంటే' వాళ్ల వాదోపవాదాల మధ్యలో పాట పాము మెలికల్లా సతమత మౌతూగూడా 'గెలుపు నాదో' అన్నట్టు పాడేటే సడిగ పైకెక్కుతోంది! కాంతమ్మ ఇంతవరకెప్పుడూ రామ్మూర్తిని బావా అని పిల్చిందిలేదు! — వీరమ్మకు కొత్త ఈపాట ధ్వనులు లోపలతిప్పుతూనే ఉన్నై!

రామ్మూర్తికి గట్టిగా చెప్పారు—'ఇవాళ్ళించి నీవు సర్దుకో అబ్బాయి!' అని,— కంటికి కడివడు నీళ్లు కార్చాడు —'రంగయ్య తాతా — తాతా వస్తున్నా వెళ్లి మీకళ్ల ఎదటే వుంటా!' తన బట్టల చేతిసంచి పుచ్చుకుని కాంతమ్మ మెడకిందిగా, ముందుగా తలెత్తకుండా బాణంలా దూసుకు పోయాడు! కాంతమ్మ ఎదలో బాణం బలంగా గుచ్చుకుని గిరగిరా తిప్పి ఎన్నిమైళ్లకో గిరాటు బెట్టింది!—

ఆకాశంమీద అల్లరిపిల్లలా ఉరికే మబ్బు ఆ వూరి గుట్టమీద పట్టింది — ఇహ వానలు సిసలు! పోయిన కరిపోయింది! జొన్నైనా పండుతుంద ముదురుగా మాగాణిలో వేసింది తొకటానికి నీళ్ళదరిద్రమూ తీరుతుంది ఈ దెబ్బతో! అనిజనమంతా చూసిన వాళ్లు గూసినట్లు వాతావరణ శాస్త్రజ్ఞులలా ప్రచారం చేశారు!

కాంతమ్మ కాంతిహీనంగా మేడ దిగింది. ఆ ఏకాంటికవుపడే సర్వమూ సర్వదరిద్రంగా తోచింది. ఇంలకంటె కాటకమేముంది? రామయ్యకు కాసవ్వ నాసపంటలు కలిసివచ్చాయి వరిచేలలో, గరుబులలో జొన్న పైరు చిలకలవలె ఎగిరివస్తున్నది! చిత్త చిత్తగించదు. స్వాతిసాగించదు. కూతుర్ని చూస్తే ఆ తలిదండ్రులకు కరువుకంటె ఎక్కువ బాధగావుంది—

తెల్లవారితే రకరకాలబిచ్చగాళ్లు! వంటినిండా ఇంటిబూడి పూసుకుని, చంకకొక జోలె — చేతిలో పాతిమూకుడులో ఒకకొత్త

అది ఒక పెద్ద కంపెనీ. ఆకంపెనీలో అక్కౌంటెంట్ వుద్యోగానికి దరఖాస్తులు పంపుకోమని వారు పత్రికలలో ప్రకటనలు చేశారు. ఎందరో దరఖాస్తులు పెట్టారు. కంపెనీ యజమాని ఎందరినో పిలిపించి చూశాడు; ఒక్కరూ నచ్చలేదు. చివరకు మెల్లకన్ను, తొర్రిపన్ను, దొప్ప చెవులు, దొడ్డికాళ్లు అడ్డతల మొదలైన అవలక్షణాలన్నిటితోనూ కూడుకొన్న మనిషి ఒకడు, యింటర్వ్యూకి వచ్చాడు.

"మీరు ఎన్నిరకాలు పద్దులు వెయ్యగలరని" యజమాని అతనిని అడిగాడు.

"ఇంతకు ముందునే పని చేసిన కంపెనీలో నాపని రకరకాల పద్దులు వ్రాయటమే నండి. మొత్తం మూడు రకాల పద్దులు వేసే వాణ్ణి. ఒకటి - ఆ కంపెనీ పెద్దకోసం వ్రాసేవాణ్ణి. ఎంత లాభంవస్తే అంతా, అందులో వ్రాసేవాణ్ణి. ఇంకొకరకం పద్దు - లాభాలు అసలే రానట్లు చూపేవాణ్ణి. ఈపద్దు మిగిలిన వాటాదార్ల కోసం. మూడో పద్దులో అంతా నష్టమే వస్తున్నట్లు లెక్కలు చూపెట్టేవాణ్ణి. అది ఇన్ కంటాక్స వాళ్ల కోసం."

వెన్నెల మబ్బులు

బిచ్చగాడు వీధివెంట! - 'ఇదేమిటమ్మా! పిడిరాయిలావుండి బిచ్చంట బిచ్చమేమిటి? ఏదన్నా కూలీచేసుకోరాదూ?' 'కాదమ్మా ప్రతీవాడికి కష్టంలేకుండా సుఖంకావాలి. ఇంతకంటే సుఖమైన వృత్తిలేదు మరిదేశములో!'-'అదీకాదమ్మా. పగలల్లా బిచ్చం సాయంత్రం మాదాకవళం-రాత్రిళ్లు దొంగతనం! తాగుడూ, తందనాలూ! ఇట్లా తయారైనారు' అంటూ విదిలించే అమ్మా-మెదిలించే తల్లీనూ!!

కాంతమ్మమేడ-ముంగిలికిచేరి, ఆఅమ్మాయిని చూసి, కళ్ళనీళ్లు కారుతోంటే పాట మొదలెట్టాడు!

ఒకపాటగాదు! ఒకరాగంగాదు! ఎవరి గుమ్మంముందుకు వెళ్ళి, ఏముఖం చూస్తే, ఏం మాటలు పాటలుగా పొంగివస్తయ్యో అల్లా ఆలాపించడమే! రాళ్లు నీళ్లు కారుతున్నై! కరుణాసముద్రాల అట్టడుగునుండీ గుబగుబ ఉబికి వచ్చేపాట! కాంతమ్మ ఒక్కడుగు వెనక్కూ ముందుకూ జరగలేక ఆగిపోయింది! పన్లతొందర్లోవున్న సూరమ్మ వచ్చి పిడికెడుముష్టివేసి, నుంచుని మరీ ఆపాట విన్నది! 'అయ్యో కాంతం. మన రామ్మూర్తేనే ఇదేంటే ఇట్లా అయినాడు? మొన్న నేగదటే చూశాం! రామ్మూర్తేనా కాంతం?'

ఈ మాటలు విన్న రామ్మూర్తికిక దారి కనిపించలా! - గుడ్లనీళ్లు కుక్కుకుంటోన్న కాంతమ్మ దయాలోకనాలతో, తన బ్రతుకనే అక్షయపాత్ర నిండినట్లనిపించింది! ఎదురుగాలికి నడిచే పడవలా కదిలాడు రామ్మూర్తి! కాంతమ్మ వాకిట్లోకి వచ్చింది. అతను పోతున్నాడు. కాంతమ్మా దూరంగా వెంబడించింది నీడ వెంటకాంతిలాగా!-దారివెంట ఎవరో వస్తోపోతో వున్నా, వీరిద్దరూ వీరిద్దరుగా పోతున్నారని ఎవరెందుకనుకుంటారు?-వెళ్తున్నారు. ఊరుదాటి - బయలుదాటి వెళ్తున్నారు. రామ్మూర్తి వెనుదిరిగి చూడనూ లేదు! కాంతమ్మ పలకరించనూ లేదు. మామిడితోపులోకి వెళ్లి, దారిపక్కనే ఉన్న గున్నమామిడి గుబురుకింద ఆగి చంకనున్న జోలెతీసి కొమ్మకు తగిలించాడు. కాంతమ్మ గూడా పదడుగులు ఎడంగా వచ్చి! 'ఇక ఇక్కడ పాటలేదా?' అన్నది నవ్వుకాని నవ్వుతో!-

'పాట! బిచ్చగాళ్లకేం పాటలొస్తై'-

"ప్రతిఇంటావున్న పచ్చనిచెట్టు మీదాదిగి, ఏడాది కొకసారైనా కోకిల పాడకమానదు. అదొక కమ్మని కంఠమనీ, అదొక పాటఅనీ, అనుకుండేవారూ,వినేవారూ ఎందరున్నారో! నీవు గడపగడపనా ఆగి కంచుకంఠంతో పాడిన పాటను చూసేవారూ, వినేవారూ, ఎందరుంటారో!! బావా! ఆకాశాన తిరిగే పక్షిని నేను, నీ వలలో చిక్కి నీ గూటిలోకి చేరానోయి!"

"కాంతమ్మగారూ పిచ్చిబైరాగి వాణ్ణి నేను!—మన ముందుగా నాలిగాపోయే దారే, గొంతుచీల్చుకుని లోకలోకాలకు కేకలు వేస్తుంది! అన్యాయం. అక్రమం అని! మీరంగయ్యతాతగారు నాకూతాతే! జాలిగుండెల దొడ్డరైతు!—బతికా—మీ మేడ నీడ వారిపూరింటిమీద పడుతోంటే. ఆ చలవలో తలెత్తుకుబతికా...ఇంటికిపోయి నేనేంచేస్తా? అక్కడ బతుకులేకనే ఇక్కడకు వస్తిని!... మా అమ్మవుంది! సూర్యచంద్రాదులులోపలికి తొంగి చూసే మా యిల్లూ—మా అమ్మా కళ్ళల్లోకి వస్తున్నారు!"

ఈ మాటలు వింటోన్న కాంతమ్మకు ముందువెనక లేమీతోచటంలేదు. ఎవరన్నా చూస్తారన్న ఇంగితమూలేదు! చెట్టుకిందపచ్చని చిక్కని తివాసీ పరచినట్టున్నది! వీరికోసం వేసిఉంచిన చిన్న ఇల్లువలె ఉన్నది చెట్టు; మామిడితోరణంక్రింద బొమ్మలానుంచుని రెండుచేతులూ ఎత్తి కొమ్మల్ని పట్టుకుని ఊపుతూ మాట్లాడుతోన్నకాంతమ్మ కాంతిసీమవలెనూ, రామ్మూర్తి తపస్సులో కరిగి ప్రత్యక్షమైన వనదేవతవలెనూ ఉంది - కాంతమ్మ రాచబిడ్డలానూలేదు. కాపుకన్యలానూలేదు. అదోలావుంది! ఎర్రపావడామీద పచ్చవోణీవేసుకునుంది. తల దువ్వకొక వేలు ముడివేసుకునుంది, ఆదారే వెళ్ళేవాళ్ళకు వెనుకగా అవుపడే ఆమె పట్టుజీనుకట్టిన గజ్జలగుర్రంవలెనూ, ఎదురుగా కూర్చున్న రామ్మూర్తికి ఆమె పరువంమీదవున్న విరిదోటవలెనూ ఉంది.!...ఏమో గడియకో మాటగా నూరు మాటలు ఇముడ్చుకున్న ఒకమాట మాటగా పలకరించుకుంటూ బ్రతుకుబరువులు దింపుకుంటున్నారు!-

కొండకన్నెర్ర బడ్డది! ఎరుపులుమాడి పొగచూరినట్టునల్లబడ్డది. రేగడివరి మళ్ళలా కొండకోన! అంతలో ముత్యాలుకురిసినై

ఒకటిరెండుగా; పోతోన్న స్వాతిలక్ష్మి కోటుక కనుకోసలనుండి!—

కాంతమ్మ ఇంట్లో లేదనీ—ఎవరివెంటో లేచిపోయిందనీ ఊళ్ళోవాన!

'ఇందాక ఒక బిచ్చగాడు ముందూ ఈమె వెనగ్గాపోవటంచూశామ'ని ఒకరూ, ఇంకోరూ, తలకోకమాటగా తయారైనారు! తండ్రీ, తాతా లాంతర్లువేసుకుని వెతకటానికి బైల్దేరారు చిమ్మచీకట్లో! మళ్ళా జల్లుపడుతోంది. ఒక్కొక్క మెరుపూ మెరుస్తోంటే వీళ్ళచేతుల్లో దీపాలు ఆరిపోయి మళ్ళావెలిగినట్టయ్యేవి! 'తొలకరిలో మెరిసేమెరుపులు ఇప్పుడు మెరుస్తునై. ఈ యేటికిదే తొలకరేమో! అనుకుంటూ గాలికి ఆరిపోయేలైట్లు వెలిగించుకుంటూ, అడగనిసలహాలిచ్చినట్టు మెరిసే మెరుపుల సహాయంతో గున్నమామిడి దారిలోకివచ్చారు. ఎవరోమనుషులు తడిసి ముద్దై, మామిడికొయ్యవలెనే ఒకరిలో ఒకరై ఒక్కరుగాఉన్నారు ఇద్దరు! దీపం పెద్దది చేసి మొహాలు చూశారు! మళ్లా ఒక్కదూకుడు మెరుపు మెరిసింది. మనుషులు స్పష్టంగా అవుపించినా ఫలానా అని గుర్తు బట్టనిచ్చిందిగాదు! కళ్ళల్లో సహజంగావున్న వెలుతురుకక్తే ఒక్క నిమిషం ఆరిపోయింది! మళ్ళాచూశారు. 'కాంతం?' అన్నాడు తాత! రామయ్య ఒక్కగంతుగా ఎగిరికాంతమ్మ తడిసిన జుట్టుబట్టుకు లాగి దూరంగావిసిరాడు! చేతులోవున్న వెదురు కర్రతో రామ్మూర్తిని నాలుగు బలమైనదెబ్బలు కొట్టాడు రంగయ్య రొజుకుంటూ! 'వెధవా మోసపువెధవయ్యా ఇందుకోసం నా కొంపలో చేరావా!' అంటూను!—

రామ్మూర్తీ కాంతమ్మలకళ్ల వెంటే నీరు కారుతోందో, శరీరమంతా—మనసంతా నీరుగా కారుతోందో! ఏది స్వాతివానో! ఏది విశాఖవిసురో!!—

శూలాలవంటి మాటలన్నాడు తండ్రి కాంతమ్మని మంటలో! కసికొద్దీ మీదికురికి మరోరెండు లెంపకాయలుపెట్టి కొండ్రించి నేలమీద రామ్మూర్తికాళ్ల ముందు ఉమ్మివేశాడు రామయ్య!

ఎంతోరాత్రయింది— ఎంతకూ కాంతమ్మ ఇంటికి రానంటేరావన్నది. 'రామ్మూర్తిని కొట్టేకంటే నా మెడకాయి కొయ్యమంది—!

రామ్మూర్తి నేలమీదపడి మట్టి కొట్టుకుంటున్నాడు—

తాత బ్రతిమిలాడటం, తండ్రి తిట్టటమూనూ. బలవంతాన లాక్కుపొయ్యారు ఇంటికి కాంతమ్మను.

2

సిమెంటుగోడకు వెల్లవేయటం మొదలెట్టినట్టు తూర్పు తెలవారింది!

'లేడికి లేచిందేపయనమన్నట్టుగా పనిలేనివాళ్ళకీ వున్నవాళ్ళకీకూడా పరాయివాళ్ల కలలతో కబుర్లతో ఎంతెంతకాలమో ఎన్నెన్ని జీవితాలోకరిగిపోతోంటాయి!— ఫలానారామయ్యకాపుగారి అమ్మాయినిన్న ఇల్లాగుటమ్మా! అని ఒకముక్కూ - రంగయ్యగారింటో అక్టే పెట్టుకున్న కోడె వాజేటగా! అని ఒకమాతి, తెగతిరిగిపోయినై! ఎన్ని చెవులో వంగిపోయినయ్! ......రోజులుఇట్టే తిరిగిపోతున్నయ్!— కాంతమ్మను చూస్తే తండ్రికి కోపమూ, ఏడుపూవస్తునై—పిల్లపిల్లగాదుపాలమీగడ! కృశించి నశించిపోతోంది! వైద్యుడికి చూపించారు! 'వేడి - నిక్కొక' అంటూ షడ్గుణం పొట్లాలు కట్టిచ్చాడు!...... సోదిదాన్ని పిల్చారు. కొంచెందగ్గరగా కాంతమ్మను కూచోబెట్టి నూరమ్మవచ్చి గద్దెనుందుకూచుని మొక్కింది!—

"ఓయ్ఓయ్బాలా, నాప్రేమమాలా!
నేను నీకంటిలో పాపనే!
నీ అడుగులో జాడనే!
నీ మనసులో వెరసినే!
నేను మామిడిచెట్టుదేముడినే!
నన్ను మరిచిపోయావే!
నిన్ను విడిచిపోలేనే!
గాలిలోకలిసి తిరుగుతున్నానే!
నేను మామిడిగున్న దేముణ్ణో!!"

అంటూ సోది ఎరికెలది ఏకతారతో గొంతుకలిపి తన్మయత్వంతో పాటగా చెబుతోంటే వినేవాళ్లకళ్లే చెమ్మగిల్లి చెంపలమీదిగా జారినై!—కాంతమ్మ ఊపిరిలేని ఊపిరితో ఆపుకోలేని ఏడుపుతోవిని, విని, చెదరి, విరిగి కాలి నుసి అయిపొయ్యే భావాల తీవ్రతలో ఆపి పట్టుకుని విన్నది! చెప్పేప్పుడు సోదదాన్ని - వెంటనే బిడ్డనూ చూస్తూ నూరమ్మ అమాయికపు ఆవులా ఘోషించింది! పాపం! కొన్ని రాతిగుండెల్లోనైతం జాలి ఉంటుందిగామాలు. ఎప్పుడూ కంట తడిపెట్టని వీరమ్మ కనుకొలుకులలోంచి వల్లటినీటిబొట్లు ఉరలిపడ్డె! 'రామ్మూర్తి పోయాట్ట! ఎంత కలుపుగోలుపిల్లాడూ! ఎంత మంచివాడూ! 'అంటూ పమిటతోకళ్లద్దుకుంటూ ఇంట్లోకి అడుగుతీసి అడుగు వెయ్యలేక వెళ్టంచూసి నైనపోయే పత్తుతో ఆగి ఏడ్చినై!

'నేను నిష్కారణంగా చావమోదాను. ఈడూ జోడూ ఎంతో పొంకంగా వున్నై! అప్పటికప్పుడు పొంగిన ఆవేశకావేశాలకు లొంగిపోయాం! పాపం! ఎటు లేచిపోయాడో! చచ్చిపోయినాడంటే నేను నమ్మను. ఈ సోదె వాళ్ల మాటలకేం లెద్దూ! వాళ్లేదో చెబుతారు—మీరేదో వింటారు! అసలేదోవుంటుంది! పాపం. దొంగా, తోడుమోతూ ముటుకొక్కడు.' అంటూ వీరమ్మను ఓదార్చాడు రంగయ్య!

పల్లెటూళ్లో ప్రతిదీవిడ్డూరమే. ఇదొక గాథగా రామ్మూర్తిని ఎరిగినవాళ్లూ, ఎరి

★ వెన్నెల మబ్బులు ★

గనివాళ్లూ సానుభూతి సంతాపాలతో రోజులు వెనక్కి నెట్టేశారు.

మందలింపులూ, చూపులూ కాంతమ్మ కుంచంచుట్టూ తిరిగినై. రామయ్య పెద్ద కాపు. కోపదారి అని ఎక్కువగా ఎవరూ రారు;

మబ్బూ లేదు - మాయా లేదు! ఉత్తరపు గాలి ఒత్తుతూనే వుంది. ఎప్పుడు తూరుపు తిరిగిందో చెప్పేదు దోప్పేదు మబ్బు ముక్కల్లో విశాఖవిచ్చేసింది. పోయిన పంటపోయినా ఉన్నదైనా చేతికిరాకుండా పోయేట్టున్నది. జొన్న కుంకు కారి వరిగింజ రాలిపోతుంది! కాని అనుకున్నంత విసురు లేదు. పండిన బొందుపంటనైనా ఇంట జేర్చుకుందుకు రంగయ్యకు తల ప్రాణంతోకకు దిగంది. రామ్మూర్తి కళ్లల్లో కట్టేవాడు. విత్తనాలు మళ్లని వ్యవసాయమైంది!...ఎండ అప్పుడే ఫెళ్లుమంటుందేం? పుష్యమాసానికి పూసంత వేసంగిట! మబ్బులైనా ఇక లేవు. సంక్రాంతికి ఏమో!

సూరమ్మ, పుట్టపుట్టకూ, చెట్టుచెట్టుకూ మొక్కుకుంది! పేరంటాళ్లకు పెట్టింది: ముడుపులు కట్టింది, - వేపపూలూ, మామిడి పగరు పిందెల్లో ఉగాదివచ్చింది. కొత్త పంచాంగం పేరుఫలాలు చూపించుకున్నారు. ఈయేడు కాస్త పంటకలిసివస్తే......పంచాంగాల్లో బాగానే వుంటుందంటున్నారు! కాంతమ్మ రోజురోజు దిగజారి పోతున్నది. ఈమె కాంతమ్మ అని తెల్సుకోవాలంటే దీపాలలాంటి ఆ కళ్లే గుర్తు!-ఈరోగమని ఏవైద్యుడూ చెప్పడు! పిల్లపాలిపోతోంది!!...

దుబ్బులాంటి మబ్బులుపట్టి మృగశిర భిన్నించింది. వ్యవసాయం ఏరువాక సాగింది. ముసలితనం. ఇంట్లో కూర్చుని పనులు పురమాయిస్తే పాలేళ్లు సరిగ్గా చేయకా, వెంటతిరిగి చేయించుకుంటానికి ఓపికలేకా రంగయ్యకు పానకురిసినప్పుడల్లా, అరక కట్టినప్పుడల్లా రామ్మూర్తి ఎద్దలో మెదుల్తున్నాడు, ఇంట్లోనే వుండి ఇంటివాడుగా నాలుగుపనులూ దిద్దుకు పొయ్యే కుర్రాడిని వదులుకుంటిని కాలం అయ్యాకగూడా చేసుకోలేనివాడికి దుఃఖాలమే. అని దిగాజెర్లు బడ్డాడు రంగయ్య- పునాసా, వరీ, మెట్టపైరులూ చక్కగా పండినై చేసుకున్నవాడికి చేసుకున్నంత! సంక్రాంతికి జొన్నకంకులు భద్రాచల రాములవారి గుడిమంటపంలో కట్టి, అమ్మాయి మొక్కుబళ్లు తీర్చుకురావాలి.

బండికట్టారు. ఒకమజిలీ పగటిప్రయాణమైంది. రాత్రి భోం చేసి మళ్లీ బండి సాగించారు. ఎడ్ల మెళ్లో మువ్వలు గంటలు పెండ్లిసందడి చేస్తున్నాయి, దట్టమైన అడివి దాటాలి ఆరేయి. మర్నాడు మధ్యాహ్నానికి గోదారిగట్టుకు చేరతారు. ఈయేడు చిత్తకార్తెనుండి చివరకు పెద్దవానలు లేవు. ఎంచేతో ఎండలు మండిపోతున్నై!! ఏటిపాయ సన్నగావుండి బండ్లుదాటుతయ్ రేవులో. అడివిలో కాసే వెన్నెల వీరియాత్రకు ఏమీ సహాయకారిగా లేదు. బండి చరచర సాగిపోతోంది.

ఎదురుగాదూరంగా ఎక్కడో మనుషుల అలికి అయినట్టయింది. అంతలో నలుగురు మనుషులుకర్రలతో వచ్చి, 'ఏయ్! బండాప' మన్నారు. కోడెలు ఆగమనగానే ఆగవు. ఆ వచ్చినవాళ్లు నాలుకర్రలూ ఎత్తి బలంగా బండి నొగలమీద బాదారు. కోడెలు బెదిరి బండి కిందపారేసినయ్! రామయ్య బండిలోంచి దూకుతూనే 'ఎవ్రా వాళ్ళు' అంటూ బాకాకర్ర లాగాడు. సూరమ్మ బండిలోంచి దిగి రామయ్యకు అడ్డంవచ్చి, ఆగమని బ్రతిమాలింది. నల్లగా కంబళ్ళుకప్పుకుని కారు మబ్బులలాగా వున్న ఆ నలుగురూ. బండి వెనక్కి వచ్చి, 'ఏంరా, మా ఆరుస్తున్నావ్' అంటూఒకడు పీక పుచ్చుకున్నాడు! సూరమ్మవాళ్లకాళ్ళుగడ్డాలూ పట్టుకుని, "మా నాయన్లుగా, మా తండ్రులుగా! మా జోలికిరాకండినాయనా. ఆయన వఠి అమాయకుడు. లేవలేనిపిల్ల బండిలో వుంది. దేముడికి మొక్కు చెల్లించుకుందుకు పోతున్నాం." అంటూ ప్రాధేయపడ్డది. 'దేముడు కావాలిసినోళ్లకి పొగరెందుకు?" అని ఒకడూ; 'ముందు మా కట్నం చెల్లించాలి! తర్వాత దేముడికానుక!' అని ఒకడూ;—'పాపం! వీడు పిచ్చోడురా. ఆ ఆడమణిసిని చూసైనా వదలండిరా. పోదాం' అని ఒకరూ. వరసగా అంటూనే వున్నారు. రామయ్యపీకెమాత్రం పట్టు

తున్నతను వదల్లేదు. 'నరేష్ నీవు సంసారివి గామాలు తలతిక్క పనికిరాదు తెలుసా! నీ బాణాకర్ర నీ పొలిమేరల్లోనే దాచుకు బైటికిరా. లేకపోతే అదే నీమీద తిరగబడ తది' అనేప్పటికే తక్కినముగ్గురూ వెళ్ళానవ్వారు. ఆ చెట్లల్లోకి ఎయిపోయి నారో పోయారు వాళ్లు. పాలేరు వెంకన్న కిందపడ్డ పలుపులూ చిడతలూ నగేసికోజెల మెడ దువ్వుతూ బండికట్టాడు.

సాగిందిదారి...అడివిలోంచీ-రాత్రిలో నుంచీ బైటపడ్డారు. కాంతమ్మకు కాఫీ అలవాటుంది. ఓ కోయపల్లెదరిన బండి దింపుకుని వాళ్లని కాసిని పాలడిగితే వాళ్లు సారపప్పూ, తేనే, పాలూ, ఇచ్చారు. ఇంతచక్కని దాతృత్వాన్ని వీళ్లిదివరలో

★ వెన్నెల మబ్బులు ★

వినాలేదు, కనాలేదు. మురిసిపోయారు. కాఫీ(తాగారు. పాలేరు చద్దన్నం తిన్నాడు.

బండికట్టారు మళ్లా. గంట ఇన్నికోసులంటే అన్ని కోసులుగా పరుగులు తీస్తున్న యీ కోడెలు!... ఏటిగట్టుకు చేరారు. బండి రేవులోకి దిగింది. రామయ్య బట్టలు ఎగగట్టి, బాణాకర్ర నీటిలో పోటు వేసుకుంటూ బండి వెనకాలే వస్తున్నాడు. నడియేటిలోకిపోయే సరికి బండిలోకి నీళ్ళు వచ్చి బండి తేలింది. కోడెలు ఈదుతూనే లాగుతున్నై. బండిలోవున్న కాంతమ్మ, తల్లీ, బట్టలు తడిసి, తేలకండ్లు వేసి, 'భద్రాచలం రాములవారూ, రక్షించయ్యా! గోదారితల్లీ కాపాడమ్మా పసుపూకుంకం ఇచ్చుకుంటాం' అంటూ దండాలూ దస్కాలూ పెడుతూ హడలిపోతున్నారు. రామయ్యబండి వెనకపట్టె నానుకున్నాడు. కాలానటంలేదు అతనికీ; ఏటిలో తిరుగుతూ బళ్ళుదాటవేసే వాళ్ళు పిలవకుండానేవచ్చి బండిపట్టుకుని 'ఏమిస్తారు ఒడ్డుకుచేరిస్తే' అన్నారు' నలుగురికీ నాలు గర్ధలిచ్చే ఏర్పాటుచేసుకున్నారు. రాళ్ళు తగలకుండా ఉండేదీ, మెరకదీ అయిన దారికితిప్పి ఏదో కష్టంచేస్తున్నట్టు బండి పట్టుకున్నారు. ఈవలిగట్టుకుచేరింది బండి. తమకురావలసినడబ్బు తీసుకుని, 'అయ్యా మీ దయ' అని వెంటపడ్డారు. రామయ్య పిల్లికి బిచ్చంపెట్టటం ఒప్పుకోనిమనిషి! ససేమిరా. అన్నాడు—పాపం 'నదేట్లో పోయేవాళ్లని బైటపడేసిన వాళ్ళాయిరి! అంటూ చెంగునున్న పావలాకాసూ గిరవాటు పెట్టింది కాంతమ్మ! దాన్ని అందుకుని ఆ అమ్మాయినికళ్ళారా చూస్తూ 'ఎంత బుద్ధిగలపిల్లరా! పాపం ఖాయిలాపడ్డది గామాలు'! అంటూ దండాలు పెడ్తూ వెనక్కు తగ్గారు.

బండి ఊళ్లోకి వెళ్లింది. ఓచెట్టుకింద బండి ఆపుచేసుకుని, బండి కిందపొయ్యిపెట్టారు. పొద్దుబాగా నెత్తికొచ్చింది. ఏటికెళ్లి స్నానాలూ దానాలూ చేసుకుని గోదారికి పసుపూకుంకం పూలూ పళ్లూ ఇచ్చుకున్నారు. దేముడి గుడికివెళ్ళి ఫలహారంచేసి బసకువచ్చి వంట చేసుకుభోంచేశారు. మొక్కుబళ్లు రేపు అనుకున్నారు. గోదావరిగట్టంటా, గుడికెళ్లే దారిపొడుగునా ధర్మభక్తులు గుడ్డలు పరుచుకునీ, భజనలతోనూ, ముష్టి చిప్పలతోనూ — 'అయ్యా ధర్మం. అమ్మాధర్మతల్లులు; ధర్మంబాబూ' అని వెంటాడుతోంటే, రామయ్యకసిరించుకొంటూంటే, కాంతమ్మ, తల్లీ తలోకానీ పైసా, వేసుకుంటూ వచ్చారు. దీపపుసెమ్మా నెమిలిపురికట్టలూ, చిడతలూ, తంబూరాలతో నల్గురుభక్తుల జట్టొకటి వీరివెంట పడ్డారు. రామయ్య నిదానించిచూశాడు. 'వరేవ్! దొంగభక్తులురా మీరు. పొద్దున లంగోటీలుకట్టి ఏరుదాటించటానికి వచ్చి, ఈ పూట పంగనామాలూ, పూసల పేర్లూ వేసుకుని అడుక్కు తింటానికి వచ్చారా! ఛీ. మీకు ఎర్రనివిగాణీ ఇవ్వంపొండి!' అని దులపరించుకున్నాడు. 'పాపం! వాళ్లెవళ్లో వీళ్లెవరో. ఒకడబ్బు పారేస్తే వాళ్లేపోతారు మనకెందుకిదంతా!' అంటూ కానీతీసి వాళ్ల దీపపుప్రమిదలో వేయబోయింది సూరమ్మ. 'విలులేదంటే లేదా'నిపట్టుపట్టాడు

రామయ్య. భజనపరులు వీరిని వలదలా. వీరి వెంటే బసకువచ్చారు. బండికావిలి వెంకన్న నిద్రపోతున్నాడు.

"నిజము కల్లౌతాది
కల్ల నిజమౌతాది.
నిజము నిలకడమీద-
తెలియాలి బ్రహ్మయ్య
శివగోవింద గోవిందా!
హరిగోవింద గోవిందా!—"

ఈ తత్వం పాడుతూ, అడుగు వేసుకుంటూ భజన సాగించారు.

'ముండి వెధవలు భక్తులుట!' అని దుత్తామసంగా అరిచాడు రామయ్య.

భజనపరులలో ఒకడు 'ఆగండిరా! మా నిజమైన భక్తుడు వచ్చాడు నేటికి భద్రాచలం!......ఏమయ్యోయ్; నీ పెళ్ళికోమా గొప్పోడివేగాని - నీ పట్టా ఇయ్యకుండా కదుల్తావో చూస్తాంగా!! హరీలో రంగా హరి' అంటూ గుడ్లెర్రజేసి, తాళం, రాగం మార్చి, 'అడుగూ దాటీకదలానియనూ, ఓరామయ్యా' అంటూ గల్లున మోగారు!......

ఆకాశాన జాజురంగు పులిమిపోయినారెవరో! కన్నెర్రబడ్డా, మిన్నెర్రబడ్డా ఊరికే పోదంటారు పెద్దలు. చినుకులు రాలుతయ్యేమో! మబ్బులు కడుతున్నై. సంకురేత్రికి ఏటా ఇట్లాగే పొడుగుకుంటై మబ్బులు! వానా లేదు; వల్లంకీ లేదు. ఈ యేడల్లా కురిసినై గనకనా, ఇప్పుడు కురవటానికి!—ఏమో! కురిస్తే. జొన్న కొటుక కంకేస్తుంది. అంటూ ఈ సందడి మధ్యనే వ్యవసాయాన్ని పలకరించుకున్నారు కలవరింతగా. బాగా పొద్దు కూకింది. గాలికెగిరిన దూది పింజలలాగా కొండింతటా చెదురుకున్న తెల్లతెల్లని మబ్బులలో అవతారమెత్తుతోన్న సంక్రాంతి లక్ష్మిలా చందమామ పొడిచింది! భజన జరుగుతూనే వుంది - రామయ్యకు చిరాకు ఎక్కువై, బండిలోంచీ బాణాకర్రలాగి ఖణీలున నేలమీద కొట్టి కేకలు పెట్టాడు. నెమరు వేసుకుంటూ పండుకున్న గిత్తలు బెదిరి కాళ్ళు తెంపుకు గంతులు వేసినై వెంకన్న కో డెల్లో కదిలాడు.

'ఇదేం ముండి పట్టబ్బాయ్; నే నెక్కడా మాళ్ళేదు!' అంది సూరమ్మ.

'బుద్ధీ గిద్ధీ లేదు వీళ్లకు. కర్ర తిరగేస్తా ఏమైనా సరే!' అంటూ రామయ్య కర్ర ఎత్తాడు'.

'అమ్మా, గాయ్యాన్నర్తే!' అంటూ వాళ్ళల్లో ఒకనికేసి వెర్రిగా మూసెంది కాంతమ్మ.

'ఏమండీ. పిల ఏంటో అంటుందేవిటి?- దేవుడు వంటిమీది కొచ్చాడేమో!... కొబ్బరికాయలు తేండి!' అన్నదిసూరమ్మ ఆత్రంతో.

'నీ సెత్తిగాదూ! దేవుడూ లేదు - పూనకమూ లేదు. అదోక పిచ్చి బట్టుకు అదేడుస్తుంది!' అన్నాడు రామయ్య.

కాంతమ్మ బండిలోనుంచీ కిందకు దిగి, 'బావా' అంటూ పోయి భజనపరులలో ఒకడి చేయి పట్టుకుంది! భజన చల్లారింది. ఆ నల్గురూ నివ్వెరగా చూస్తున్నారు. రామయ్య అమాంతం కాంతమ్మ చెయ్యి పట్టుకు ఇవతలికి లాగి రెండు వేసి, 'ఇక్కడికొచ్చావు' అనిగొంతు చించుకున్నాడు.

'అట్లా అనకండి. ఏం పాపమొచ్చింది' అంటూ సూరమ్మ బిడ్డకు అడ్డం వచ్చింది.

'నేను పోలీసుల్ని పిల్చుకొస్తానుండండి! ఈ కథంతా ఏమిటో, వీళ్ళ ఈ హారం ఏమిటో తేలుస్తాను!' అంటూ రంయిరంయిన ఊళ్ళోకి ఉరికాడు రామయ్య...

'బావా ఇట్లా వున్నావేం? బిచ్చగాడివి మల్లే ఉన్నావేం?' అంది కాంతమ్మ మళ్లీ అతని చేయి అందుకుంటూ.

'బిచ్చగాళ్ళు ఇంకెట్లా వుంటారు! మీదే వూరు?'

'అల్లి పిల్లి'

'నీపేరు కాంతం గదూ?'

'ఔను బావా!' అంటూ రెండు చేతులూ తీగెలలా అలని మెడకు చుట్టి ముఖంలోకి లోతులోతుగా చూసింది అమాయికంగా!

భాష, వ్యాకరణం, సాహిత్యం ఇత్యాది అంశాలపై పరిశోధనలు చేసి బిరుదులు పొందిన పండితుడొకడు ఒకానొక సందర్భంలో ఒక పల్లెటూరికి వెళ్లి, 'బండి ఆలు' అరసున్నాలు వదలకుండా, యింతింత లావు సమాసాలు దొర్లిస్తూ నురుసులు కక్కుతూ మూడున్నరగంటల సేపు వుపన్యసించాడు. ఇంతసేపూ తన వుపన్యాసాన్ని ప్రశాంతంగా విన్న సభాసదుల నుద్దేశించి "మీలో ఎవరికైనా ఏమైనా ప్రశ్నలు అడగాలనిపిస్తే అడగండి: సమాధానాలు చెప్తా" నన్నాడు.

సభాసదుల్లో ఒక్కడికే ప్రశ్న వేయాలని బుద్ధి పుట్టింది. అతడొక్కడే ప్రశ్న వేశాడు-"ఇంతసేపూ తమరు ఏ బాస మాట్లాడారో శెలవిత్తారా?" అని.

'ఎందుకిదంతా నా మెడకు ఉరి?' అంటూ చేతులు విప్పుకోబోతే, ఆమె వదలక 'నిన్ను గాదు బావా, కొట్టింది. నన్ను! నా ప్రాణం మీద కొట్టాడు. నీకు నూరేళ్ళుబావా! నీ మీద వాంఛ పుట్టింది.. ఉరితాడులోనన్నా మన కంఠాలూ ఒక్కటిగా అదుముకుపోతే.....'

తక్కిన భజనవాళ్ళు ఒకరి మొహం ఒకరు మూగమాటలుగా చూసుకున్నారు. సూరమ్మ రెండు చేతులతో గుండెల మీద బాదుకుంటూ బావురుమని 'రాముల వారూ! తండ్రీ! ఏం జేస్తావో నా బిడ్డని, రక్షించు తండ్రీ!' అని పలపలలాడింది. బండి కింద గడ్డి పరుచుకుని గొంగళీముసుకు బిగించి గుర్రులాగుతోన్న వెంకన్నకి కేమీ తెలియవ్.

ఇద్దరు పోలీసులూ, రామయ్యా అంతలో వచ్చారు; చిటపటలాడుతూ.

'వీడేనా!! ఏమిట్రా రామయ్యక్కీ— ఈ న్యూసెన్సంతా?—ఆ అమ్మాయెవరు?' అన్నాడొకకానిస్టేబుల్ వచ్చీ రావటంతోనే.

'గిరి అమ్మాయే నండీ'

'ఐతే పోండి. వెధవల్లారా!'

'పోక ఒక చోటే కడుపునిండుతుందా బాబయ్యా!'

'పదండిరా!'

([illegible]-వ పేజీ చూడండి)

గాలివాన

శ్రీ అందే నారాయణస్వామి

గోపయ్య కుప్ప నూరుస్తున్నాడు. పదిమంది కూలీలూ, తనూ, కలిసి వేకువఝామునుంచిగా పనిలో వంగితే అప్పటికి పిడికట్ట కొట్టడం అయింది. ఒక రోజా! రెండు రోజులా! ఆరు మాసాల కష్టఫలితం అది. ఆ బల్లచెక్కలకింద రాలిన గింజల రాసిని చూసుకుని ప్రసవవేదన పడి పడి బిడ్డను చూసుకున్న తల్లిలా మురిసిపొయ్యాడు.

అన్నాలు తిని పిడికట్ట కొట్టిన వరిగడ్డి పనలన్నీ బంతితొక్కించడానికి కళ్లంలో పరుస్తున్నారు. కూలీలను వుషారు చేస్తున్నాడు గోపయ్య. ఇంతలో తెల్లటి బట్టలూ, తెల్లటి నామాలూ ధరించి పద్మనాభయ్యగారు వచ్చారు. వెంట మోసుకు వచ్చిన కూలిమనిషి గోతాలకట్ట కిందికి దించాడు. పద్మనాభయ్యగారు పొలంకామందు. వారి పొలాన్నే గోపయ్య మక్తాకు చేస్తున్నాడు. పద్మనాభయ్యగారి రాక చూసి గోపయ్య చేతిలోపని వదిలి ఆయన దగ్గరకు వెళ్ళి గోతాలకట్ట అవతలకు జరిపి ఆసనం చేసి "కూచోండి" అని మర్యాద చేశాడు. ఎండగా వుండడంవల్ల పద్మనాభయ్యగారు గొడుగు వేసుకుని గోతాలకట్ట మీద ఆసీనులయ్యారు. పనలన్నీ కళ్లంలో పర్చడం కాగా బదులు తెచ్చినవీ, తన సొంతం కలిపి పది పదిహేను పశువులకై బంతి కట్టి కళ్ళంమీద తిప్పుతున్నారు. దూరాన్నుంచి పొలేల్ గా అన్న కేకలు సన్నగా వినవస్తున్నవి. అవతలగ నేలకలుగుల్లో ఎవరో కుర్రాడు పీతలు పడుతున్నాడు. కొంచెం అవతల కయ్యదగ్గిర కొంగ నిలుచుంది. కయ్యొడ్డుమీది తుమ్మచెట్టుకు గిజిగాడు ముక్కుతో గూడు కట్టుకుంటున్నది.

నలువైపులా యెటుచూసినా కనుచూపు మేరఅన్నీ కాళీపొలాలు, ఆకాళీపొలాల్లో అక్కడక్కడ వరికుప్పలూ, దూరాన యెక్కడో ఒకటిరెండు పొలాల్లో కుప్ప నూరుస్తున్న ఛాయలూ కనిపిస్తున్నవి. పద్మనాభయ్యగారు గొడుగుకింద కూచుని అంతా తిలకిస్తున్నారు.

బంతి తొక్కించడం పూర్తి అయి, ధాన్యం తూర్పారపట్టేవరకు ప్రొద్దు వాటారింది. ధాన్యం కొలిచి గోతాలకు పట్టారు. పద్మనాభయ్యగారు తెచ్చిన గోతాలన్నీ ధాన్యంతో నిండిపోయినవి. ఎకరానికి పదమూడు బస్తాల కట్టుబడి. నాలుగు ఎకరాలకూ యాభైరెండు బస్తాలూ మూతులుకుట్టి బళ్ళ మీదికి యెత్తారు. గ్రామం అక్కడకు మైలుదూరం వుంటుంది. పద్మనాభయ్యగారు గొడుగు చంకన పెట్టుకుని బళ్ళవెంట వెళ్లిపొయ్యారు.

పసిబిడ్డను చంకన వేసుకుని వచ్చిన స్త్రీ ఒకతె, కుంటివాడొకడూ కనిపెట్టుకుని కూర్చున్న యిద్దరు బిచ్చగాళ్లకూ గోపయ్య చేటతో చెరికొసిని గింజలూ పెట్టాడు. యింతలో రైలుబండిని ప్లాటుఫారంమీద చూసిన ప్రాయాణీకుడిలా రొప్పుకుంటూ, రొజుకుంటూ, కోమటి గురవయ్య వచ్చాడు. గోపయ్య యీ కోమటిసెట్టి దగ్గిర లోగడ పొలంలో కలుపు తియ్యడానికి చేతిలో తడిలేక బజారు ధరకంటె తక్కువకు రెండుబస్తాలు పంట కళ్లాల్లో యిచ్చేటట్టు నిర్ణయించుకుని డబ్బు తెచ్చుకున్నాడు. గోపయ్య కోమటిసెట్టిని చూడగానే ఆ రెండు బస్తాలూ కొలిచి వప్పగించాడు. యిక కళ్ళంలో మిగిలిన గింజలు కొలవగా నాలుగు బస్తాలు అయినవి. చీకటి పడేటందుకు యెంతో వ్యవధిలేదు. ఆకాశంలో పక్షులు వరికంకులు ముక్కున కరుచుకుని గూళ్ళకు మళ్లినవి. గోపయ్య కూలీలకు కూలికింద తలో అడ్డెడుగింజలూ పెట్టి మిగిలిన గింజలూ పిడికట్ట కొట్టిన చెక్కలూ బండిమీద వేసుకుని యింటికి బయలుదేరాడు.

2

గోపయ్య యిల్లు చేరుకునేసరికి బాగా చీకటి పడ్డది. బండిమీదవి యింట్లో పడవేసి ఎడ్లను వదిలి, పాకలోకట్టివేసి, గంగడోళ్ళమీది జోరీగలు దులిపి, వాటిముందు మేతవేశాడు. భార్య వేడినీళ్ళు తెచ్చి బైటపెట్టగా గోపయ్యవెళ్లి స్నానంచేస్తూ "మాకోటమ్మ కూలి కెళ్లి యింకా రాలేదంటె ?" అని భార్యను అడిగాడు.

"రాక అక్కడేం చాస్తది ? యక్కడో బుర్ర కత చెపుతున్నారంట. పక్కింటామె పిలించింది. యెల్లిందిగామాలు. యవరికతెలుసు ! యవరితో చెప్పింది !" అని సమాధానం చెప్పింది భార్య.

"యెందుకే అదంటె నువ్వట్టా కొరకొరలాడతావు ? దానికి మనకంటే యింకా యవరైనావున్నారా ?" అన్నాడు గోపయ్య యథాలాపంగా.

"మీ అప్పగారు మంచిదే, నేనే చెడ్డదాన్ని, యనకేసుకొచ్చేందుకు నాకెవరున్నారు ! మీరు మీరూ వకటి" అంటూ భార్య చరచర లోపలికి వెళ్లింది.

కోటమ్మ గోపయ్యయింట పడివున్న వెధవాడపడుచు. నా మరదళ్లకు పడక పోవడంవల్ల కోటమ్మ కూలీనాలీ చేసుకుంటూ వాళ్ళయింట్లోనే ఒక చెంపకాచుకు తాగుతూవున్నది.

గోపయ్య స్నానం చేసి భోజనం కానిచ్చి చుటకాల్చుకుంటూ వసారాలో కూర్చునేసరికి పక్కింటి రామసుబ్బయ్య వచ్చాడు. "రావే చిన్నయ్యా !" అంటూ గోపయ్య అంకెం తెచ్చి పరిచాడు. రామసుబ్బయ్యకు డెబ్బైయేళ్లు వుంటవి. యిప్పటికీ శనగలు నములగల దంతపుష్టి, మూడుపూటలూ తిని అరాయించుకోగల జీర్ణశక్తి. పొలంవెళ్లి వ్యవసాయం చేస్తాడు. రాత్రి భోజనానంతరం ఒకచోట కూర్చుని పిచ్చాపాటీ మాట్లాడుకునే వాడుక.

"కుప్ప నూర్చావు కామాలు యెన్ని గింజలయినైరా గోపయ్యా?" అని అడిగాడు రామసుబ్బయ్య.

"యెన్నైతే యేం సుకం లేవే, గట్టుకి కట్టెలు మోసినట్టు, మనకు మిగిలినై నాలుగు అంకేలు."

"అంతవరకి నయ మనుకోరా. అసలు మిగలకపోతే యేం చేస్తావు?"

"మా చిన్నయ్యది కడుపునిండిన బేరం. పండిన గింజలన్నీ యింట్లో వచ్చి పడతంటే కనపడ్డంలా!" అన్నాడు గోపయ్య.

"అవున్రా. పొలం మక్తాకు చాస్తన్నప్పుడు పండినా పండకపోయినా పొలం వాళ్ళకి అనుకున్నప్రకారం గింజలు కొల

వ్వలసిందేగా! మానెడు తక్కువ కొలిస్తే వూరుకుంటారా! అందులో లాబనష్టాలన్నీ మనయ్యే" అన్నాడు రామసుబ్బయ్య.

"అవు ననుకోవే చిన్నయ్యా! మాకేమున్నా సొంత పొలాలా పాడా! యిదే ఆశాయె. చేసిన కష్టానికి తగినన్ని మిగలకపోతే పానం వుసూరుమంటది."

"అదంతా మన ప్రాప్తంరా మేం గూడా గుంటూరు షావుకారుకి రెండెకరాలు చూస్తున్నాంగా. నిరుడు యేమైందనుకున్నావు. వాళ్ళకు కొలవ్వలసిన మక్కాకంటే రెండు బస్తాలు తక్కువ పండి యేడిసింది వాళ్లకు తక్కువ కొలిస్తే వూరుకుంటారా? యేం చాస్తాం! యింట్లోయి రెండు బస్తాలేసి వాళ్ళకు సరిపెట్టాం. జొన్న ముదరిందని కోయవలి పారేస్తావా? మనం వొదులుకుంటే చేసే వాళ్లు బోలెడుమంది."



"యట్లా వొదులులుకుంటాం లేవే చిన్నయ్యా! వొదులుకుని మాబోటోళ్లం యట్టా బతకాలి? రోంతో పనియేమున్నా చేతనవుద్ది గనకనా!"

"అంగుకనే రావచ్చిన దాంతో తృప్తిపడాలని చెపుతున్నది. మట్ట ఆరిపోయింది. అగ్గిపెట్టె యివ్వరా?" గోపయ్య గిసంబుడ్డి తెచ్చిపట్టగా రామసుబ్బయ్య మట్ట వెలిగించాడు. గోపయ్య చేతిలో బుడికింద పెడుతూ అన్నాడు. "యెంత కరువు చిన్నయ్యా? రూపాయి తీసికెళ్తే గోనిసంచికి గింజలు రావయ్యా! యేనాడైనా వడ్ల బస్తా సుప్పయిరూపాయ లమ్మిందా! మీ బోటి సొంతపొలాలు వున్నోళ్ళకి పరవాలేదనుకో, మాబోటి సన్నకారు మరీ చచ్చిపోతన్నది"

"కరువని మెల్లిగా అంటావేందిరా! యెముకలు కొరికేస్తంటే! సితపకాలం సితపబుద్ధులు! యనక యీకరువూ యీ గోగాలూ వున్నయ్యా! దాని దుంపతెగ పెద్దోళ్ళకీ చయరోగమే! యనక దాతకరువొచ్చినప్పుడు రూపాయికి నాలుగు మానికలు బియ్యం యిచ్చారంట! అప్పటికి అదీ కరువే! నేను యెరగను మా నాయన చెపుతా వుండేవాడు. నాడు బాగా వూహొచ్చాక రూపాయికి పదహారు మానికల జొన్నలు నేను మోసుకొచ్చాను. అప్పుడు అంతా జొన్నలేగా తినేది. పండగ పబ్బాలకూ, చుట్టంవచ్చినప్పుడూ బియ్యం తెచ్చి వొండేవాళ్లు"

భార్య: "పెళ్లి అయిన కొత్తలో వున్నంతగా మీకు నామీద యిప్పుడు ప్రేమ లేదు. మీరు ఇప్పుడు ప్రతి చిన్న పన్నీ నాచేతే చేయిస్తున్నారు-మరీను!"

భర్త: "అంత చిన్నపని దగ్గిరనుంచీ ప్రతిదీ నువ్వు చేసుకుపోతుంటే నాకు నీమీద ప్రేమ మరీ ఎక్కువ అవుతుంది. ఆవిషయం ఆలోచించావా మరి?"

గాలిలో దీపం

అన్నాడు రామసుబ్బయ్య.

"ఆకాలం మళ్లీ వస్తదంటే చిన్నయ్యా?"

"కల్లోవార్త! ఆ కాలం యిక మనం చూడం రా! అప్పుడు దర్మం మూడు పాదాలమీద నడిచేది. డబ్బు యిచ్చినా పుచ్చుకున్నా నోట్లుండేయీ! ముప్పై యేళ్ళవాడికి మూడేళ్ళపిల్ల! యిప్పుడో మోసాలూ, దగాలూ. పద్దెనిదేళ్ళకే సంతానం ఎత్తుతున్నారు."

"వుండకొందికి కాలం తిరగబడిపోతన్నదిలేవే చిన్నయ్యా! వడ్లమరలూ, కాఫీహోటల్లూ మనకూడా వచ్చినయ్యా!" అని గోపయ్య, చెపుతూవుంటే రామసుబ్బయ్య అడ్డువచ్చి, "అయ్యోరా మన దుంప తెంపుతున్నయ్య." అన్నాడు "వాటివల్ల వచ్చే చెడ్డగుణాలు అట్లావుంచు. వడ్లమరవచ్చి యింతమంది నోటికాడ తిండి పడగొట్టిందే చిన్నయ్యా! మా కోటమ్మ చచ్చిపోతిన్నదంటే నమ్ము. అదివరకి దంపుళ్లోకి పొయ్యి సుకంగా బతికేది. యిప్పుడు యవరు దంపిస్తున్నారు" అన్నాడు గోపయ్య.

"మీ కోటమ్మ వకటేందిరా. వడ్లమర వచ్చాక యింతమంది జీవనాలు పడిపోయినై. గూడెంలో దంపువల్ల యింతమంది బతికేవాళ్ళు. మా యింట్లో మానానికి అదివరకి అడంగులు వొల్లువంచి దంపుకునేవాళ్ళు. యిప్పుడు దంపూలేదు, గింపూలేదు. మంగలాడ్ని చూసి ఎద్దు పంటినట్టు వడ్లబస్తా పాలేరు నెత్తిన పెట్టి మరకి పంపుతున్నారు. బద్ధకం, సోమరితనం పెరిగిపోయినై"

పత్రిక పట్టుకుని పంతులు వచ్చాడు. అతని అసలుపేరు రమణయ్య. ప్రక్క బజారులో వీధిబడి పెట్టి పిల్లలకు చదువు చెపుతున్నాడు. గోపయ్య యింటిదగ్గరే వాళ్ళ యిలు.

గోపయ్య "రా! పంతులూ!" అంటూ మరో అంకం తెచ్చి పరచగా అతడు కూర్చున్నాడు.

గోపయ్య అన్నాడు. "వడ్లమరోడికి పూపిరాడ్డం లేదంట. వడ్లమరోడు, కాఫీహోటలోడూ యేం బోసుకున్నా బోసుకుంటున్నారు." అని.

"యెందుకు బోసుకోరూ. మొన్న నేను పొలంనించి వస్తా చూశాను. యక్కడైనా పిల్లలు చిరుతిళ్లు తింటారుగానీ, అదేందో! పెద్దోళ్ళు కూచోని యెద్దుల్లాగా తింటున్నారు! మా రెండోవాడు అదివరకి మూడు పూటలా మూడు కొత్తలు అన్నం తినేవాడు. కాఫీహోటలు మరిగి ఆకలి మందగించి సరిగా అన్నం తింటం మానేశాడు. వాళ్ల తల్లి గోలపెడతంది"అన్నాడు రామసుబ్బయ్య.

పంతులు అన్నాడు. "మన వూరు సంగతేనా! కాఫీహోటళ్ళూ, వడ్లమరలూ, సినిమాలూ మన గ్రామం బస్తీకంటే యేం తీసిపోయింది? ఒక్కదానిలో తప్ప!"అని.

"దేనిలో" అని అడిగాడు గోపయ్య.

"సంపదలో" అన్నాడు పంతులు.

"బలే మాటన్నావు పంతులూ"

"యనకటికి అన్ని లచ్చనాలూ బాగానే వున్నయ్ గాని అయిదోతనం తక్కువన్నాడంట" అని పూర్తిచేశాడు రామసుబ్బయ్య.

"పులిని చూసి నక్కవాత పెట్టుకున్నట్టు బస్తీనుంచి లాభకరమైనవి తప్ప నష్టదాయకమైనవన్నీ సుళువుగా దిగుమతి చేసుకున్నాం." అని పంతులు చెప్పకుపోతుంటే గోపయ్య అడ్డువచ్చి "లాబకరమైనె అంటే యేంటి పంతులూ?" అని ప్రశ్నించాడు.

"వ్యాపారం గట్రా. సరియైన పాఠశాల వున్నదా అంటే అదీ లేదు. కాఫీ హోటళ్లూ, వడ్లమరలూ, సినిమాలూ వున్నప్పుడు హాస్పటలుగూడా తప్పక వుండాలి. వాటికీ హాస్పటలుకూ అవినాభావసంబంధం! మరి హాస్పటలును దిగుమతి చేసుకోగలిగామా అంటే లేదు. లాభకరమైనవి మినహా అని ముందే చెప్పాగా. ఎలుకలు పెంపుచేసుకున్నవాడు పిల్లికోసం జాగ్రత్తపడాలి. యే కోనక్కిస్తాగాడిచేతో చికిత్స చేయించుకుంటే వుపకారంకంటే అపకారమే జాస్తి. అందుకనే మన గ్రామాలు రోగాలతో తులతూగుతున్నవి" అన్నాడు పంతులు.

"నువ్వు చెప్పింది నిజం"

"అందుకే సదువు మూడో నేత్రం అన్నారు. యిక పత్రిక సదివి యినిపించు పంతులూ"

గోపయ్య దీపంబుడ్డి దగ్గర పెట్టగా పంతులు పత్రిక చదవడం మొదలు పెట్టాడు. ఆచార్య వినోబాభావే వుత్తరాదిన, స్వామీ రామానందతీర్థ నైజాంలోనూ, శంకరరావుదేవ్ దక్షిణాదిన, భూదానయజ్ఞం చేస్తున్న విషయం, దున్నేవాడిదే భూమి అన్న నినాదాలను గురించి, యెక్కువ పంటను పండించి గవర్నమెంటు వారిచేత బహుమతులు పొందిన రైతులను గురించి మొదలైన విషయాన్ని, విపులంగా చదివి వినిపించాడు పంతులు. అవి వింటున్నంతసేపూ స్వప్నజగత్తులో విహరించాడు గోపయ్య.

"పొద్దుపోయింది. చేతపూడి పొలంలో మిరపమొక్కలకి తెగులు పడ్డది. రేపు వీకటితో గుంటూరుపొయ్యి మందు తెచ్చి చల్లాలి" అంటూ రామసుబ్బయ్య లేచి వెళ్లిపొయ్యాడు. అంతటితో పత్రిక మడిచి పంతులుగూడా లేచాడు.

3

మర్నాడు ఉదయం గోపయ్య పొలం వెళ్లి సగం గడ్డి అమ్మి, సగం గడ్డి గొడ్ల మేతకు యింటికి చేరుద్దామని అనుకుంటూవుండగా పద్మనాభయ్యగారి నౌకరువచ్చి, "అయ్యగారు నిన్ను సవారి బండి కట్టుక రమ్మన్నారు. అడంగులు యేనిగల్లయ్యారంట" అని చెప్పాడు.


పద్మనాభయ్యగారు మంచి మోతుబరులు. వారికి యితర వూళ్లలో గాని ఆ వూళ్ళోగాని మొత్తం రెండొందల యాభై యకరాల భూమివున్నది. పైన వడ్డీ వ్యాపారంగూడా కొంతవున్నది. పద్మనాభయ్యగారు ట్రైనింగు ప్యాసై, కొన్నాళ్లు టీచరుపని చేసి విరమించారు. వారి కుమారుడు గుంటూరులో యేదో వుద్యోగం చేస్తున్నాడు. వారు మొదటినుంచీ పొలాలన్నీ మక్తాకు యివ్వడమే వాడుక. గోపయ్య పదేళ్ళబట్టీ వారి పొలం నాలుగెకరాలు చేస్తున్నాడు. గోపయ్యకు వేరే ఆస్తి యేమీ లేదు. అదే జీవనం. వ్యవసాయం లేనప్పుడు బాడుగ తోలేవాడు.

(43-వ పేజీ చూడండి)

చింతామణి దేశముఖ్

బొంబాయి నగరంలో, ఆర్య పాఠశాలలో, ఓ చిన్న తరగతిలో, నవనవలాడే లేత కవబాకులాటి కుర్రవాడు, అన్నిటికంటే వెనకాల బెంచి మీద నక్కి నక్కి కూచున్నాడు.

పంతులు గారువచ్చి, "సైలెన్సు", అని కుర్చీలో కూచుని "సంస్కృతంలో ఫస్టు మార్కు ఎవరికొచ్చిందిరా?" అన్నారు. క్లాసు క్లాసంతా వెనక్కి తిరిగి చూసింది. నక్కి కూచున్న కుర్రవాడు, మునివేళ్ళ మీద నిక్కి నుంచున్నాడు. అయినా ఆ పిల్లవా డందరికీ కనబడలేదు. పంతులు



గారు, "ముందుకి రా, నాయనా," అన్నారు. ఆడలేడిలా బెదురుతూ, చెంపకి చేరజేసి కళ్ళతో బిత్తరచూపులు చూస్తూ, ఆ బాలుడు ముందుకొచ్చి, చేతులు నలుపుకుంటూ నుంచున్నాడు, తానేదో అపరాధం చేసినట్టు. అతన్ని మొదటి బెంచి మీద, మొదటిస్థానంలో కూచోబెట్టి, "ఈ క్లాసుకి నువ్వు పెద్ద, మానీటరుగా వుండ" మని నియోగించాడు.

ఆ గురువు పేరు ఆచార్య రామకృష్ణ రామచంద్రలాగూ. శిష్యుడిపేరు చింతామణి ద్వారకనాథ్ దేశముఖ్, ఈనాడు భారతప్రభుత్వ ఆర్థికమంత్రి. జెన్నారి వారి ఆడపడుచు, చిరంజీవి సౌభాగ్యవతి దుర్గాబాయిని వివాహం చేసుకున్నాడు.

ఆ గురు శిష్య వాత్సల్యమే చింతామణి జీవితానికి చింతామణి. అతనికి సంస్కృతం రాకపోతే, అందులో ఫస్టుమార్కు రాకపోతే, అతని జీవితచరిత్ర వేరేవిధంగా వుండేది. ముందుకి వచ్చి హంగామా చేసే తత్వం కాదు. ముసిబొగ్గుల్లో దాక్కుంటే మాత్రం మంచివజ్రం మాటుపడుతుందా? మానీటరు వుద్యోగం ఇష్టం లేకపోయినా తప్పిందికాదు. ఆ వుద్యోగంలాగే జీవితం పొడుగునా అతన్ని వుద్యోగాలు వెంటాడుతున్నాయి.

చింతామణి ముఖంలో వర్చస్సు లాగా గమనించకపోతే, చరిత్రలో కొన్ని మార్పులు వచ్చేవి కావు. ఆధ్యాత్మిక ప్రపంచంలో రామకృష్ణ పరమహంస స్పర్శతో వివేకానందుడు ప్రసాదింపబడినాడు. వ్యావహారిక ప్రపంచంలో రామకృష్ణ లాగూ స్పర్శతో చింతామణి దేశముఖ్ సృష్టించబడినాడు. ఆ శిష్యుడింకా గురుభిక్ష మర్చిపోలేదు. గురువు తనకి శిష్యుణ్ణే దక్షిణగా తీసుకున్నాడు.

దేశముఖులు బొంబాయి పరిసరాలలో వుండే కొంకణమనే అపరాంత దేశస్థులు చంద్రసేనకాయస్థ ప్రభువులు, పరశురాముడి పగకు గురియైన క్షత్రియులని ప్రతీతి. చింతామణి తండ్రి ద్వారకనాథ్ కొలాబా జిల్లాలో సామాన్య న్యాయవాది. కుటుంబీకులంతా కోర్టు వ్యవహారాలలో తిరిగినవారే. ఆరితేరిన వ్యవహర్తలు. ఏడుగురు అన్నదమ్ములలో ఇద్దరు అప్పచెల్లెండ్రలో చింతామణి జ్యేష్ఠుడు. జననం పద్దెనిమిది వందల తొంభై ఆరో సంవత్సరం జనవరి పద్నాలుగో తారీఖున. చింతామణి బొంబాయిలో పినతండ్రి యింట్లోవుండి చదువుకునేవాడు. కుర్రవాడి ప్రజ్ఞ గుర్తించిన తర్వాత లాగూ చింతామణిని తన యింట్లోనే పెట్టుకుని విద్యాబుద్ధులు నేర్పించాడు. పదమూడేళ్ళ పూర్వమే రఘువంశం అంతా కంఠస్థం చేసుకున్నాడు. కాళిదాసు ఈ నాటికీ ఆయన అభిమాన కవి. మేఘదూత మహారాష్ట్రి భాషలోకి

శ్రీ కపిల కాశీపతి

అనువదించి తన కవితాసక్తి చిన్నతనంలోనే ప్రకటించాడు. కవిత్వంలో తనకి వ్యుత్పత్తేగాని ప్రతిభ లేదని ఆయన నమ్మకం. అతని నిగర్వ స్వభావాని కిదో నిదర్శనం. పద్మవ్యూహంలాంటి మహారాష్ట్రి ఛందస్సులో యమక సహితమైన కవిత్వం చెప్పడం సరదా. సంస్కృతంలోనే కవిత్వం చెప్పడం లాగూ దగ్గిరే అలవాటైంది. రోజుకో పుస్తకం చొప్పున ఇంగ్లీషు పుస్తకాలు చదివేవాడు. ఆంగ్ల కవుల అనువాదాలు చేసేవాడు. పెరిగి పెద్దైన తర్వాత శాంతి నికేతనంలో రవీంద్రకవి వీక్షణంలో వంగ భాషలో కవిత్వం వెలిసింది. ఉత్తర దేశంలో యమునా, దక్షిణ దేశంలో కావేరి కవిత్వానికి కామధేనువుల



వంటివి. కావేరి పుణ్యతీర్థాలు సందర్శించి దేశముఖ్ కావేరీతల్లిమీద కూడా కవిత అల్లినాడు. క్రెరెన్సీకయ్యాలలో, బడ్జెట్టు ప్రశ్నలలో, పరిపాలనా పటుత్వంలో ఆరితేరిన చింతామణివాణి, కవితారసం కూడా చవి చూపించగలదనీ బహుభాషలు పలకగలదనీ జనబాహుళ్యానికి తెలియదు.

ఆర్యపాఠశాలనించి ఎల్ఫిన్స్టన్ ఉన్నత పాఠశాలకి వెళ్ళి పదమూడేళ్ళు నిండకముందే మెట్రిక్యులేషను పరీక్ష అందుకున్నాడు. సాధారణంగా రూల్సుకి హృదయం ఉండదు. పదహారేళ్ళు నిండక ముందు పరీక్షకి కూచోకూడదన్నాయి. మూడేళ్ళు గురుకులంలో వున్నట్టు లాగూ ఇంట్లోవుండి శుశ్రూష చేసి అటు ఆర్య సంప్రదాయంలో సంస్కృతపాండిత్యం, ఇటు ఆధునికమార్గంలో పాశ్చాత్య పాం

చింతామణి దేశముఖ్

డిత్యం, మహారాష్ట్ర భక్త కవిరాజు జ్ఞానేశ్వర పాదచ్ఛాయలలో మాతృభాషా పాండిత్యం సాధించిన చింతామణి ఈనాడు మహనీయుడైన మహారాష్ట్రుడు, ప్రాంతీయ దురభిమానం లేని సుప్రసిద్ధ భారతీయుడు, సర్వ ప్రపంచం సంచరించి అంతర్జాతీయ సదస్సులలో మన్ననలు పొందిన ఉన్నతస్థాయిలోని విశ్వమానవుడు.

మూడేళ్ళ తర్వాత పరీక్షకి కూచున్నాడు. బొంబాయి రాష్ట్రంలో ప్రప్రథమంగా ఉత్తీర్ణుడైనాడు. హేమాహేమీలు, పోటాపోటీలతో ప్రయత్నించే సంస్కృతభాషా పతకం అప్రయత్నంగా అందుకున్నాడు. అదివరకా పరీక్షలో ఎంతమంది ప్రథమంగా జయం పొందలేదు! ఎంతమంది సంస్కృతపతకం అందుకోలేదు! కాని, ఈ నవ్య మహారాష్ట్ర కుసుమం ప్రసారించిన సువాసనలు సుప్రసిద్ధ మహారాష్ట్ర కవీశ్వరుడు నారాయణ గణేశ గడకరి కవితావస్తువుగా ప్రకాశించినవి. ఆ పరీక్షలో జయంపొందినప్పుడు గడకరి చింతామణిమీద కవిత్వం చెప్పినాడు. పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్నాడు. ఈ వటువు అంతకంతకి అభివృద్ధిలోకి వస్తాడన్నాడు. కొండ యెక్కుతోంటే, పరిసరప్రాంతం క్రమేణా దృక్పథంలోకొచ్చి, దృష్టి వికసించినట్టు ఈ బాలుడి హృదయం వికసించి పురుషార్థ సాధనలో పునీతుడవుతాడన్నాడు. విశ్వమానవత్వమే లక్ష్యంగాగల మహానాయకుడుగా వెలుగుతాడన్నాడు. ఇంతింతై వటు డింతయై అన్న ఆ కవివాక్కు సార్థకమైనది.

ఎల్ఫిన్స్టన్ కళాశాలలో చేరి కృతార్థుడైనాడు. అంత తెలివితేటలైన పుత్రవాణ్ణి ఇంగ్లండు పంపించి పెద్దచదువులు చదివించాలన్నారంతాను. తండ్రి సామాన్య కుటుంబీకుడు. పిల్లలు గలవాడు. అయినా, అక్కడా ఇక్కడా తిరిగి అప్పుచేసి కొడుకుని సీమ వెళ్ళడానికి పడవెక్కించాడు. అది ప్రథమ ప్రపంచ సంగ్రామం చెలరేగుతున్న రోజులు. పందొమ్మిది వందల పదిహేనో సంవత్సరంలో చింతామణి, సహాధ్యాయి రాజాధ్యక్షతో కలిసి ఒకే పడవలో ఒకే కేబిన్‌లో సీమ చేరుకున్నాడు. కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో జీసస్ కాలేజీలో చేరి ప్రకృతి శాస్త్రాలలో ప్రథముడుగా ట్రైపాస్ పరీక్షలో విజయంపొంది, వృక్షశాస్త్రంలో ఫ్రాంక్ స్మార్ట్ బహుమానం అందుకున్నాడు. ఆనాడు మొదలు, ఈనాటివరకూ వృక్షశాస్త్రం వదిలిపెట్టలేదు. ఉద్యానవనాలు నిర్మించడంలో ఆయన అరితేరిన చెయ్యి. బొంబాయి రిజర్వుబ్యాంకి ఆవరణలో తోట నిర్మించినవాడీయనే. కొత్తఢిల్లీలో విల్లింగ్డను క్రిసెంటులో ఆయన కోఠీ చుట్టూవున్న తోట చాలా పేరెన్నిక గన్నది.

కేంబ్రిడ్జిలో భారతీయ విద్యార్థుల్నందర్నీ చేరదీసి వో సమైక్య సంఘం స్థాపించినాడు. దాని కాయనే అధ్యక్షుడు. భారతదేశంలో హిందూ మహమ్మదీయ సంస్కారంవుంటేనే తప్ప భావి పరిస్థితులు బాగుండవని ఆయన అప్పుడే గ్రహించినాడు. తనతోపాటు విశ్వవిద్యాలయంలో అలీ హైదరీ, అజం, అలీ అక్బర్ వంటి సుప్రసిద్ధ మహమ్మదీయులు కూడా వుండేవారు. వీరంతా అందులో సభ్యులే. వీరంతా పాకిస్తాన్‌కి వెళ్ళకుండా భారతదేశంలోనే వుండిపోయిన జాతీయవాదులు. సుప్రసిద్ధ భారతీయ గణిత శాస్త్రవేత్త రామానుజన్‌కూడా ఆ కాలంలో కేంబ్రిడ్జిలో వుండేవాడు. అతను తప్పతక్కిన వారంతా ఏదో సర్వీసుకి ప్రయత్నిస్తున్నవారే. సివిల్ సర్వీసు పరీక్షకి కూచున్న చింతామణి అందులోకూడా ప్రప్రథముడుగా విజయం పొందినాడు. పక్కనే బారిష్టరు పరీక్షకికూడా కూచున్నాడుగాని పట్టా తీసుకునేందుకు డబ్బులేకపోయింది. ఇంతలో అనారోగ్యం కలిగింది. గొంతుకలో దుర్మాంసం (అడినాయిడ్స్) పెరిగి ఆపరేషను చేయించుకోవలసి వచ్చింది. ఈ కష్టదశలో ఆర్థర్ సిల్ కాక్స్ అనే లండను వాస్తవ్యుడైన ఇంగ్లీషు పెద్దమనిషి సహాయం లభించింది. కోలుకునే రోజుల్లో చింతామణికి ఆయింటి ఆడపడుచు రోజినా భక్తిశ్రద్ధలతో చాకిరీచేసింది. ఆ భక్తి ప్రేమగా పరిణమించింది. ఆమెను వివాహం చేసుకుని స్వదేశం తిరిగివచ్చినాడు. ఆమె ఆయనతో కొన్నాళ్ళు కాపురం చేసింది. ఒక కుమార్తె కలిగింది. రోజినీ స్వర్గస్థురాలైనది.

ఐ. సి. యస్. లో ఘనంగా జయం పొందినవారికి ఏ రాష్ట్రంలో వుద్యోగం కావాలో కోరుకునే హక్కు వుంటుంది. దేశముఖ్ తన స్వరాష్ట్రం కోరుకోలేదు. ప్రస్తుతం మధ్యప్రదేశ్ గావున్న ప్రాంతం కోరుకున్నాడు. ప్రథమ నియోగం అమ్రావతిలో, అప్పట్నించీ వుద్యోగజీవితం ఆయనకి వో సోపానారోహణంగా పరిణమించింది. పందొమ్మిది వందల ముప్ఫై యొక్కటో సంవత్సరాని కప్పుడే దేశముఖ్ ప్రతిభ కేంద్రప్రభుత్వానికి కూడా తెలిసింది. ఆయన్ని రెండో రౌండు టేబిల్ కాన్ఫరెన్సుకి సంయుక్త కార్యదర్శిగా నియమించారు. ఆరేడేళ్ళ తర్వాత రిజర్వు బ్యాంకి డైరెక్టర్ల బోర్డుకి కార్యదర్శిగా నియమించబడినాడు. రిజర్వు బ్యాంకి డెప్యూటీ గవర్నరుగా నియామకం జరిగినప్పుడు దేశముఖ్ పేరు భారతదేశంఅంతా వ్యాపించింది. ఆ ఉద్యోగంలో అతని దేశభక్తికీ, సేవాసక్తికీ చాలినంత అవకాశం లభించింది. ఆ అవకాశం సద్వినియోగం చేసుకుని చరితార్థుడైనాడు. పందొమ్మిది వందల నలభైమూడులో రిజర్వుబ్యాంకి గవర్నరు టెయిలర్ మరణించినప్పుడు, డైరెక్టర్లంతా దేశముఖునే ఏకగ్రీవంగా గవర్నరుగా ఎన్నుకొన్నారు. అది రెండో ప్రపంచ సంగ్రామం తీవ్రంగా చెలరేగుతున్న రోజులు. ఆనాటి వైస్రాయి లిన్లిత్‌గో, ఆర్థిక సభ్యుడు రెయిస్‌మన్, ఇద్దరు కూడా భారతీయుడా వుద్యోగానికి పనికిరాడన్నారు. యుద్ధసమయంలో ఏం అడ్డొస్తాడో అని భయం. కాని ఇండియా కార్యదర్శి అమెరీ, భారతీయుల నోళ్లల్లో ఎన్ని తిట్లు తిన్నా, కొన్ని విషయాలలో ముక్కుకి సూటిగా పోయేమనిషి. వైస్రాయి అభ్యంతరం తోసిరాజన్నాడు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న డైరెక్టర్లమాట తప్పకూడదన్నాడు. పైగా దేశముఖ్ శక్తి సామర్థ్యాలు మీరుకూడా కొనియాడుతున్నవే గదా అన్నాడు. రిజర్వుబ్యాంకి గవర్నరుగా పందొమ్మిదివందల నలభైతొమ్మిదో సంవత్సరం వరకూ దేశముఖ్ దేశానికిచేసిన సేవ [illegible]లంటే, ఆధునిక అర్థశాస్త్రం మీద ఒక వ్యాఖ్యానం అవుతుంది. నాణ్యమానానికి సంబంధించిన పరిశోధనశాఖ ఒకటి స్థాపించి, భారతదేశపు స్టెర్లింగు సంరక్షించాడు. ఈ శాఖలోనే పనిచేసి పైకొచ్చి అంతర్జాతీయకీర్తి గణించినవారు నారాయణ ప్రసాదువంటి సుప్రసిద్ధ ఆంధ్ర ఆర్థిక శాస్త్రవేత్తలు.

పందొమ్మిది వందల నలభైనాలుగో సంవత్సరంలో బ్రెట్టన్‌వుడ్స్‌లో ఆర్థిక మహాసభ జరిగింది. దానికి భారతదేశం తరఫున దేశముఖ్ వెళ్లాడు. అదే ఆయన అంతర్జాతీయ రంగ ప్రవేశానికి ప్రారంభం. అప్పట్నించీ సంవత్సరానికి మూడునాలుగు సార్లైనా, స్వదేశం తరఫున దేశాంతరాలు వెళ్ళవలసి వస్తోంది. పందొమ్మిది వందల నలభైఆరులో ఇండియా తరఫున వరల్డు బ్యాంకి గవర్నరైనాడు. తనదేశం తరఫున

ఆరోజు మధ్యాహ్నం ఎండవేడి మిక్కుటంగా వుండి ఏమీ తోచకుండా చిరాకుగా వుంది. మా పెద్ద బ్బాయిని పిలిచి 'భారతం' చేతికిచ్చి నాలుగు పద్యాలు చదవమన్నాను. వాడు ముఖం చిట్లించుకొనే ఆ నాలుగు పద్యాలూ చదివాడు. వాటికి అర్థం చెప్పమన్నాను.

"నేనా పద్యాలు వినందే అర్థం ఎలా చెప్పను?" అని నా వంక తెల్లబోయి చూశాడు; వాడు.

యూరపులో అమెరికాలో ఆర్థిక ప్రతినిధిగా సంచరించాడు.

పందొమ్మిదివందల నలభై అయిదులో సిమ్లాలో భారతదేశానికి అధినివేశ స్వాతంత్ర్యం ఇవ్వాలని వో సమావేశం జరిగింది. కాంగ్రెసు నాయకులు, గాంధిజీతో సహా, లీగు నాయకులు జిన్నాతో సహా వేవెల్ ప్రభువుతో చర్చలు జరిగించారు. అప్పుడు వైస్రాయి సభ సభ్యులంతా భారతీయులే వుండాలని వో జాబితా తయారు చేశారు. ఆ జాబితాలో ఆర్థిక సభ్యుడుగా దేశముఖ్ పేరు వెయ్యాలని వేవల్, రెయిస్‌మన్ ఇద్దరూ కూడా ప్రయత్నించారు. తత్పూర్వమే రెయిస్‌మన్ తాను రిజర్వ్ బ్యాంకి గవర్నరుగా వెళ్లి, దేశముఖుని ఆర్థిక సభ్యుడుగా మార్చిద్దామని ప్రయత్నించాడు గాని, దేశముఖ్ తనకి రాజకీయాలు సరిపడవని తప్పించుకుని, ఖజానా తాళం చెవి గట్టిగా పట్టుకు కూచున్నాడు.

పందొమ్మిదివందల ఏభైలో ప్లానింగ్ కమీషన్ ఏర్పాటు చేసినప్పుడు దేశముఖ్‌నే పిలవవలసి వచ్చింది. ప్లానింగ్ ముఖోద్దేశ్యం దేశాన్ని ఆర్థికంగా బాగుచెయ్యడం. దానికి పనికొచ్చే మనిషి దేశముఖ్.

అదే సంవత్సరంలో డాక్టర్ మత్తాయ్ ఆర్థిక మంత్రిగా రాజీనామా ఇచ్చినప్పుడు నెహ్రూ ఆహ్వానించి ఆ స్థానం తీసుకోమన్నాడు. రాజగోపాలాచారికో, గోపాలస్వామి అయ్యంగారికో ఆ పదవి ఇవ్వమని సలహా ఇచ్చాడు దేశముఖ్. కాని వారిదగ్గా కూడా తాను కాగు, గీనికి సమర్థుడు దేశముఖే నన్నారు. పటేలు కూడా పట్టుపట్టేసరికి తప్పింది కాదు. మొదటి వుద్యోగం మానిటరీ లాగే ఆయన ప్రతిభే ఈ వుద్యోగానికి కూడా కారణమైంది. ప్లానింగ్ కమీషను సభ్యుడుగా వుంటూనే ఆర్థికమంత్రిగా వుంటున్నాడు.

ప్రభుత్వోద్యోగాలలో వున్న మనిషి పార్లమెంటులో ఎల్లా ప్రవర్తిస్తాడో అనుకున్నారు. తానుఎంతసమర్థుడైన వుద్యోగో అంతటి పార్లమెంటరీ ప్రతిభ కూడా చూపించాడు దేశముఖ్. ఎవరు మాట్లాడినా వింటాడు, నోట్సు వ్రాసుకుంటాడు. సమంజసమైన జవాబు అందరికీ చక్కగా చెబుతాడు. వినదగు నెవ్వరు చెప్పిన అనే తత్వం వాడు. నిజమైన ప్రజావాది.

రూపురేఖా విలాసాలతో కూడిన శరీర సౌందర్యమే గాక, నిర్వికార మైన ఆత్మానందం కలవాడు. నిత్య శంకితుడు కాడు. కర్మవాది, కార్యశూరుడు. దేశంకోసం అజ్ఞాతవాసం గడుపుతున్న కాలంలో, అతి ప్రతిభావంతురాలైన ఆంధ్రమహిళ దుర్గాబాయి పరిచయం కలిగింది. మూడున్నర సంవత్సరాలలో, కాగితాల ఫైళ్ళమీద పరస్పరంగా కలిగిన గౌరవాదర భావాలు, కమిటీలలో అతిశయించి, చివరికి కమీషన్‌లో కల్యాణంగా పరిణమించినవి.

తోటలో పువ్వులు మళ్ళీ తనని చూసి నవ్వుతున్నాయట. నేటి కేనాడో విడిచిన కవిత మళ్లీ వెల్లివిరుస్తోంది. ఏభై ఏడు వసంతాలునిండిన చింతామణి శుక్రవాడిలా కనిపిస్తాడు. కాని ఇన్నాళ్ళుగా బొమముడి విడలేదు. ప్లానింగ్ కమీషను రిపోర్టు దేశానికో కొత్తవసంతం కల్పించి నిత్య కల్యాణం పచ్చతోరణం చేస్తుందని భారతీయ ప్రజానీకం ఆశిస్తోంది. ఆ రిపోర్టు కోసం పనిచేసి, అది అమలు జరపడానికి ప్రయత్నిస్తున్న దుర్గాబాయి - దేశముఖుల జీవితాలకికూడా వో నూతన వసంతం కల్పించింది. ఆంధ్రులికీ మహారాష్ట్రులికీ వియ్యాల బిగువులు ఈనాటివి కావు. ఈ నవ వసంతోదయ వేళ ప్రాప్తించిన ఈకొత్త వియ్యానికి ప్రథమాశీర్వచనం చేసినవాడు ప్రధాని నెహ్రూ. కల్యాణానికి సాక్షి సంతకం చేసినవాడు నెహ్రూ.

'ఆంధ్రమహిళా సంఘంవారు మా దుర్గాబాయిని తీసుకెళ్లిపోతున్నావా' అంటే, 'కాదమ్మా, నేనే మీతో చేర్తున్నాన'ని జవాబిచ్చాడట.

దుర్గాబాయి గదిలో వో ఫోటో వుంది. అందులోంచి దేశముఖ్ నవ్వుతున్నాడు. ఆ నవ్వు ఇన్నాళ్లుగా చూడలేదన్నారు చిరపరిచితులంగ కాగు. ★



విజ్ఞానవీధులు

"డాక్టర్"



87. కొండలమీద మంచు

'సూర్యుని వేడికిరణములవల్లనే మన భూమి వేడెక్కుతుంది గదా! సూర్యునికి మామూలు ప్రాంతములకంటె దగ్గరగా ఉండే పర్వత శిఖరములపైన మంచు ఉండుట ఎట్లు సాధ్యము?' అని వరంగల్లు నుంచి వేముల యతిరాజులుగారు అడుగుతున్నారు.

మైదాన ప్రదేశములకంటె కొండ కొమ్ములు సూర్యుడికి దగ్గరగా వుండడమూ నిజమే. కొండకొమ్ములమీద పడే సూర్యరశ్మి మైదానమ్మీద పడే రశ్మికంటె తీక్ష్ణముగా ఉండడమూ నిజమే. అయితే కొండ కొమ్ములు మాత్రము చదునుగా మైదానము లాగ ఉండవు. కనక కొండచరియలమీద పడే కిరణాలు చరియల వాలువల్ల ఏటవాలుగానే పడతాయి. అందువల్ల నిటార్గా పడే కిరణాలవలె కొండచరియల్ని వెచ్చబెట్టలేవు. (కొండచరియలలో పెరిగే అడవులలోనుంచి చొచ్చుకునీ పోలేవు.)

సైకిలు పంపుతో గాలి కొట్టినప్పుడు గభిమని నొక్కడమువల్ల ఆ పంపులోని గాలి వేడెక్కినట్లే, గాలి వేడిమిని గ్రహించకుండా వ్యాకోచము చెందినట్లైతే, అనగా పెరిగినట్లైతే, చల్లబడుతుంది. కొండమీదికి వచ్చేగాలి, కొండమీద గాలిపీడనము తక్కువ కనక వ్యాకోచిస్తుంది. అందువల్ల చల్లబడుతుంది. కొండమీది చల్లదనానికి ఇది రెండో కారణము.

కొండమొదట వెచ్చబడినగాలి తేలికయై పైకి ప్రసరిస్తుంది. ఇది కొండ కొమ్ముకి పోయేసరికి అక్కడి హీనపీడనము దీని వ్యాకోచానికి కారణమౌతుంది. అందువల్ల ఈ గాలి చల్లబడుతుంది. అంటే ఏమన్న మాటా? చుట్టుపట్లలనుంచి కొండకొమ్ము మీదికి వీచే గాలికూడా చల్లగానే ఉంటుంది గాని కొండకొమ్ముమీది గాలికంటె వెచ్చగా ఉండదు.

సూర్యరశ్మి గాలిలోంచి చొచ్చుకుపోతుంది భూమిమీదికి. అందువల్ల గాలి సూర్యరశ్మివల్ల అంతగా వెచ్చబడదు. అద్దము పెంకుని ఎండలో పెట్టితే దానిలోంచి సూర్యరశ్మి చొచ్చుకుపోయి భూమిమీద పడడము కనబడుతుంది. గాజు పెంకు అంతగా వెచ్చబడదు. ఇప్పుడు ఆ గాజు పెంకుకే మసి పారించి ఎండలో ముందుంచిన చోటనే వుంచండి. సూర్య కిరణాల్ని ఆ గాజు పెంకు కిందకి దిగిపోనియ్యక పీల్చుకుంటుంది. అందువల్ల ఇప్పుడా పెంకు వచ్చబడుతుంది. కొండకొమ్మ మీది గాలి సూర్యరశ్మివల్ల అంతగా వెచ్చబడదు. (కింద మైదానముమీద గాలి వెచ్చబడే మైదానాన్ని అంటిపెట్టుకునివున్న కారణముచేత వెచ్చబడుతుంది) కనక సూర్యుడికి కొంత చేరువగా వున్నా కొండమీది గాలీ వెచ్చబడదు. ఏతావాతా కొండలమీద చల్లగా వుంటుంది. కొండల మీది మంచు వాలుగతుకులలోనే కాని కొండలమీది కొంచెపాటి మట్టపు నేలమీద వుండదు.

మనుష్యులు మాత్రం కొండకొమ్ములలో ఎండలో నిర్భయంగా తిరగకూడదు. నెత్తి మీద పడే కిరణాలు సూటిగానే పడతాయి. బుర్ర వేడెక్కిపోతుంది. వడ గొట్టడముకూడా సాధ్యమే.

—రావు.

88. సూర్యుడు అంటే?

సూర్యుని ప్రత్యక్షదైవముని ప్రాచీన కాలంనుంచీ మానవుడు కొలుస్తున్నాడు. మానవుడు జీవించడానికీ, ఆరోగ్యవంతంగా బ్రతకడానికీ కావలసిన వేడీ వెలుగూ ఆయనవలన లభ్యమవడమే అందుకు కారణం. కాని నిజం చెప్పవలెనంటే ఆకాశంలో మినుకు మినుకు మని ప్రకాశిస్తున్న నక్షత్రాలన్నింటివలె సూర్యుడు కూడా ఒక నక్షత్రమే.

సూర్యగోళపు అడ్డుకొలత 8,64,000 మైళ్ళు. భూగోళమంత పరిమాణంగల 12,95,000 గోళాలను చేర్చి గుండ్రని ఒక ముద్దగా చేస్తే అది సూర్యగోళమంత ఉంటుంది. సూర్యుడింత పెద్దగోళమైనా, భూమికి రమారమి తొమ్మిదికోట్ల మైళ్ళ దూరంలో నుండుటచేత, కొన్ని అంగుళాల అడ్డుకొలతగల చిన్న సిబ్బవలె బింబాకృతిలో ఆయన కనిపిస్తున్నాడు.

సూర్య గోళమంతటా సమాన సాంద్రత లేదు, సమాన తాపక్రమమూ లేదు. సాంద్రతా భేదాలుగల కొన్నిపొరలవల్ల అది యేర్పడింది. మసి పారించిన గాజుపలకగుండా సూర్య గోళాన్ని చూచినపుడు మనకు కనపడే బింబానికి దీప్త్యావరణమని పేరు. ఈ మండల ఉపరితల తాపక్రమం రమారమి 6000 డిగ్రీలుంటుంది. సూర్యుని నుండి భూమికి లభ్యమౌతున్న వేడీ వెలుగూ ఈ భాగమునుండి ప్రసారితమైనవే.

దీప్త్యావరణాన్ని మసి పారి[illegible] గాజు ఫలకంగుండా వట్టికంటితో [illegible]స్తే అది అంతటను సమానదీప్తిని కలిగి, నిష్కళంకమై యున్నట్లు కనిపిస్తుంది; కాని దూరదర్శినితో చూస్తే, దీప్త్యావరణ తలంపైని కాంతిహీనమైన నల్లని మచ్చలు కొన్ని కనబడతాయి. ఆ ప్రదేశాలను సూర్యలక్ష్మములని (*Sun Spot*) అంటారు. దీప్త్యావరణముకంటె తక్కువ తాపక్రమము నందుండుటచేతనే అంతకంటె తక్కువ దీప్తితో సూర్యలక్ష్మములు కనపడుతున్నాయి. కాని వాని తాపక్రమంకూడ రమారమి 4000 డిగ్రీలవరకు ఉంటుంది.

దీప్త్యావరణంలో ఉపరి భాగంనుండి కేంద్రం దగ్గరకు పోయిన కొలదీ సూర్యగోళ ద్రవ్యపు సాంద్రత, తాపక్రమమూ కూడా ఎక్కువౌతాయి. సూర్యగోళంలో గరిష్ఠ సాంద్రతను, తాపక్రమమునూ కూడా కలిగియున్న భాగం దాని కేంద్రం దగ్గర ఉంది. అక్కడ తాపక్రమం రెండు కోట్ల అంశలు

వరకు ఉంటుందని శాస్త్రజ్ఞులు అంచనా వేస్తున్నారు.

సూర్యుని దీప్త్యావరణాన్ని ఆనుకొని రివర్సింగ్ లేయర్, క్రోమోస్ఫియర్, కొరోనా లనే ఆవరణ లున్నాయి. ఈ ఆవరణలు సూర్యగోళాన్ని ఆవరించియున్న ఒక విధమైన వాతావరణ మండలాలవంటివే. వీటి సాంద్రత చాలా తక్కువ. భూగోళమందు భూతలమందలి ద్రవ్య సాంద్రతకును, వాతావరణ సాంద్రతకును ఎంత వ్యత్యాసం ఉంటుందో ఇంచుమించు అట్టి తేడాయే దీప్త్యావరణ మందలి ద్రవ్యసాంద్రతకును, దాని యుపరి భాగమందున్న మండలములందలి ద్రవ్య సాంద్రతకును ఉంటుంది. ఇక ఈ ఆవరణాల దీప్తి కూడ దీప్త్యావరణపు దీప్తికంటె చాల తక్కువే. చాలదూరమునుంచి చూచినపుడు గాస్‌లైటు చెంతనున్న ఆముదపు దీపము ఆనన ట్లే భూమినుంచి చూచినపుడు దీప్త్యావరణపు దీప్తిలో తక్కువ దీప్తి గల యీ ఆవరణాలు కూడా ఆనవు. కాని సంపూర్ణ సూర్యగ్రహణ సమయంలో చంద్రుడు సూర్యగోళంలోని దీప్త్యావరణాన్ని పూర్తిగా మరుగు బరచినపుడు కొరోనా బాగా ప్రత్యక్షమాతుంది.

భూగోళమందలి ద్రవ్యమంతా 92 మూల పదార్థాలవలన యేర్పడినదని మనకు తెలిసిన విషయమే. సూర్యగోళంలోని ద్రవ్యంలో కూడా యీ మూల పదార్థాలే వున్నా సూర్యగోళముయొక్క అధికతమ తాపక్రమమువలన భూగోళమందీ పదార్థాలు ఏ స్థితిలో నున్నాయో అదే స్థితిలో సూర్యగోళమం దుండుటకు వీలులేకపోతోంది. ప్రతి మూలపదార్థం నిర్దుష్టమైన లక్షణాలు గల పరమాణువులనే చిన్నచిన్న కణాలచే కూడియున్నది. పరమాణువుల పరిమాణం చాలా అల్పమైనా వాటి నిర్మాణంమాత్రం చాల సంకీర్ణమైనది. పరమాణు మధ్యభాగమున ధన విద్యుదావేశితమైన కేంద్రకం, దాని చుట్టు వేర్వేరు కక్ష్యలలో తిరుగుతూ ఋణ విద్యుదావేశితములైన ఎలక్ట్రానులు గలవు. సామాన్య పరిస్థితులలో కేంద్రకమందలి ధనావేశానికి సమానమైన ఋణావేశం కక్ష్యలలో ఉండుటచేత ప్రతి పరమాణువు వైద్యుతీయంగా తటస్థ స్థితిలో ఉంటుంది. కాని సూర్యగోళమందలి అధిక తాపక్రమంవలన ఆ గోళమందలి మూలపదార్థంలో కేంద్రకం చుట్టును తిరుగుతున్న ఎలక్ట్రానులు కేంద్రకంనుండి దూరంగా ఎగురగొట్టబడి, కేంద్రకాలూ ఎలక్ట్రానులూ వేటికవి వేర్వేరుగా ఉన్నాయి. అందుచేతనే సూర్యగోళము 'ఎలక్ట్రాను, కేంద్రముల కూర్పు' అని ఎడ్డింగ్‌టన్, జీన్సు ప్రభృతి ఖగోళ శాస్త్రవరేణ్యులు సిద్ధాంతీకరించేరు.

—'అనంత'.

★ [illegible] ★

—థర్మాసుఫ్లాస్కు గాజుతో చేస్తారు. గాజు తనకి ఒక కొసనున్న వేడిని ఇంకో కొసకి ప్రసరించనివ్వదు. కనక కాఫీ వేడి ఫ్లాస్కు మూతి దగ్గరకి రాదు. ఇక ఫ్లాస్కు గోడలు జమిలిగా వుంటాయి.



వీటి నడుమనుంచి గాలి తోడేస్తారు. బాగా తోడేసి, మూతికి పెచ్చుబెట్టి మూసేస్తారు. కనక కాఫీ వేడిని గాలి మోసుకు పోడానికి అవకాశము లేదు. ఇక ఫ్లాస్కు గోడలు లోవైపు కళాయి చేస్తారు కనక దీప్తి వల్ల పైకి రాబోయే వేడి అక్కడికక్కడే పరావర్తమై లోపలే వుండిపోతుంది. కనక థర్మాసుఫ్లాస్కులోని వేడిగానీ, చల్లదనముగానీ పైగాలితో సంపర్కము తగ్గిపోడమువల్ల నిలిచివుంటుందన్న మాట.

—బాగా తుడిచిన అద్దమును నోటిదగ్గర పెట్టి 'హాః' అనండి. ఊపిరి అద్దానికి తగిలి ఊపిరిలోని నీటిఆవిరి అద్దానికి అంటి చల్లగాఉన్న అద్దముమీద మబ్బు గమ్ముతుంది. ఈ నీటి ఆవిరే శీతాకాలపు ఉదయం, గాలి చల్లదనానికి నీటి బిందువులుగా మారి మబ్బులాగ కనబడుతుంది. అతి శీతలదేశాలలో ముక్కునుంచి వచ్చే ఊపిరిలోవుండే కొంచెపు తేమా కూడా ఆవిరిలాగ కనపడుతుంది.

—కాళ్ళు నడవడానికీ, చేతులు పని చెయ్యడానికీ వుపయోగించడమువల్లనే కాళ్ళవేళ్లకీ, చేతి వేళ్ళకీ వాటివాటి పనుల కనుగుణమైన రూపు వచ్చింది. చేతులూ కాళ్ళూ రెంటితోనూ నడిచే కోతిలో కాళ్లకీ చేతులకీ భేదము తక్కువ. అన్ని కాళ్ళతోనూ నడిచే చతుష్పాత్తులలో గిట్టలలో భేదమే కనబడదు.

—వాసనను 'శబ్దము మాదిరిగా' కాకపోయినా, 'రికార్డు' చేసి నిలపడము మానవులు చాలాకాలము కిందటే తెలుసుకున్నారు. ఆ 'రికార్డే' అత్తరు!

—వెన్నెలలో చల్లదనము ఉండదు. భూమికీ, గాలికీ సూర్యరశ్మి పడకపోవడముచేత వేడి పోయి చల్లదనము వస్తుంది. వెన్నెల అంటే చంద్రుడు — (ఎండలో కట్టినవస్త్రము వెలుతుర్నిలాగ) - పరావర్తనము చేసిన సూర్యరశ్మియే. చంద్రుడి వెన్నెలవల్ల రాత్రి ప్రత్యేకముగా చల్లబడదు. చంద్రుడు వెలిగేరాత్రి మబ్బులు లేని రాత్రి కనక, భూమి వేడిమి చక్కగా చల్లారిపోయి వెన్నెలయొక్క చల్లదనములాగ కనబడుతుంది. కాని వాస్తవానికి చంద్రుడు లేని కృష్ణ పక్షపు రాత్రులకంటె చంద్రుడు వుండే శుక్ల రాత్రులు వెచ్చగానే ఉంటాయి. చంద్రుడి వెన్నెలలోని వేడిమిని కొలిచే సాధనాలు - రేడియో మైక్రో మీటరు వంటివి - ఉన్నాయి.

—విమానము గాలిలో పోయేటప్పుడు, విమానము దిగువనుండే చక్రాలు తిరగవు. వీమంటే అవి విమానము నేల మీదికి దిగినప్పుడు దొర్లవలిసిందే గాని వాటిని తిప్పుతూ ఉండ నవసరము లేదు కనక, తిప్పరు. ఇక గాలి రాపిడికి తిరగవా అంటే ఈ రాపిడి - విమానము దిగినప్పుడు భూమి రాపిడిలాగ - చక్రాలకి కిందివైపునే కాక మీదివైపునకూడా ఉంటుంది. కనక చక్రాలు తిరగవు.

—చంద్రుడిలోని మచ్చలు, కొండలూ లోయలూను. సూర్యుడి వెల్తురు చంద్రుడి మీద పడినప్పుడు, చంద్రుడిలోని కొండలకి నీడలు పడతాయి. ఆ కొండలూ లోయలూ నీడలూ మనకి మచ్చలాగ కనబడవు.

'క్రోడి' 'క్రోడి' అని అరచినప్పుడు అడావిడికి తేలు అగుతుంది. ఆ అగడమేనా ఏదో మూల నక్కిన తర్వాతనే. ఈ సంగతి తేళ్ళకి తెలుగు తెలుసునంటారా?

—రైలులో ప్రయాణము చేస్తూన్నప్పుడు టెలిగ్రాఫు తీగెలు స్తంభాలదగ్గర పైకెక్కుతూన్నట్లూ, స్తంభాల మధ్యని దిగుతూన్నట్లూ కనబడడానికి కారణము తీగెల బరువు. స్తంభాల నెత్తిమీద పింగాణీ బుడ్లకి బిగించిన తీగ తన బరువువల్ల మధ్యన కిందకి వంగిఉంటుంది. బాగా బిగిస్తారు. కనకనూ వంపు కొంచెమే కనకనూ ఈ వంపు కిందినించి కనబడదు. టెలిగ్రాఫు స్తంభాలెక్కి తీగలు బాగుచేసేవారు తీగ పొడుగునీ దృష్టిసారిస్తే తీగెలు వంగిఉండినట్లు కనబడతాయి. ★



ప్రభాతం

ఫొటో : శ్రీ పి. సి. ఎం. ఈశ్వరబాబు, మద్రాసు.



ప్రభాతం

★

సంధ్య


★

★

కృష్ణానది ఆనకట్టపై

సూర్యాస్తమయం

ఫొటో: శ్రీ కె. రామమూర్తి, విజయవాడ.



బొమ్మరిల్లు

ముద్దుపాట

శ్రీ వేజండ్ల సాంబశివరావు



అమ్మ నేను వచ్చినాను,
బొమ్మవెంట తెచ్చినాను.
బొమ్మ ఎవరె ఇచ్చినారు ?
బోసి తాత ఇచ్చినాడు!


నాన్న ఇదిగో చూడు బొమ్మ
సంగనాచి తుంగబుజ్జి
బుజ్జికెంత నీటువచ్చె
గోండ్రు కప్ప గుజ్జుమయ్యె.

అక్కనాతో ఆడవా?
ఒక్కపాట పాడవా?

ఆటపాట రానివాగి
మాట వినను పో. పో.

చెల్లి ముద్దు ఇవ్వవా?
పాలబుగ్గ కందునా?
ముద్దు కొక్క బిళ్ళయిస్త
పంచదార బిళ్ళలిస్త.

బోడితాత బోసి తాత
జోడునీకు లేదుటయ్యా
జోడుఅంటె కళ్ళజోడు
చీకి కళ్ళ మసకజోడు.



జంతుకోటిలో మానవలక్షణాలు

(గతసంచిక తరువాయి)

కుక్కలనీ, పిల్లులనీ పెంచేవాళ్లు ఎక్కడ సమావేశమైనా, 'యీరెండు జంతువులలో ఏది ఎక్కువ తెలివితేటలు కలది' అనే సమస్యమీదనే వాదోపవాదాలు సాధారణంగా జరుగుతూ వుంటాయి. పిల్లులను పెంచేవారు సామాన్యంగా పిల్లులే తెలివైనవని అంటూ అందుకు వుదాహరణగా ఒకవిషయం చెప్తూ వుంటారు. దప్పిగొన్న కుక్కా, దప్పిగొన్న పిల్లీ రెంటినీ నీటి కొళాయి దగ్గర వదలిపెట్టి చూస్తే, పిల్లి ముందుగా ఆకొళాయిమీదికి ఎక్కి దాని మర తిప్పటానికి తంటాలుపడి చివరికి ఎలాగో ఆమరను తిప్పి, కొళాయిలో నుంచి నీళ్లు వచ్చేలా చేసుకోగలుగుతుందనీ, కుక్క మాత్రం దానికి ఎంత దప్పిక అవుతున్నా తానుగా కొళాయిమీట తిప్పటానికి ప్రయత్నం చేయకుండా అలా దానికేసి చూస్తూనే వుండి పోతుందనీ, వీరు చెప్తూ వుంటారు.

పిల్లి కొళాయిమీదికి ప్రాకినంత మాత్రంచేత దానికి కుక్కకంటే ఎక్కువ తెలివితేటలు వున్నాయని అనుకో నక్కరలేదు. కొళాయి మీదికి ఎక్కి నిల్చోగల శక్తి, పిల్లి శరీరం చిన్నదే కాబట్టి, దానికి వున్నది. అందుచేతనే అది వేరే ఆలోచన లేకుండా కొళాయి మీదికి ఎగబడుతుంది. అలా ఎగబడటంలో దాని కాలో చెయ్యో తగిలి కొళాయిమీట తెరుచుకొని నీళ్లు రావచ్చు. అంతేకాని, ఫలాని మీటను ఫలాని విధంగా నొక్కితే యీ గొట్టంలోనుంచి నీళ్లు వస్తాయన్న జ్ఞానం పిల్లికి వుంటుందని నమ్మటానికి మనకు ఆధారం చాలదు.

జంతువుల తెలివి తేటలను పరీక్షచేసే శాస్త్రకారులు, పిల్లీ, కుక్కా కూడా యించుమించుగా ఒక వర్గానికే చెందినవాటిగా పరిగణిస్తారు. కనుచూపును వుపయోగించి విడగొట్టవలసిన సమస్యల విషయంలో మటుకు పిల్లులే కుక్కలకంటే చురుకుగా పని చేయగలవు. మూడు తలుపులు మూసిపెట్టి నాలుగో తలుపుకు తాళం వేయకుండా మూసి, ఆ తలుపు ఏదో కనుక్కోమంటే మాత్రం పిల్లులకంటే కుక్కలే తొందరగా కనుక్కోగలవు. దీనికి కారణం బహుశః, యజమానులను సంతోష పెట్టాలని కుక్కలు అంత ఎక్కువగా ప్రాకులాడటమే కావచ్చు.

కొన్ని ఏళ్ల క్రితం అమెరికాలో డాక్టర్ థారన్‌డైక్ అనే శాస్త్రవేత్త పిల్లుల విషయంలో కొన్ని ప్రత్యేక పరిశోధనలు చేశాడు. కడుపులో బాగా కరకరా ఆకలి అవుతున్న పిల్లి నొకదానిని యినప తీగెలతో అల్లిన బోనులో పెట్టి, తలుపు మూశాడు. ఆబోనుకు యివతల కొన్ని చేపలను పడేశాడు. కడుపులో అంత ఆకలి అవుతున్నప్పుడు, కంటెదుట అంత కమ్మని చేపలు కనిపిస్తున్నప్పుడు, బోనులోపడ్డ యీపిల్లి అందులోనుంచి తప్పించుకు బయటకు వురకాలని చాలా హైరాను పడ్డది. ఆ యినప వూచలనన్నిటినీ పట్టుకు కొరికింది; కాలి గోళ్లతో పట్టి

★ జంతుకోటిలో మానవ లక్షణాలు ★

గుంజింది. అలా తిప్పలు పడి పడీ, చివరికి ఎప్పుడో దానికి తెలియకుండానే, కాలిగోళ్లను బోనులో వేలాడుతున్న దారపు వుచ్చులో చిక్కించి ఒక్క గుంజు గుంజింది. అంతే—బోను తలుపు తెరుచుకొంది; దానికి కావలసిన చేపల ఫలహారం దొరికింది. మళ్లా దానికి ఆకలి అయ్యేదాకా ఆగి, ఆయన మరొక సారి దాన్ని యిల్లాగే బోనులో పడేశాడు. ఈసారికూడా అది తలుపు తెరవటానికి తంటాలు పడింది కానీ, మొదటిసారి పడినంతగా హైరాను కాలేదు. మళ్ళీ మళ్లీ యిదే మాదిరిగా ఆపిల్లిని బోనులో పడవేసి చూడగా, అలా కొన్ని దఫాలు జరిగినమీదట యీపిల్లి సరాసరి ఆదారపు వుచ్చుని పట్టుకు లాగి తలుపు తెరుచుకొనే పద్ధతిని అలవాటు చేసుకొన్నది. అంత మాత్రం చేత ఆపిల్లికి, యీ దారానికీ ఆబోను తలుపుకీ గల సంబంధం బోధపడిందనుకోవటానికి వీలులేదు. మనలో చాలా మందికి రేడియోస్విచ్ తిప్పగానే పాట వినిపిస్తుందని మాత్రమే తెలుసుగాని, ఆ పాట వినిపించటానికి ముందు రేడియోలో ఎన్ని ఎన్ని మార్పులు జరుగుతాయో అర్థం కానట్లే, ఆపిల్లి యీదారం పట్టుకు లాగితే తలుపు తెరుచుకొంటుందని తెలుసుకొందే కానీ, ఆదారం ఆవిధంగా ఎలాపనిచేస్తుందో దానికేమీ? అర్థంకాలేదని ఆ డాక్టర్ థారన్ డైక్ అభిప్రాయ పడ్డాడు.

మరొక కుక్కను చూసి ఎలాగైతే కుక్కలు సులువు బలువులు తెలుసుకోలేవో, పిల్లులు కూడా అలాగే మరొక పిల్లి చేసే పనులను బట్టీ పనికివచ్చేవి ఏవీ నేర్చుకోలేవు. ఒకానొక పరిశోధన సందర్భంలో ఒక శాస్త్రకారుడు రెండు పిల్లులను ఒకే బోనులో పడేశాడు. వాటిలో ఒక పిల్లికి ఆబోను తలుపు ఎలా తెరుచుకోవాలో యిదివరకే అనుభవమై వున్నందువల్ల అది మాత్రం చప్పున ఆ వుచ్చుపట్టుకు లాగేసి, తలుపు తెరుచుకు బయట పడిందట కానీ, అది ఎన్ని మార్లు యీ కిటుకు చేసి చూపెట్టినా కూడా ఆ రెండో పిల్లి బుర్రకి ఆ వుపాయం తట్టనేలేదట. చివరికి అనుభవమున్న ఆ మొదటి పిల్లిని తీసేసి, పూర్వానుభవం లేని యీ రెండో పిల్లినొక్కదాన్ని మాత్రమే బోనులో వుంచినప్పుడు, యీపిల్లి తనంతట తాను తంటాలుపడి చివరికి ఎప్పటికో ప్రమాదవశాత్తు ఆ కిటుకు కనుక్కొన్నదట.

పిల్లులు వాటి పిల్లలకి ఎలుకలను ఎలా వేటాడాలో అందులోగల సులువు బలువు లేవో నేర్పుతాయనేది పదుగురాడే మాట. నిజం మాత్రం అదికాదు. సింహాలు కూడా తమ పిల్లలకి వేట ఆట నేర్పటంకోసం గాయపడిన జింకలను తమ గుహాలకు పట్టుకొచ్చి, అక్కడ ఆజింక సహాయంతో వేట సంతటినీ పిల్లలబాగు కోసం ప్రదర్శిస్తాయని కూడా ప్రజలలో ప్రబలమైన నమ్మకం ఒకటివుంది. పిల్లులు కూడా, సింహాల లాగే, గాయపడిన ఎలుకలను పట్టుకువచ్చి తమ పిల్లలకు ఎలుకలతో చెలగాట ఆడటం నేర్పుతాయని అంటూ వుంటారు. ఇదే ధోరణిలో సింహాలు, పిల్లులూ కూడా తాము వేటకు వెళ్లేటప్పుడు యీడు వచ్చిన పిల్లలను వెంటబెట్టుకు వెళ్లి వేటలో వాటికి 'ప్రాక్టికల్ ట్రైనింగ్' యిస్తాయంటారు.

వేటాడటం ఎలాగో తెలుసుకొనే ప్రయత్నంలో కూనలకి, తల్లి పిల్లి సహాయం చేస్తుంది. అంత వరకు నిజమే. కానీ యీ కూనలు మాత్రం, అవి నేర్చుకొనే ప్రతి విషయాన్ని అయినా తల్లిని అనుకరించినందువల్ల మాత్రం నేర్చుకోవు. వేటికి అవిగా విడివిడిగా ప్రయత్నించి, ఎన్నోసార్లు తప్పటడుగులు వేసి, చివరి కెప్పటికో సరైన పద్ధతి తెలుసుకొంటాయి. కాబట్టి కూనలు తల్లిని 'అనుకరించి' నందువల్ల కాక, అనుసరించి' నందువల్లనే వేటాడటం నేర్చుకొంటాయని చెప్పవచ్చు. తల్లి బాధ్యత అయినా, పిల్లలకు సరైన అనుభవం వచ్చేటందుకు అనువైన పరిస్థితుల్లో వాటిని పెట్టటం వరకే!

ఎలుకల్ని పట్టి చంపటం అనేది పిల్లికి పుట్టుకతోనే వచ్చే గుణమని అందరూ అనుకొంటారు. ఇందులో నిజం ఎంత వుందోనని శాస్త్రవేత్తలు ఎన్నో పరిశోధనలు చేశారు. పుట్టింది లగాయతూ [illegible] ఎరుగని [illegible]

కూనను పట్టుకొచ్చి, ఒక ఎలుక పిల్లతో జత చేసి యీ రెంటినీ ఒక ప్రత్యేకమైన బోనులో చాలా రోజులపాటు అట్టే పెట్టారట. గర్భశత్రువులనుకొన్న యీ రెండు అమాయకపు ప్రాణులు కొద్ది రోజుల్లోనే గొప్ప దోస్తులై అహర్నిశలూ అన్యోన్యంగా ఆడుకొంటూ పాడుకొంటూ గడుపుతున్నాయట. ఆ రెండు జీవాలకు కాలం అలా హాయిగా గడిచిపోతూవుండగా, లెక్కకు మిక్కిలిగా మూషికాలను భక్షించిన మరొక వృద్ధ మార్జాలాన్ని కూడా తెచ్చి అదే బోనులో పడేశారట. బోను తలుపు మూసీ మూయక ముందే యీ వృద్ధ మార్జాలం ఆ ఎలుకను చప్పరించేసిందట. వెంటనే ఆవృద్ధ మార్జాలాని ఆ బోనులోనుంచి తీసేసి, వేరేఒక ఎలుకపిల్లను పట్టుకొచ్చి వెనుకటి ఆ పిల్లి పిల్లకు జతగా ఆ బోనులో వదిలిపెట్టి, తలుపు వేశారు. అంతకుముందే తన జాతిపిల్లి ఒకటి తన కళ్ల ఎదుట ఎలుకను నిష్కారణంగా హత్య చేసినప్పటికీ యీ పిల్లికి మాత్రం తనుకూడా ఎలుకలు చంపాలనే వుద్దేశం రానేలేదు. మళ్లా ఆవృద్ధ మార్జాలాన్ని బోనులో వదిలిపెట్టారు. మరొక హత్య జరిగింది. వృద్ధ మార్జాలాన్ని తీసేసి మరొక ఎలుకను బోనులో పడేశారు. అయినా సరే - ఆ మొదటి పిల్లి దానితో ఆడుకోవటానికే ప్రయత్నించింది. మళ్లీ వృద్ధ మార్జాలం బోనులోకి వచ్చి ఎలుకను మాయం చేసింది. ఇలా ఎన్నోసార్లు ఎన్నో ఎలుకలు తోటి పిల్లి పొట్టలోపలికి పోతూ వుండటం చూశాక కానీ, యీ పిల్లికి కూడా ఎలుకను పట్టి చంపాలన్న కోరిక పుట్టలేదు. దీనినిబట్టి పిల్లులలో ఎలుకలను చంపే గుణమనేది, పుట్టుకతో వచ్చేది కాదనీ, ఆ తరువాత ఎప్పుడో తెచ్చి పెట్టుకొన్న గుణమే ననీ ఋజువు అవుతున్నది.

అప్పుడే పుట్టిన 20 పిల్లికూనలను ఏరి, ఎలుకలను తినే పిల్లులతో వాటికి ఏలాటి సంబంధమూ ఏర్పడకుండా కట్టుదిట్టం చేసి కొందరు శాస్త్రవేత్తలు ఒకసారి పెంచారు. అలా కొంతకాలం జరిగాక వాటిని ఒక్కసారిగా ఎలుకలు ఎక్కువగా వుండేచోట వదిలిపెట్టి చూస్తే, వాటిలో ఏ ఒకటో రెండో మాత్రం ఎలుకలను చంపటానికి పూనుకొన్నాయట. మరికొన్ని కూనలను యిలాగే పరీక్షకోసం చాలా కాలంపాటు కేవలం శాఖాహారం మాత్రం పెట్టి పోషించారట. అయినా సరే - ఎలుకలను తినే యితర పిల్లులతో వీటికి సంపర్కం ఏర్పడగానే యివీ ఎలుకలవేట ఆరంభించాయట. ఇవి ఎలుకలను చంపటంమటుకు చంపేవట కానీ, తినలేక పోయాయట.

ఇవన్నీ నిజమే అయితే, మరి పిల్లులలో అసలు యీ ఎలుకలను చంపే గుణం ఎలా వచ్చిందీ అని మీరు అడుగవచ్చు. ప్రకృతి సిద్ధంగా పిల్లికి చిన్న చిన్న జీవాలను చంపేటందుకు కోరలు, గోళ్లు వున్నాయి. వాటిని వుపయోగపెట్టుకోవటంలో ఎలుకలను తినటం కూడా జరుగుతున్నది. మీరు గమనించారో లేదో - పిల్లికూనలు నేలమీద పాకే చిన్న చిన్న చీమలమీదికి, బొద్దింకుల మీదికి దూకుతూ వుంటాయి. వాటికి అలా కదిలే వస్తువులమీదికి దూకి కాలి గోళ్లతో చీల్చి చెండాటం సరదా! చంపటం వరకే వాటికి మామూలుగా సరదాగా వుంటుంది కానీ, చంపిన వాటిని తినటం, ఎప్పుడైనా అనుకోకుండా వచ్చి నెత్తురు రుచి చూచినమీదటనే ఆరంభమౌతుంది. పులులైనాఅంతే. అన్ని పులులూ మనుష్యులను చంపుతాయి కానీ, అలా చంపిన మనిషిని తిని వెయ్యవు. ఎప్పుడూ అనుకోకుండా అది మనిషి నెత్తురు రుచి చూడటం సంభవిస్తే, ఆ తరువాత ఆరుచి బాగా మరిగి, యిక అప్పటినుంచీ అది మనుష్యుల వేటకే పూనుకోవటం సంభవిస్తుంది.

పిల్లులకు లెక్క తెలుస్తుంది. ఏదైనా పిల్లి మనయింట్లో ఐదు కూనలను పెట్టిందనుకోండి. తల్లి లేని సమయంగా చూసి, మనం గనుక ఆ ఐదింటిలో ఒక కూనను దాచేస్తే, ఆతల్లిపిల్లి తిరిగి వచ్చాక, కనపడకుండాపోయిన తన బిడ్డ కోసం తల్లడిల్లిపోతుంది. ఈ గుణం మిగిలిన అనేక జంతువులలో లేదు.

(ఇంకావుంది)

పొడైన ఆట

ఆ నాడు ఆదివారం-పగలు పదకొండు గంటలవుతోంది. శీనిగాడికి వాళ్లమ్మ ముందే అన్నం పెట్టేసింది. అన్నం తినేసి, చావడిలో ఆడుకుంటున్నాడు. ప్రతిరోజూ యింతే - అందరితోపాటు పెడితే అన్నం సరిగా తినక అల్లరి చేస్తాడని వాళ్లమ్మ ముందుగా వాడికి అన్నంపెట్టేసి ఆడుకోమని సావిట్లోకి పంపేస్తుంది.

శీనిగాడు సన్నగా ఉంటాడు-గట్టిగా ఊదితే పడిపోయేటట్టు. గుండ్రటి ముఖము. ఆ ముచ్చటైన జుట్టు ఎప్పుడు చూసినా ముందుకు పడి ముఖమంతా కప్పుకుపోయి వుంటుంది. వాళ్లమ్మ ఎన్నిసార్లు దువ్వినా రేపేసుకుంటాడు - అల్లరి కుంక!

ఓ పక్క మూత లేని పాత పౌడరుడబ్బా, తన రబ్బరుజోళ్లు ముందర పెట్టుకు కూర్చున్నాడు. వాళ్ల పెద్దన్నయ్య జోడూ, బ్రష్, నాన్నగారి బల్లమీద సిరాబుడ్డి పట్టుకవచ్చాడు. సిరా కింద గుమ్మరించి, బ్రష్ అందులో ముంచి, ఆ బ్రష్ ఒక చేతితోను-జోడు ఒక చేతితోను పట్టుకొని

"ఓ! ఓ: ఓ!! ఓ యమ్మ! యమ్మ...

నీకు నీకుమా...

"ఓయమ్మ! నీకుమారుడు మా యిండ్లను పెఱుగు మననీడమ్మ పోమెదము...పోమెద..." అని పాడుకుంటూ జోడుకి సిరాపులమటం ప్రారంభించాడు. చేతులనిండా సిరా అయింది.

ఇంతలో వాళ్ల నాన్నగారు అన్నం తిని చేయి కడుక్కొని మీసాలు సవరించుకుంటూ యివతలకువచ్చి "ఏమిటోయ్, శీనాయి?" అన్నారు.

....

శ్రీ టి. ఎల్. నరసింహారావు

....

"లేదు - నాన్నా మరి నేను బెద్దన్నయ్యని! జోళ్లకిరంగేచుకొని ఊ కెప్తోతా-"

వచ్చీరాని ముద్దుమాటలు విని వంటయింట్లో పని చేసుకొంటున్న వాళ్లమ్మ మురిసిపోతూ సావిట్లోకి వచ్చింది. తీరావచ్చి చూడగానే ఆవిడమురిపెమంతా మాయమైపోయింది. పట్టరాని కోపం వచ్చేసింది-

"వెధవపనులు, నువ్వూను-ఛీ" అంటూ పెరట్లోకి రెక్కట్టుకు ఈడ్చుకెళ్లి శీనప్పగాడి సిరా చేతులు కడిగింది.

శీనప్ప కిక్కురుమనలేదు. కళ్లు రెండూ నీళ్లతో నిండిపోయినాయి. గబగబా చావడిలోకి పరుగెత్తుకు వచ్చి, వాళ్లనాన్నను చూచాడు. నాన్నను చూడగానే వాడికి ఏడుపు ఆగలేదు. ఒక్కసారిగా ఏడుపు ఆరంభించి-"అమ్మ-నన్నుకొత్తిందీ-ఇ...ఇ...ఇ" అని వెక్కి వెక్కి ఏడుస్తూ వాళ్ల నాన్నగారితో పిర్యాదీ చెప్పాడు.

"లేదు శీనా! అమ్మను కొడదాంలే, వుండు – రానీ-మరీ, నేను చెప్పిన పద్యాలు అన్నీ వచ్చాయా?" అని వాడి కన్నీళ్లు తువ్వాలుతో తుడిచారు వాళ్ల నాన్నగారు.

ఏడుపు మాట మరిచిపోయి "ఏం పద్యం" అంటూ, పెద్ద కలకండముక్క చేతికిచ్చినంత సంతోషంతో అడిగాడు.

"నువ్వు చెప్పు" అన్నారు వాళ్ల నాన్న.

"ఆ! నువ్వే చెప్పునాన్నా"

"అయితే... 'బాలురకు' ..."

"అప్పుడే నాకొచ్చేసిందినాన్నా అది"

"పాడు మరి-"

"బాలురకు పాలు లేవని బాలెంతలు..." నాన్నా బాలెంతలంటే ఏంటీ?

"అక్కయ్యకు పాపాయి పుట్టిందా?- అప్పుడు అక్కయ్య బాలెంత అన్నమాట."

"అంటే?"

"అంటే - చిన్నిబుల్లి పాపాయి ఎవరికి పుట్టితే వాళ్లమ్మ బాలెంత అన్నమాట."

"ఉ... బాలురకు పాలులేవని బాలెంతలు మొఱలుపెట్ట పక పక నగి యీ బాలకు డాలము సేయుచు'... 'ఆలకు'-అంటే ఆవులకు కదూ నాన్నా?...ఆలకు-తరవాతేంటి నాన్నా...

"క్రే..."

"ఆ! క్రేపు... నువ్వే చెప్పు నాన్నా-"

"క్రేపులను"

"ఉండు-ఉండు నాన్న; నువ్వు చెప్పకు - క్రేపులను విడిచె నంభోజాక్షి"

"గుడ్ ... గుడ్! తరువాత?"

"మరి... ఆ ... అది నాన్నా" అంటూ పరుగెత్తి మూలున్న రబ్బరు బంతి పట్టుకొస్తూ—

"చే...బంతి"

"వచ్చిందా అది? పాకు మరి?"

"ఓ... చేబంతి తప్పిపడెనని ప్రాబల్యముతో డవచ్చి
బబనము వెనుకన్"

"బబనము కాదురా! భవనము వెనుకన్"

"భ...బ...నము వెనుకన్

"ఏమిటి - భవనము వెనుక ఏం జరిగింది?"

"మా బిడ్డ జలకమాడగ"

"ఉ... ఏం చేశాడు చెప్పు, కృష్ణుడు?"

"నీ బిడ్డడు వలువ దెచ్చె నెలతుక తగునే"

"భేష్ ... ఇంకో పద్యం చెప్పనా..."

"ఊఁ ఊఁ"

మా చిన్నతమ్ముడు యీ ఏడాది రెండో క్లాసులోకి వచ్చాడు. వాడికి స్కూల్లో చెప్పిన సైన్సు అర్థంకాక ఒక రోజు నా దగ్గరకు వచ్చి "టెలిగ్రాఫ్ అంటే ఏమిటిరా?" అని అడిగాడు.

"ఎక్కడో బొంబాయిలో వున్న మన మామయ్యతో మనం యిక్కడి నుంచీ మాట్లాడాలంటే టెలిగ్రాఫే సాధనం" అన్నాను.

"అది ఎట్లా పనిచేస్తుంది?"

ఒక్క క్షణం ఆలోచించాను - "ఇక్కడి నుంచీ బొంబాయి ఎంత దూరం వుందో అంత పొడుగున తాచుపాము ఒకటి వున్నదనుకో. మనం యిక్కడ దాని తోకమీద తొక్కగానే అక్కడ బొంబాయిలో అది తలపైకెత్తుతుందన్న మాట!"

"మరి రేడియో ఎలా పని చేస్తుంది?" అని అడిగాడు వాడు. రెండు క్షణాలు ఆలోచించాను - "అదీ యిల్లాగే! కాకపోతే మధ్యలో ఆపాము మాత్రం వుండదు. అంతే వ్యత్యాసం" అన్నాను.

"చెప్పకో 'అరవిందంబుల కంటె...'"

"అర..." ఏంటి నాన్న ఇది?"

"అరవిందంబుల కంటె"

ఇల్లా పద్దెం చెబుతూండగానే చిట్టిగాడు పరుగెత్తుకొచ్చి "శీనప్పా! దారా ఆడుకుందాం" అన్నాడు. చిట్టిగాడు శీనప్పకంటె ఓఏడాది పెద్ద. చిట్టికి ఆరో సంవత్సరం. పుస్తకం ఆయేడే పట్టాడు. కాస్త ఒడ్డూ పొడుగూ ఉంటాడు.

వెంటనే శీనప్ప వాళ్ల నాన్న దగ్గర నుంచి లేచాడు... "మళ్లీ కాసేపు ఆడుకుంటాను నాన్నా" అంటూ బిరబిరా పరుగెత్తాడు చిట్టితో సహా!

ఇంతలో రాజు ఉష చెరో జంతిక పట్టుకొని ఎగురుకుంటూ చక్కా వచ్చారు. రాజు అంటే-ఎదురింటి వాళ్లబ్బాయి; ఉష వాడి చెల్లెలు. వీళ్లు కూడా చిట్టి చదువుకొనే బడిలోనే వాడి తరగతే చదువుకుంటున్నారు.

"ఎక్కడిదిరా రాజు, ఆ జంతిక నాక్కొంచెం పెట్టరా! ఒరే ఒరే-" అన్నాడు చిట్టి. రాజు వాడికి కొంచెం విరిచి యిచ్చాడు.

"నాక్కూడా" అన్నాడు శీనిగాడు.

"ఉషా నువ్వో కొంచెం పెట్టవే-శీనప్పకి" అన్నాడు రాజు.

"కొంచెమే రా నాకుంది" అంటూ రెండే ముక్కలు విరిచి శీనప్పకిచ్చింది ఉష. అందరూ జంతికలు తినటం ముగించాక "ఆడుకుందాం రండిరా" అన్నాడు చిట్టి.

"నేనేమో ప్లీడరుగారిని, రాజూ నువ్వేమో గుమాస్తావిరా.

పాడైన ఆట

వాళ్లిద్దరు కేసులవాళ్లు. రండిరా. ఆడుకొందాం"

అంతా పరిగెత్తారు-ఉష తప్ప. ఉష మెల్లమెల్లగా అడుగు లేసుకుంటూ "నేనూ రా" అంటూ వాళ్లతో చేరింది.

"మీరిక్కడే ఉండండి" అని రాజు పరుగెత్తికెళ్లి చేయి విరిగిన కుర్చీ నొకదానిని వాకిట్లోంచి బరబరా యీడ్చుకొచ్చాడు. అంగులో కూర్చున్నాడు ప్లీడరు గారు-చిట్టి వాళ్లనాన్న కూర్చున్నట్టే కూర్చుని కాళ్లాడిస్తూ చేతిలో పొడుం నేసుకొన్నట్లు వట్టి వేళ్లే ఎడంచేతి అరచేతిలో దులిపి పొడుం పట్టు తీసి పీల్చినట్లు ఎగబీల్చి

"ఆ! ఆ! ఆహా! ఏమోయి గుమాస్తా; యింత ఆలస్యంగా వచ్చావేం?"



మూడుతలల కొబ్బరిచెట్టు
నెల్లూరుజిల్లా కోటవద్దఉంది.
ఫొటో: శ్రీ జి. ప్రసాదరావు, కోట.

"బజారుకెళ్లాను, ఆలీశమైంది-"

"అండి' అనాలిరా నువ్వు"

"ఎందుకూ? అక్కర్లేదురా!"

"అబ్బా అల్లా కాదురా! 'అండి' అనాలి."

"అయితే ఉండు మళ్ళీ అంటాను ... బజారుకండి వెల్లానండీ! ఆలశ్య మైందండీ"

"ఊ! అల్లాగా! అయితే ఆ కేసు వాళ్లొచ్చారా!"

"ఆ! వచ్చారురా"

"అబ్బబ్బ! మళ్లీ చెప్పాలిరా నీకు"

"తెలిసిందిలే- ఆ! వచ్చారండీ!"

"తీసుకురా, వాళ్లని ఇల్లాగ" రాజు వెనక్కెళ్లి శీనప్పని, ఉషనీ తీసుకువచ్చి, అక్కడ నుంచో పెట్టాడు.

"ఇదేంటిరా! మీకేమీ చాత కాదర్రా! 'దండం బాబయ్యా' అనాలి మీరు"

"శీనప్ప, ఉష మీరిద్దరు దండం బెట్టి-దండాలు బాబయ్యా-అనండి" తెలియనివాళ్లకు తెలియ చెప్పాడు రాజు. ఇద్దరూ దండం పెట్టారు. శీనప్ప "దండం బాబయ్యా" అన్నాడు.

"దణ్ణం బాబయ్యా" అన్నది ఉష.

"అయ్యో, ఉషకు సరిగ్గా మాట్లాడ్డం రాదురా చిట్టీ"

"ఒరే నిన్ను కొడతానంతే! నువ్వల్లా మాట్లాడకూడదు - నేను నాన్నని; 'రా' 'గీ' అనకూడదు మీరిద్దరు కేసువాళ్లు తెలిసిందా?"

"అయితే నాకక్కర్లేదు-వెళ్లిపోతానులే-అమ్మతో చెబతానుండు" అన్నాడు శీనప్ప.

"ఉండు-ఉండు! యీ ఆటొద్దర్రా - మాష్టారుఆట ఆడుకుందాం రండి-ఎంచక్కాను."

"ఔనురా!...ఔను! నేను జగన్నాధం మాష్టార్ని-మీరంతా పిల్లలుట."

అయితే "ఉండర్రా మరి" అని శీనప్ప లోపలికి పరిగెత్తుకెళ్లి ఒకచేతితో బోడిపలక పట్టుకొని యింకో చేతితో చింకిచాప యీడ్చుకొచ్చాడు.

"చాపేస్తానురా"


"నాకూ-డా పలక" అంది ఉష.

"పలకలొద్దు - పలకలు లేకుండనే ఆడుకొందాం"

"సరే నేను వీధిలోంచి వస్తానట"



తొమ్మిదితలల తాడి
కోట (నెల్లూరుజిల్లా) వద్ద కొక్కుపాడుకు రెండుమైళ్ళ దూరంలో వుంది.
ఫొటో: శ్రీ జి. ప్రసాదరావు, కోట.



అని వీధి గుమ్మంలోకి వెళ్లిపోయాడు.

వాళ్ల జగన్నాథంమాష్టరు ఎప్పుడూ కారపు కిళ్లీ నములుతూ వచ్చేముందు ఖాండ్రించి-ఉమ్మేసే వాడు.

చిట్టిగాడు కూడా "క్రా-క్రాంతుఃపు" అనుకుంటూ "ఓయీ! శీనప్పా! చాప తేవోయి" అన్నాడు చిట్టి.

"వేత్తా నుండరా చాప... ఆ! కాదు కాదు వేత్తానుండండి" అని చాప పరిచాడు.

"ఆ! రండి" అని బాసెంపట్టు వేసుకు కూర్చుని—

"రాజూ! నువ్వు మధ్యనుండు, శీనప్పా! నువ్వు ఇక్కడ - ఉష ఆపక్కన అల్లా కూర్చోండి" అని అదమాయించాడు.

"ఊ! మాట్లాడకండి."

"సిట్ - అంటే నుంచోండి అంతా. ఆ! ఆ! కాదు! ఉండండి స్టాండు"

(అంతా నుంచుంటారు - ఉష నుంచోదు)

"ఉషా నువ్వుకూడా-

"సిట్"-(అంతాకూర్చుంటారు)

"సిట్, స్టాండు, సిట్" - అని మూడు సార్లంటాడు. వాళ్లు నుంచునేఉంటారు. ఒక్కళ్లూ కూర్చోరు.

"పాఠం చెబతాను వ్రాయండి-అబ్బాయిలూ"

"అబ్బా! మీకు తెలవదు కూర్చోండిరా" - అని విసుగుకొన్నాడు చిట్టి.

అంతా కూర్చున్నారు. పాఠం మొదలు పెట్టాడు.

"పూర్వము ... వ్రాయండి-పూర్వము ధసరదుడు-ధసరదుడు-"

"ధసరదుడు కాదురా దశరధుడు", రాజు తప్పు సవరించబోయాడు.

"నీకు తెలీదురా"-

"పూ...తర్వాత ఏమిటిరా అన్నయ్యా? కాదు కాదు-మాష్టారు?" శీనప్ప అడిగాడు.

"ఉష రాయడం లేదురా మరి" అని రాజు అంటూండగానే-'అసలు జగన్నాథం మాష్టారు' వీధిలోంచి 'చిట్టీ' అనిపిలుస్తూ లోపలికిఅడుగు పెట్టారు. అంతా చాప, పలక వదిలేసి తలో చోటికి పరుగెత్తిపోయారు.

"అ! అ! అన్నయ్యా నేనోడా" అంటూ ఉష కూడా తప్పటడుగులు వేసుకొంటూ వాళ్ళింటికి పరుగెత్తింది.

"ఏమోయి చిట్టీ! ఓచిట్టీ,... శీనప్పా, ఓశీనప్పా" అంటూ 'అసలు జగన్నాథంమేష్టారు' గొంతుచించుకు అరుస్తూ నేవున్నాడు. కానీ ఎవరు పలకరు-ఎవరు రారు.

"ఒరేయి రాజూ?" అని పిలిచాడు మేష్టారు.

ఏడీ- రాజు మాత్రం ఏడీ! ★

సీరియల్

విచిత్ర వ్యక్తి



మూలం:- మార్క్ ట్వైన్

జరిగినకథ:— ఆస్ట్రియాలోని ఈశెల్ డార్ఫ మా స్వగ్రామం. నా యీడు వాళ్ళేఅయిన సెప్పి, నికొలాస అనే మరి ఇద్దరు బాలురతో కలిసి ఎప్పుడూ అడవుల్లో, కొండల్లో తిరిగేవాణ్ణి. ఒక రోజున మేము ఒక కొండమీద మా ఆట స్థలంలో కూర్చుని ఉండగా ఒక కొత్తవ్యక్తి వచ్చాడు. తన పేరు సైతాను అనీ, తను దేవతననీ చెప్పాడు. మాకు చాలా వింతలు చేసి చూపించాడు. అతడు మాతో ఉన్నంతసేపూ మానవజాతిని నానాబూతులు తిట్టాడు. మానవులు తామేదో గొప్పవారమని అనుకుంటారుగాని నిజానికి వారిలో ఉన్న నైచ్యం ఇంకెక్కడా ఉండదని అన్నాడు. మానవుడు తనజీవితానికి బానిస అనీ, తాను మానవునికి స్వాతంత్ర్యం ఇవ్వగలననీ చెప్పాడు. నా స్నేహితుడైన నికొలాస్‌ను జీవితంనుంచి విముక్తుని చేస్తానన్నాడు అంటే అతడు చనిపోయేట్టు చేస్తాడని అర్థం. ఆ నెల 13 వ తేదీ వుదయం 10-5 గంటలకి నికొలాస్ చచ్చిపోతాడని సైతాన్‌మాతో చెప్పాడు. సరిగ్గా ఆరోజు వుదయం నేనూ, సెప్పి, నికొలాస్ యింటికివెళ్లాం. మా ఎదుటే వున్న నికలాస్ సరిగ్గా ఆవేళకి గాలిపటం తెస్తానని మేడమీదినుంచీ క్రిందికి దిగి, అటునుంచి అటు వీధిలోకి వెళ్ళాడు. మాతోపాటు ఆడుకొనే లిజాబ్రాంట్ అనే అమ్మాయి నదిలో పడిపోవటం చూసి, వేరే ఆలోచనలేకుండా తానూ నదిలోకి వురికాడు. ఇద్దరూ చచ్చిపోయారు. లిజాబ్రాంట్ వాళ్ల కుటుంబంతనకేదో అప్పవున్న కారణంచేత వడ్రంగి ఒకడు, ఆ అమ్మాయి శవాన్ని తన వశం చేసుకొని, నాలుగు రోజులపాటు మురగపెట్టి, అంత్యక్రియలు కూడా జరుగనీయకుండా తన దొడ్లో పాతిపెట్టేశాడు. దాంతో లిజాబ్రాంట్ తల్లికి పిచ్చి ఎక్కింది. ఆ గోడు చూడలేక ఆవిడ జీవితాన్ని మార్చివేయమని మేము సైతాన్ని అడిగాం. సరేనని సైతాను ఆవిడ ఆయుర్దాయాన్ని తగ్గించేసి, ఆవిడమీద చర్చి అధికారులకు ఫిర్యాదుచేసే ఆ ఫిషర్ జీవితాన్ని పొడిగించాడు.

సైతాను మాగోల వినిపించుకోలేదు. అతనికి సుఖమంటే ఏమిటో, దుఃఖమంటే ఏమిటో తెలియదు. తెలియదంటే పూర్తిగా తెలియదని కాదు. సూత్రప్రాయంగా తెలుసు. అనుభవరీత్యా తెలియదు. సుఖంగాని దుఃఖంగాని అనుభవించకుండా, సూత్రప్రాయంగా తెలుసుకోవటం అంటే తెలియనితనంలోనే లెక్క. మేము ఎంత బోధపరిచినా అతడు మానవుల సుఖదుఃఖాలను తృణసమానంగానే పరిగణించాడు. ఫిషర్ స్వర్గంపొందినా, నరకం పొందినా తనకొకటే నన్నాడు. అతడు స్వర్గానికి వెళ్ళినంతమాత్రాన స్వర్గానికివచ్చిన లోటేమీ లేదన్నాడు. స్వర్గంలో జనాభా ఇప్పటికే ఎక్కువగా ఉందన్నాడు. అసలు ఫిషర్ నశించినంత మాత్రాన వచ్చేనష్టం లేదనీ, ఇంకా బోలెడుమంది ఫిషర్లు వస్తారనీ అన్నాడు.

మేము ఇలా మాట్లాడుతుండగానే ఫిషర్ ఆ దారిని వస్తున్నాడు. అతన్ని చూసేసరికి మాకు చాలా విచారం కలిగింది. తనకు మరణానంతరం కలగబోయే ఘోరవిపత్తు అతనికి తెలియనే తెలియదు. తెలిస్తే అంత సంతోషంగా చిరునవ్వులు నవ్వుతుంటూ, తను లిజాబ్రాంట్ తల్లికి చేసిన హానికి మురిసిపోతూ ఉండడు. అతడు వెళ్ళిన కొద్దిసేపటికే లిజాబ్రాంట్

★ శ్రీ భండారు రామమోహనరావు ★

తల్లివచ్చింది. ఆమెను రక్షకభటులు బంధించి తీసుకువస్తున్నారు. ఆమెవెనక ఒక పెద్దగుంపు గోలగా అరుచుకుంటూ ఊరేగింపులాగా వస్తోంది. "మంత్రగత్తె", "మతద్రోహి", "దైవద్రోహి", అని జనం తిడుతూ కేకలు వేస్తున్నారు. మరీ కసిగా ఉన్న కొందరు ఆమెను కొట్టడానికి ప్రయత్నిస్తున్నారు. ఆమెను జనం కొడుతుంటే రక్షకభటులు చూసీచూడనట్టు ఊరుకుంటున్నారు. ఈజనంలో చాలమంది ఆమె మంచి రోజుల్లో ఉన్నప్పుడు మిత్రవర్గానికి చెందినవారే.

"సైతాన్! పాపం ఆమెను ఒక్కదాన్నీ చేసి వీళ్లు బాధిస్తున్నారు. వాళ్ళనాపు," అని అరిచాను. వెంటనే జ్ఞాపకం వచ్చింది. సైతాన్ వారి పనులకు అడ్డం వచ్చాడూ అంటే, వారి జీవితాలన్నీ ఆ క్షణంనుంచే మారిపోతాయి.

నేను కోరడం తడవుగా సైతాను జనంకేసి మెల్లిగా ఊదాడు. వెంటనే గ్రామస్థులు పొట్టలు చేత్తో పట్టుకుని "బాబోయ్" అని అరుచుకుంటూ దిక్కుకొక పిట్టగా చెల్లాచెదరై పోయారు. సైతాను అలా ఊదగానే ఆగాలికి వారి ఎముకలు పటపటమని విరిగినట్టయినాయి. దాంతో పారిపోయారు.

ఈ చిన్నపనివల్ల వారి జీవితాలన్నీ మారినట్లేనా అని అడిగాము.

"పూర్తిగా మారిపోయాయి. కొందరికి ఆయువు పెరిగింది; కొందరికి తరిగింది. ఈమార్పువల్ల కొందరు సుఖపడతారు; కొందరు దుఃఖపడతారు. కాని సుఖపడేవాళ్ళు బహు కొద్దిమంది."

ఫిషర్‌కు పట్టినగతి వీరిలో ఎవరికైనా పట్టిందా అని అడుగుదామనుకున్నాము గాని, అది తెలుసుకున్న కొద్దీ మాకు బాధేతప్ప సంతోషం వుండదు; కనుక అడగలేదు. నిజానికి సైతాను మానవులకు హాని చెయ్యాలనే వుద్దేశ్యంలేకపోయినా, అతడు చేసేదంతా హానికరంగానే పరిణమిస్తోంది. అతన్ని ఆట్టే నమ్మకోడం మంచిది కాదనిపించింది. అంతవరకూ, మా ఇద్దరి జీవితాలు కూడా పరిశీలించి అభివృద్ధిచేయటానికి వీలైతే చెయ్యమని అడగాలని ఒకకోరిక మాలో గూఢంగా వుండేది. ఇప్పుడా కోరిక చచ్చిపోయింది.

తరువాత రెండుమూడు రోజులవరకూ మా వూరంతా అట్టుడికిపోయింది. లిజాబ్రాంట్ తల్లి మంత్రగత్తెయేనని యావన్మందికీ గాఢ విశ్వాసం ఏర్పడింది. లేకపోతే ఆ రోజున అలా అంతమంది బాలికలు వున్నట్టుండి విరగవలసిన అవసరంలేదని అంతా అనుకున్నారు. ఆమెను విచారణ చేసేరోజున చర్చి కోర్టునిండా జనం కిటకిటలాడారు. ఆమెను ఎక్కువగా ప్రశ్నించి, పరీక్షించాల్సిన అగత్యం లేకపోయింది. ఏమంటే, ఆమె నోరు విప్పుతూనే చర్చినీ, చక్రవర్తినీ, దేవుణ్ణి బూతులు తిట్టసాగింది. "నీ ప్రాణాలు దక్కవు తెలుసా?" అని కోర్టువారు బెదిరించారు. "నా ప్రాణాలు మీ యిష్టం వచ్చినట్టు వాడుకోవచ్చు. వాటితో నాకు అవసరం తీరిపోయింది," అని ఆమె సమాధాన మిచ్చింది "నేను నరకానికే వెళ్లదలచుకున్నాను. ఈ గ్రామంకంటె నరకం వెయ్యిరెట్లు మెరుగు. నరకంలో సిసలైన పిశాచాలుంటాయి. ఇక్కడ మానవపిశాచాలుమాత్రమే ఉన్నాయి. ఎలాగైనా అవే మెరుగు వీటికంటే." అని వెటకారముగా దెప్పి పొడిచింది. అధికారులు ఆ రోజున గ్రామస్థుల బాలికలు మంత్రం వేసి విరగ్గొట్టినది ఈమెయేనని నిర్ధారణచేస్తూ "నువ్వు మంత్రగత్తెవేనా?" అని ప్రశ్నించారు.

"కాను. నేనే మంత్రగత్తెనయితే దైవభక్తులమని విర్రవీగే మిమ్మల్ని ఇంతసేపు బతకనిస్తానా? నన్నెందుకు వేధిస్తారు? మీరువేసేశిక్ష ఏదో త్వరగా వెయ్యండి. (' మొహాలు చూస్తూ కూచోటం అసహ్యంగా వుంది."

ఆమె దోషిఅని తీర్పుచెప్పారు. మతం నుండి వెలివేశారు. స్వర్గానికి పోయే అర్హత తీసివేశారు. తరవాత ఆమెకు ముతకబట్టలుకట్టి సివిల్ కోర్టుకు అప్పగించారు. రక్షకభటులు ఆమెను గ్రామమధ్యంలో సిద్ధంగావున్న చితివద్దకు తీసుకుపోయారు. చితి మధ్య వున్న స్తంభానికి ఆమెను కట్టివేశారు. తరువాత నిప్పు అంటించారు. అప్పటివరకు కఠిన దృక్కులతో వీక్షిస్తున్న ఆమె కొంచెం మెత్తబడింది. చుట్టూ మూగి వున్న గ్రామస్థుల గుంపును పరికిస్తూ, మృదుల స్వరముతో ఇలాగంది:

"సోదరులారా! మీకు నేను కొత్తకాదు. మీరు నేనూ మన చిన్నతనంలో కలిసిమెలిసి అమా

★ విచిత్రవ్యక్తి ★

యకంగా ఆడుకున్న ఆటలు నాకింకా జ్ఞాపకం ఉన్నాయి. అందుచేత మిమ్మల్ని నేను క్షమిస్తున్నాను."

తరవాత మేము వెళ్ళిపోయాము. ఆమె చితిమీద దగ్ధంకావటం మేము చూడలేదు. ఆమె మరణవేదనతో అరచిన అరుపులు మాత్రం మా శ్రవణేంద్రియాలను బద్దలుచేశాయి. కొంతసేపటికి అరుపులు ఆగిపోయాయి. ఆమె చనిపోయిందని, స్వర్గానికి పయనమై వుంటుందని అనుకున్నాము. ఆమెను చర్చి అధికారులు వెలివేసినా స్వర్గానికే వెడుతుందని సైతాను చెప్పాడుగా. అందుచేత ఆమె చనిపోయినందుకు మేము విచారించలేదు సరిగదా, చనిపోవటానికి మేమే కారకులమైనందుకు సంతోషించాము కూడా.

ఈ సంఘటన జరిగిన తరువాత ఒకరోజున సైతాను తిరిగి కనిపించాడు. అతనికోసం మేము రోజూ కనిపెట్టుకుని కూర్చునేవాళ్ళం. అతనివద్ద వున్నంతసేపూ ఎంతో హాయిగా గడిచిపోయేది. మేము మొదటిసారి అతన్ని కలిసిన చోటనే కనిపించాడు. మా కింకా కుర్రతనం వదలలేదు. ఏదైనా వింతలుచేసి చూపించమన్నాము.

"మంచిది. మీ మానవజాతి ఎలా అభివృద్ధి పొందిందో, మీరు నాగరికత అని పిలిచే పదార్థం ఎలాంటిదో చూపించమంటారా ?"

"ఓ. చూపించు," అన్నాము.

సైతాను క్షణంలో ఆ ప్రదేశాన్ని ఈడెన్ వనంగా * మార్చాడు. ఆ వనంలో ఒకచోట ఎబెల్ దేవుణ్ణి ప్రార్థిస్తూవున్నాడు. కెయిన్ గద ధరించి అక్కడికి వచ్చాడు. ఎబెల్‌ను చూసి మా కర్థంకాని ఏదో భాషలో మాట్లాడాడు. తరవాత కెయిన్ మహాకోపముతో గద ఝుళిపించాడు. ఆ తరవాత ఏం జరుగుతుందో మాకు తెలుసు. అందుచేత మొహాలు తిప్పేసుకున్నాము. కాని ఏదో దెబ్బలాట, అరుపులు, మూలుగు వినిపించాయి. తిరిగి చూసేసరికి ఎబెల్ రక్తపు మడుగులో పొర్లాడుతూ చనిపోతూండటం కనిపించింది. కెయిన్ పక్కనే నుంచుని తీవ్రద్వేషంతో చూస్తున్నాడు.

ఈ దృశ్యం మారిపోయింది. ఏవేవో యుద్ధాలు, హత్యలు, హింసాకాండలు కనిపించాయి. తరువాత ప్రపంచ ప్రళయం వచ్చింది. మళ్ళీ సృష్టి జరిగింది. హీబ్రూ యుద్ధాలు, ఈజిప్షన్ యుద్ధాలు, గ్రీకు యుద్ధాలు, రోమన్ యుద్ధాలు వరసగా కనిపించాయి. ఈ యుద్ధాలలో రక్తం వరదలు వరదలైపారి ఆ ప్రదేశమంతా మునిగిపోయింది. సీజర్ కనిపించాడు. అతడు బ్రిటన్‌పై దండెత్తటం కనిపించింది. సైతాను ఇలాగన్నాడు: "బ్రిటన్ దేశీయులు సీజరుకు ఏమీ అపకారము చెయ్యలేదు. అయితే వారిపై సీజరు ఎందుకు దండెత్తాడు? వారి దేశం జయించాలని, ఆ అనాగరికులను చంపి వారి అనాథ భార్యలమీద, శిశువుల మీద రోమన్ నాగరికతను రుద్దాలని—

తరువాత క్రైస్తవమతజననం చూశాం. ఆ పిమ్మట కొన్ని శతాబ్దాల యూరప్ చరిత్ర చకచక మా కళ్ళఎదుట కనిపిస్తూపోయింది. క్రైస్తవమతమూ, నాగరికతా, ఈ రెండు చెట్టా పట్టా వేసుకుని యూరప్ అంతటా విహారం చేశాయి. ఆ రెండూ అడుగుపెట్టిన చోటల్లా క్షామాలు, యుద్ధాలు, హత్యలు, శ్మశానాలూ సైతాను అన్నట్లు "తదితర మానవాభ్యుదయ కార్యక్రమాలూ" విలయతాండవం చేశాయి.

ఎంతసేపుచూసినా యుద్ధాలే. యూరప్‌లోనూ, ప్రపంచమంతటా ప్రతిచోటా, ప్రతివేటా యుద్ధాలు, యుద్ధాలు, ఎడతెగని యుద్ధాలు. సైతాను అన్నట్టు ఈ యుద్ధాలకు ఒకొక్కసారి రాజుల్లో రాజులకు వచ్చే వ్యక్తిగత వైరాలూ, మరొక్కసారి బలహీన దేశాలను అనుభవించాలనే దురాశా కారణం. ధర్మసంస్థాపనార్థం జరిగిన యుద్ధం అంటూ ఇంతవరకూ చరిత్రలో లేనేలేదని సైతాను అన్నాడు.

"సరే. ఇంతవరకూ మీ నరజాతి గతంలో సాధించిన మహత్తర అభ్యుదయంయొక్క చరిత్ర చూశారు. ఇక భవిష్యత్తులో సాధించే అభ్యుదయం ఎలా వుంటుందో చూపిస్తాను."

మానవుని భవిష్యచ్చరిత్ర మరీ భయంక

రంగా వుంది. ఎక్కడా కని విని ఎరగని మారణాయుధాలు చూశాం. ప్రళయంతో సమానమైన యుద్ధాలు చూశాం. సైతాను తిరిగి ఉపన్యాసం ప్రారంభించాడు :

"చూశారా? మీ మానవజాతి ఎప్పటికప్పుడు అభ్యుదయం సాధిస్తూనే వుంది. కెయిన్ గదతో హత్యచేశాడు. యూదులు కత్తులతో, బల్లెములతో హత్యలుచేశారు. గ్రీకులు, రోమన్లు కవచాలు, శిరస్త్రాణాలు ధరించి యుద్ధాలుచేశారు. వారు యుద్ధాలను కళగా పెంపొందించారు కూడాను. క్రైస్తవులు వచ్చి తుపాకులు కనిపెట్టారు. ఇంకా కొన్ని శతాబ్దాలు జరిగితే, అత్యంత భయంకరమైన, మారణాయుధాలు, వేలకొలది జనులను తృటిలో పరిమార్చగల దారుణాయుధాలు కనిపెట్టబడతాయి."

అని సైతాను మానవజాతిని హేళనచేస్తూ నవ్వసాగాడు. ఆ నవ్వు మాకు ఎంతైనా అవమానకరంగా తోచింది. కాని అతడు దేవత. మానవుల మానావమానాలతో అతనికి నిమిత్తంలేదు.

నవ్వటం పూర్తయ్యాక సైతాను తిరిగి మొదలెట్టాడు: "చాలా బావుందికదూ మీ అభ్యుదయం? అయిదారువేల ఏళ్ళలో అయిదారు నాగరికతలు తలెత్తి, ఒక వెలుగు వెలిగి ఆరిపోయాయి. వాటిని పరిశీలించితే ఒక విషయం స్పష్టమవుతుంది. ఒక నాగరికత కంటె మరొక నాగరికత మారణాయుధాల ఉత్పత్తిలో అభివృద్ధి చూపించింది. తోడి మానవుణ్ణి చంపటమే మానవుడి ఏకైకాశయం. ఈ ఆశయసిద్ధికోసం మీ జాతి తన కున్న తెలివితేటలన్నీ మారణాయుధాలు తయారుచెయ్యటంలో వినియోగించింది. ఒకసారికంటే మరొకసారి శక్తివంతమైన, అపూర్వమైన ఆయుధాలు తయారుచేసింది. అయితే క్రైస్తవ నాగరకత పూర్వ నాగరికతలన్నింటికంటే ఈ విషయంలో గొప్పదనిపించుకుంది. మీ మతస్థులు ఇందుకు నిస్సందేహంగా గర్వపడచ్చు. ఇంకా రెండు మూడు శతాబ్దాలు పోతే ప్రపంచంలో కల్లా నిపుణులైన హంతకులు క్రైస్తవులే నన్న విషయం నగ్నసత్యమై పూరుకుంటుంది. అప్పుడు క్రైస్తవులు కాని మిగతా ప్రపంచజనులు క్రైస్తవుల వద్దకు పోయి పాఠాలు నేర్చుకుంటారు. మత సంబంధమైన పాఠాలు కాదు; మారణాయుధాల ఉత్పత్తిని గూర్చి పాఠాలు నేర్చుకుంటారు. అరబ్బులు, చైనీయులు మీవద్ద కొనుక్కున్న ఆయుధాలతో మీ మిషనరీలనే చంపుతారు."

మళ్ళీ కొంతసేపు వివిధ దేశాలను, యుద్ధదృశ్యాలను, ప్రజల దుర్భరయాతనలను సైతాను ప్రదర్శించాడు. ఫిరంగుల మోతలతో, చ..పోయే సైనికుల అరుపులతో మా చెవులు గళ్లుపడిపోయాయి.

"ఇదంతా ఏమిటి? ఎందుకు? ఈ యుద్ధాలవల్ల మీ జాతికి ఒరిగే లాభమేమిటి? ఇన్నివేల సంవత్సరాలు హత్యలుచేసి మీరు ఏమి సాధించారు? ఎవరూ చెప్పలేరు. ఈ హత్యలవల్ల మీకు కాదు లాభించేది. మిమ్మల్ని పరిపాలించే రాజులకు, సార్వభౌములకు. ఆ రాజులకి, సార్వభౌములకి ప్రజలంటే ప్రేమనుకున్నారా? ఊహు; ద్వేషం. మీరు ముట్టుకుంటే మైల

★ విచిత్ర వ్యక్తి ★

వద్దామని భావిస్తారు వారు. ఎవరికి సుఖం చేకూర్చటం కోసం మీరు రాత్రింబగళ్ళు చెమటోడ్చి పనిచేస్తారో, ఎవరికోసం మీరు యుద్ధాలుచేస్తారో, యుద్ధాల్లో ప్రాణాలుత్యాగంచేస్తారో, ఎవరు మీరుపెట్టిన భిక్షతిని మిమ్మల్ని భిక్షుకులుగా పరిగణిస్తారో, ఎవరు మిమ్మల్ని నిరంతరం అణగదొక్కుతూ, అవమానిస్తూ, హింసిస్తూ మళ్ళీ మీచేత స్తోత్రాలు చేయించుకుంటారో-ఆ రాజులకి చక్రవర్తులకీ మీ రంటే గౌరవాభిమానాలుఉన్నాయను కుంటారా? ఊహు. మీరు వారిదృష్టిలో గడ్డిపోచలకంటే చులకన. మొట్టమొదటిమానవుడు కపటబుద్ధిగలవాడు; పిరికిపంద. ఈగుణాలే అతని సంతతివారికి సంక్రమించాయి. ఈ గుణాల పునాదిరాళ్ళమీదనే మానవ నాగరికతాసౌధం నిర్మించబడింది. మానవ నాగరికతకూ జై! కపటబుద్ధికీ, పిరికితనానికీ జై! ఈ గుణాలు శాశ్వతంగా ఉండాలని కోరుతూ మధువుసేవిద్దాం—" అంటూ సైతాను మా మొహాలకేసి చూశాడు. మానవులను అంత హేయంగా తిడుతున్నందుకు మా ముఖాలు లజ్జావమానాలతో ఎర్రబడినై. మేము అపనిందూషణకు బాధపడుతున్నామని గ్రహించి అతడు స్వరంమార్చి అన్నాడు: "వద్దులే. నాగరికత ఎల్లాపోతే మనకేం? పరస్పర ఆయురారోగ్యాలు కోరుతూ మధువు తాగుదాం. ఇప్పుడు మీ చేతుల్లోవున్న మధువు ఆకాశంలోంచి వచ్చినా భూలోకానికి చెందిన మధువే. అది ఇందాకటి కోరికకు మాత్రమే తగినది. అందుచేత ఈ పాత్రలు పారవేద్దాం. మీ ఆయురారోగ్యాలకోసం దేవలోకంలోని మధువు తెప్పిస్తాను. ఏ మానవుడూ తాగని కొత్తరకం మధువు తాగుదురు గాని."

మేము చేతులు జాచాము. దూరంనుంచి ఆకాశంలో వొయ్యారంగా గిరగిర తిరుగుతూ మూడు మధుపాత్రలు మా చేతుల్లోకి వచ్చివాలాయి. ఆ పాత్రలు అతిలోకసుందరంగా వున్నాయి. వాటిని దేంతో చేశారో తెలియలేదు. ఆ పదార్థం ఏమిటో గాని మే మెన్నడూ చూసిందికాదు. మామూలు పాత్రలు గట్టిగా, నిశ్చలంగా ఉంటాయి. ఈ కొత్త పాత్రలు నీళ్ళలాగ ప్రవహిస్తున్నట్టు కనిపించాయి. ఆ కదిలేది పాత్రలో కాదో తెలియదు గాని ఆ పాత్రల రంగులుమాత్రం క్షణక్షణానికీ ప్రవహిస్తున్నట్టు కనిపించాయి. పాత్రల రంగులు రకరకాలుగా, చిక్కగా తళతళ మెరుస్తున్నాయి. ఒకచోట నిలకడగా ఉండకుండా ఒక రంగులోకి ఇంకొక రంగు ప్రవహిస్తూ, చిన్నచిన్న అలలుగా లేస్తూ, ఒకదానొకటి ఢీకొని చిన్నచిన్న శబ్దాలతో విరిగిపడుతూ, ఎంతసేపు చూసినా తనివితీరని తన్మయత్వం కలిగించాయి. మధువు రుచి చూశాము. ఎంత అదృష్టం వుంటేనో ఆ మధువు తాగగలిగేది. నిస్సందేహంగా అది దేవతలు తాగే అమృతమే. తాగుతున్నంతసేపూ మాలోంచి స్వర్గమే ప్రవహిస్తున్నట్టు తోచింది. సెప్పీ కళ్ళు దివ్యానుభవంతో మెరిశాయి.

"మేముకూడా స్వర్గానికెప్పుడో వెడతాం కదూ?" అన్నాడు.

అని సైతానుకేసి ఓరగాచూశాడు. "అవును వెడతారు," అని సైతాను అంటాడేమోనని ఆశించాడు. కాని సైతాను వినిపించుకోనట్టు ఇంకేదో ఆలోచిస్తున్నాడు. అతడు సెప్పీ అన్నది వినే వుంటాడు. వినికూడా మాట్లాడకపోవడంతో మేము బేజారెత్తిపోయాము. సెప్పీ ఇంకా ఏదో అనబోతున్నవాడల్లా బిక్కమొహంవేసి చటుక్కున ఆగిపోయాడు. అయితే మాకు స్వర్గప్రాప్తి లేదేమోనన్న భావం ఇద్దరికి కలిగి చెప్పరాని భయం కలిగింది.

ఇంతలో మా చేతుల్లోని మధుపాత్రలు పాటంతట అవే గిరగిర తిరుగుతూ పైకెగిరిపోసాగాయి. కొంతదూరంపోయి మాయమయ్యాయి. అవి ఎందుకు వెళ్ళిపోయాయి? అవి అలా వెళ్ళిపోవటం దుశ్శకునం అనిపించింది. మళ్ళీ నా పాత్ర నాకూ, సెప్పీ పాత్ర సెప్పీకి ఎప్పుడైనా కనిపిస్తాయా?

(ఇంకావుంది)

"ఇద్దరు యజమానులకు సేవ చేయవలసి వస్తే దాని అంత కష్టం అదే కానీ, మరొకటి లేదురా బ్రదర్!"

"అవును. ఇద్దరు పెళ్లాల మొగుడుగా మన మిత్రుడు పడుతున్నపాట్లు చూస్తూనే వున్నాంగా!"

గాలిలో దీపం

(22-వ పేజీ తరువాయి)

పద్మనాభయ్యగారి మాటంటే గోపయ్యకు సుగ్రీవాజ్ఞ. వారి ఇంట్లో యే మంచిచెడ్డ వచ్చినా పురుడు మొదలుకుని, పెళ్లి వరకూ, యితడు వెళ్లి చాకిరీ చెయ్యవలసిందే. ఒకసారి యేమయిందంటే, అప్పుళ్లో దొంగల హడావిడి జాస్తీగా వున్నది. పద్మనాభయ్యగారు గోపయ్యను వారి ఇంట్లో పడుకోబెట్టుకున్నారు. గోపయ్యది ఎండకు ఎండి, వానకు తడిసి బిగిసినశరీరం. కర్రపుచ్చుకుంటే పదిమందికి జవాబు చెప్పగలడు. ఆ సందర్భంలో దొంగలకూ అతనికీ జరిగిన ఘర్షణలో గోపయ్య కుడి భుజంమీద బలమైన గాయం తగిలింది. అది మానేటప్పటికి నెలరోజులు పట్టింది. యిప్పటికీ భుజంమీద ఆమచ్చ కనిపిస్తూనే వుంటుంది.

గోపయ్య నౌకరు తెచ్చిన వర్తమానం వినగానే ఇంటికి పంచకప్పుకుని కట్టి వుంచిన వంపుడు కర్రలను తీసి సవారి బండి కట్టి తోలుకెళ్ళాడు. తిరిగి రెండు రోజులకు గాని యింటికి గాలేదు. వచ్చినతర్వాత తన పనులు చూసుకున్నాడు.

4

మూడు మాసాలు గడిచినవి. అది వైశాఖ మాసం. ఏరోపౌర్ణమి దాపులోకి వస్తూవుంది. దేశానికి రైతు, వచ్చే సాలు కొత్త పంటను అందివ్వడానికి పొలం పనులు ప్రారంభించే రోజులవి. కడుపులో చల్ల కదలకుండా నీడపట్టున కూర్చునే సుకుమారులందరికీ ఆహారం సమకూర్చడానికి కర్షకుడు నడుంకట్టే రోజులవి.

గోపయ్య ఆ యేడు పొలాన్ని బాగా బలపర్చదలుచుకున్నాడు. అధికోత్పత్తి చేసి కొందరు రైతులు గవర్నమెంటువారి వల్ల బహుమతులు పొందిన విషయం, ఆనాడు పత్రికలో వార్త విన్నప్పటినించీ గోపయ్య మనస్సు అదనుకోసం కోడెదూడలా గంతులు వేస్తున్నది. యెక్కువ పండించి తానుమాత్రం యెందుకు బహుమతి పొందకూడదు? తానేం అసమర్థుడా? వ్యవసాయంలో మదుపులన్నీ తనకు తెలుసునాయె. ఒకవేళ బహుమతి రాకపోయినా తనకు వచ్చే నష్టమేముంది? చేసిన కష్టం వారా, పెట్టిన బలంవారా పొలం యెట్లయినా యెక్కువ పండితీరుతుంది గదా. ఆ గింజలు అమ్మి, తెచ్చిన బాకీ తీర్చుకోవచ్చు. యిట్లా ఆలోచించుకుని, గోపయ్య కోమటి గురవయ్యదగ్గర పంటకళ్ళాల్లో యిచ్చేటట్టు మాట్లాడుకుని, వంద రూపాయలు అప్పు తెచ్చి, తన దొడ్లో యెరువుగాక, ఇంకా యితరచోట్ల నైమట్టి కొన్నాడు. ఏరోపౌర్ణమి లోపుగానే పొలం పనులన్నీ పూర్తి కావాలి గనక మంచిరోజు చూసి నాలుగైదు రోజుల్లో పొలానికి నైమట్టి తోలడం ప్రారంభించాలనుకున్నాడు.

బర్రెపడ్డకు వాతం చెయ్యగా వుప్పరమంత్రాలును పిలుచుకువచ్చి కాయం పెట్టించి, ఆ సాయంత్రం బ్రాహ్మడి యింటికి వెళ్ళి పొలంలో మట్టి తోలడానికి మంచిరోజెప్పుడో అడగ్గా రేపే మంచిరోజని చెప్పాడు. గోపయ్య అడిగి యింటికి వచ్చేటప్పటికి చీకటిపడ్డది. తాను వేకువఝామునే పొలంలోకి బండి కట్టాలి. అతడు ఆదరా, బాదరా దీపంబుడ్డి పట్టుకెళ్ళి ఇంటి యెదురుగా చెట్టుక్రింద విడిచిన బండికి గందెన పెడుతున్నాడు. అతను గందెన పెడుతున్నాడన్నమాటేగాని అతని కళ్లకు పండి ఒరిగిపోయిన వరిచేలూ, కళ్ళంలో కళ్ళుతిరిగే ధాన్యం రాసులూ కనిపిస్తున్నవి. ఒకవైపున గందెన పెట్టడం కాగా, రెండోవైపు చక్రం వూడదీసి ఆముదంలో ముంచిన నారతడపలు యిరుసుకు చుడుతున్నాడు. చెట్టుమీద తీతువపిట్ట కూస్తున్నది.

ఇంతలో పద్మనాభయ్యగారి నౌకరు వచ్చాడు. గోపయ్య అతణ్ణిచూసి ఖంగారుపడ్డాడు. వేకువఝామునే పొలం వెళ్ళవలసిన బండిని కొంపతీసి యే చుట్టాల యింటికైనా కట్టమని కబురురాలేదు కదా; అనుకుంటూ "యేం సీతయ్యా! పనిమీద వొచ్చావు?" అని అడిగాడు.

గాలికి బుడ్డిదీపం పెద్దదైంది. "అయ్యగారు నిన్ను పొలంలో మట్టి తోలద్దన్నాడు." అన్నాడు సీతయ్య.

"ఎందుకని?" అని అడిగాడు నిశ్చేష్టుడై గోపయ్య.

"అయ్యగారు యిక నిన్ను పొలం సెయ్యవొద్దని చెప్పిరమ్మన్నారు." అన్నాడు సీతయ్య.

ఆ మాటలు వినేసరికి గోపయ్యకు తల తిరిగి బ్రహ్మాండం తలకిందైనట్లయింది. శిలాప్రతిమలా నిలబడిపొయ్యాడు. ★



మాస్కో, బోల్షాయ్ థియేటర్ 175 వ వార్షికోత్సవ సందర్భంగా ప్రదర్శించబడిన
'ఇస్పేటురాణి'లో నటి నటాలియా పాశ్కోవా. (ఫోటో: ఐ.స. వార్తా సంస్థ)

సినిమా పరిశ్రమ: కొన్ని విశేషాలు



మాస్కో బోల్షాయ్ థియేటర్ 175 వ వార్షికోత్సవ నాటక ప్రదర్శనాలలో పాల్గొన్న నటుడు ఎలెక్సీ క్సీవచెన్కో: స్టాలిన్ బహుమతి పొందిన కళావేత్త

—ఫోటో టాస్ వార్తా సంస్థ

చిత్ర నిర్మాణంలో ప్రస్తుతం అమెరికాదే అగ్రస్థానం. ఏడాదికి 400 పైగా కథా చిత్రాలు తయారవుతాయి. ఇండియా రెండో స్థానం (ఏటా 250 చిత్రాలు), జపాను మూడో స్థానం (ఏటా 120 చిత్రాలు) ఆక్రమిస్తాయి. ఫ్రాన్సు, 106, మెక్సికో 84, బ్రిటన్ 71, జర్మనీ 58, ఇటలీ 54, చైనా 50, సోవియెట్ యూనియన్ 20 చిత్రాలు ఏటా తయారు చేస్తాయి.

*　　*　　*

రెండో ప్రపంచయుద్ధం ప్రారంభం కాకముందు చిత్రనిర్మాణంలో జపానుదే అగ్రస్థానం. అమెరికాది రెండో స్థానం, ఇండియాది మూడో స్థానం ప్రపంచంలో అప్పుడు తయారయ్యే మొత్తం చిత్రాల్లో జపాను నూటికి 27, అమెరికా 22, ఇండియా 9, జర్మనీ 7 వంతుల చిత్రాల చొప్పున తయారుచేసేవి. 1938 లో మొత్తం 2100 చిత్రాలు తయారైతే అందులో 750 జపానులోను, 510 అమెరికాలోను తయారయ్యాయి.

*　　*　　*

సోవియెట్ యూనియన్‌లో 50 వేల సినిమా మందిరా లున్నాయని రష్యా వెళ్లి వచ్చిన డైరెక్టరు కె సుబ్రహ్మణ్యంగారు చెప్పారు. అమెరికాలో 19 వేలు, ఫ్రాన్సులో 7500, ఇటలీలో 7300 బ్రిటన్‌లో 5100, జర్మనీలో 3700, ఇండియాలో 3000, జపానులో 3100 సినిమా మందిరా లున్నాయి.

ప్రపంచం మొత్తంమీద ప్రతి 44 గురు మనుష్యులకూ సగటున ఒక సినిమాసీటు చొప్పున ఉన్నది. అమెరికాలో ప్రతి పదిమందికీ, బ్రిటన్‌లో ప్రతి పన్నెండు మందికీ, ఇటలీలో ప్రతి పదమ్ముగ్గురికీ, ఫ్రాన్సులో ప్రతి 17 గురికీ, ఆస్ట్రేలియాలో ప్రతి 7 గురికీ ఒక సీటుచొప్పున ఉన్నది ఇండియాలో ప్రతి వెయ్యిమందికి 4 సీట్లు చొప్పున ఉన్నవి

*　　*　　*

ఇండియాలో ఏటా సినిమాలు చూసే వారి సంఖ్య 60 కోట్లు.

*　　*　　*

మద్రాసు రాష్ట్రంలోని ఆంధ్రజిల్లాలలో 200 దాకా పర్మనెంటు సినిమా మందిరాలు, మరొక 200 పైగా టూరింగ్ మందిరాలు ఉన్నాయి తమిళజిల్లాలలో 230 పర్మనెంట్ మందిరాలు, మరొక 300 దాకా టూరింగ్ మందిరాలు ఉన్నాయి.

*　　*　　*

ఇండియాలో 60 పైగా స్టూడియోలు, వీటిలో 140 ఫ్లోర్లు ఉన్నాయి. 37 లాబొరేటరీలు ఉన్నాయి. 600 పైగా నిర్మాతలు, వెయ్యి పైగా డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారు.


బొంబాయిలో 22, పూనాలో 3, కొల్హాపూరులో 2, కలకత్తాలో 15, మద్రాసులో 15, కోయంబత్తూరులో 2, మధుర, అలెప్పీ, తిరువేంద్రం, మైసూరు, హైదరాబాదుల్లో ఒక్కొక్కటి స్టూడియోలున్నాయి

*　　*　　*

మన సినిమా పరిశ్రమ వివిధ శాఖల్లో



పృథ్వీ థియేటర్స్ వారి "ఆహుతి" హిందీ నాటకంలో ఒక దృశ్యం



వినోదా "దేవదాసు"లో నాగేశ్వరరావుకు మేకప్ చేస్తున్న మంగయ్య

సినిమా పరిశ్రమ: కొన్ని విశేషాలు

70 వేలమంది పైగా పని చేస్తున్నారు

ఇండియాలో సినిమా పరిశ్రమలో 50 కోట్ల రూపాయలపైగా పెట్టుబడి ధనం ఉన్నది. ఏటా వచ్చే ఆదాయం 20 కోట్ల రూపాయలు. ఇందులో వినోదం పన్ను మొదలైన రకరకాల పన్నుల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూటికి 60 వంతులు తీసుకుంటున్నాయి.

* * *

ఇండియాలో మొదటగా చూపబడిన సినిమా చిత్రం "లైఫ్ ఆఫ్ క్రైస్ట్" అనే 2 రీళ్ల ఇంగ్లీషు చిత్రం ఇది 1904 లో బొంబాయిలో ప్రదర్శించబడింది

మొదటగా ఇండియాలో తయారైన చిత్రం "రాజా హరిశ్చంద్ర" 1912 లో నిర్మాత డి. జి. ఫాల్కే దీన్ని విడుదల చేశారు.

* * *

బెంగాల్‌లో 1917 లో "నలదమయంతి" అనే మొదటిచిత్రం తయారైంది. మద్రాసులో కూడా అదే సంవత్సరం "కీచక వధ" అనే మొదటి చిత్రం తయారైంది.

1913 నుండి 1931 వరకూ ఇండియాలో వెయ్యిపైగా సైలెంటు చిత్రాలు తయారయ్యాయి. అప్పటికి దేశంలో 400 మాత్రమే సినిమా మందిరాలుండేవి.

*　　*　　*



పృథ్వీ నాట్యమండలివారి "గద్దార్" నాటకంలో డాక్టర్ అష్రాఫ్ పాత్రధారి పృథ్వీరాజ్


ఇండియాలో తయారైన మొదటి టాకీ చిత్రం "ఆలం ఆరా." 1931 లో ఎ. ఎమ్. ఇరానీ దీన్ని నిర్మించాడు. ఇందులో జుబేదా, మాస్టర్ విఠల్ నటించారు.

*　　*　　*

ప్రపంచంలోకల్లా మొదటిసారిగా టాకీ కథా చిత్రం వార్నర్ బ్రదర్సువారు 1923 లో నిర్మించారు. దాని పేరు "జాజ్

(50-వ పేజీ చూడండి)

పృథ్వీ థియేటర్స్ వారి "దీవార్" (హిందీ)నాటకంలో ఒక దృశ్యం
ఈ బృందం వాణీ మహల్ (త్యాగరాయ నగరం)లో అయిదురోజులు నాటకాలు ప్రదర్శిస్తున్నారు.



ప్రశ్నలు-సమాధానాలు

ఎకెట రమణారావు —
కర్నూలు.

విజ్ఞానాన్ని వికాసాన్ని కలిగించే మంచి తెలుగు గ్రంథ మేది?

—“భారతి”, ఆంధ్ర వారపత్రిక శ్రద్ధగా నిత్యవిధిగా చదవండి. బమ్మెర పోతన్నగారు వ్రాసిన ఆంధ్ర మహాభాగవతం బాగా భావగతం చేసికోండి. దానిని బాగా చదివి అవగాహన చేసికొన్న తర్వాతకూడా మీకు విజ్ఞానం, వికాసం కలుగనియెడల, ఆ విషయం తెలియజేస్తూ, తిరిగి యీ ప్రశ్న మీరు వేయవచ్చు.

* * *

శ్రీ వల్లభజోస్యుల వెంకటరమణమూర్తి
—లక్ష్మీపురం (విశాఖపట్టణం జిల్లా)

అయిర్లండులో మాక్స్వనీ అనే ఆయన ఉపవాసముచేసి చనిపోయె నని ఆంధ్ర కేసరి ప్రకాశంగారు బహిరంగ సభలో తెలియజేశారు. ఏ పరిస్థితులలో టెరెన్సు మాక్స్వనీ ఎందుకు త్యాగము చేయవలసి వచ్చిందో తెలియజేస్తారా?

—అయిర్లాండు దేశమునకు ఇంగ్లీషు వారు స్వపరిపాలనా స్వాతంత్ర్యం యివ్వక అనేక మిత్రభేద తంత్రములను అయిర్లండులో సాగించారు. అయిర్లాండులో మాక్స్వనీ మహాశయుడు ప్రజా స్వాతంత్ర్యముకొరకై పోరాడెను. ఆయనను ఆంగ్లప్రభుత్వము బాధలు పెట్టెను. ఆయన అహింసా పద్ధతులయందును సత్యాగ్రహమునందును నమ్మకము కలవాడు. అందువల్ల నిరాహార దీక్ష నవలంబించి దేశ స్వాతంత్ర్యమునకై ప్రాణ మర్పించెను.

* * *

శ్రీ అ. శే. నాగేశ్వరరావు—తోట్ల
వల్లూరు.

నా సందేహము - అగ్నిసాక్షిగా పెండ్లి చేసుకొన్న భార్యను విడిచిపెట్టకూడదని పెద్దలు అంటారుకదా! ఒక సినిమాలో అగ్నిసాక్షిగా పెండ్లిచేసుకొన్న భార్యను ఇంకొక సినిమాలో మరొకరు పెండ్లి చేసికొందురు ఏల?

—అలా పెళ్ళిళ్లు ఆడే ఆ సినిమా దంపతులకు, ఆ మనుషులు, వారు మనుషులకు, సాక్షీభూతంగా నిలిచే సినిమా అగ్నిహోత్రుని కీ లేని బాదరబందీ తమరి కెందుకు, మహాశయా!

శ్రీ మునస్వామి చారి—ఏలూరు.

“మదరాసు” లేని ఆంధ్రరాష్ట్రము సాంబారులేని యిడ్లీ వంటిది కాదా?

—ఒకవేళ “మదరాసు” లేని తమిళరాష్ట్రమే సాంబారులేని యిడ్లీ వంటిదేమో యోచించండి. ఆంధ్రరాష్ట్రం (మీ నోటికి రుచిస్తే) లడ్డూ వంటిది. లేదా, మీ జిహ్వకు యింపైతే పకోడీ వంటిది. కారము గాని, తీపి గాని లేని చప్పిడి ఇడ్లీ మాత్రము కాదు. ఆంధ్రరాష్ట్రం స్వయం సమగ్రమైనది. సాంబారును ఆశ్రయించేది కాదు.

* * *

శ్రీ చిల్లర రామమోహన్—తెనాలి.

పాశ్చాత్య దేశాల్లో వలె మన దేశంలో గూడా కార్టూను చిత్రాలు, చరిత్రాత్మక చిత్రాలు ఎందుకు నిర్మించరాదు?

—మన దేశంలో కూడా కార్టూన్ చిత్రాలు తీశారు. బొంబాయిలో ఒక హిందీ ఫిల్ము కంపెనీవారు, మద్రాసులో జెమినీవారు కార్టూన్ ఫిల్ములు తీశారు. తమిళనాడు టాకీసు (మద్రాసు) ఒక కార్టూన్ చిత్రం సగంవరకు తీసి విరమించారు. కార్టూన్ చిత్రాలవల్ల ప్రత్యేకంగా ఆదాయం వచ్చే అవకాశం చాలా తక్కువైనందువల్ల, వ్యయప్రయాసలు ఎక్కువైనందువల్లా వీటి జోలికి ఎవరో దొడ్డ ప్రొడ్యూసర్లు గానీ పోలేరు. సికిందర్, పల్నాటియుద్ధం వంటి చరిత్రాత్మక చిత్రాలు మన దేశంలో యిదివరకే తయారైనాయి. ‘ఝాన్సీ-కీ-రాణీ’ పరిశ్రేష్ఠగా వచ్చిన చరిత్రాత్మక చిత్రం.

* * *

శ్రీ ఇసుకపల్లి దక్షిణామూర్తి—బందరు.

ఏదైనా ఒక పిచ్చికుక్క మనిషిని కరచినప్పుడు, కుక్క చచ్చిపోతే ఆ మనిషికి ప్రమాదం అంటారు. ఎందుచేత?

—పిచ్చికుక్కకు వ్యాధి ఉండటం వల్లనే అది పిచ్చికుక్క యగుట సంభవిస్తుంది. దాని శరీరము విషరక్త పూరితమై ఉంటుంది. పిచ్చి ఎత్తిన కుక్క మరణించింది అంటే, దాని శరీరంలోని విషం చాలా తీవ్రంగా ఉద్రేకించింది అని అర్థం చేసికోవాలి. కనుక, అట్టి పిచ్చికుక్క ఎవరిని కరచినదో వారికి కూడా ఆ తీవ్రమైన విషం రక్తములోనికి ఎక్కి ఉంటుంది. కనుక ప్రమాదకరమని ఊహించాలి.

శ్రీ బాబు—కర్నూలు.

మన తెలుగు చిత్రాలలో 90% మునుపు జానపదచిత్రాలు, ఇప్పుడు 90% సాంఘిక చిత్రాలు. ఆ మార్పు ప్రజలలోనుండి వచ్చిందా లేక సినిమా ప్రొడ్యూసర్లనుండి వచ్చిందా?

—ఒకానొక జానపదచిత్రానికి బాగా డబ్బు రాగానే అందరూ జానపద-చిత్రాలు తీసి ప్రజలను విసిగించారు. ప్రజలు విసుగు చెందిన సమయంలో ఎవరో ఒకరు సాహసించి సాంఘిక చిత్రం తీస్తే, ప్రజలు దాన్ని విరగబడి చూశారు. దాంతో మిగిలిన ప్రొడ్యూసర్లు అందరూ మళ్ళీ సాంఘిక చిత్రాలమీదికి ఎగబడ్డారు.

* * *

బలభద్ర కొంతయ్య—మధిర.

‘మద్రాసు అందాలరాణి’ అని పేరు బడసిన సూర్యకుమారికి ఏ తెలుగు చిత్రంలోను నటించటానికి స్థానం లేదా?

—సూర్యకుమారి ‘మిస్ మద్రాసు’ కాబోయేటంతవరకు తెలుగు, తమిళ చిత్రాలలో మాత్రమే నటించింది. ‘మిస్ మద్రాసు’ అయిన వెంటనే హిందీ పిక్చర్సులో బుకింగ్ వచ్చింది. అంతమాత్రంచేత ఆవిడకు మన తెలుగు చిత్రాలలో స్థానం లేదనుకోవటం తగదు.

* * *

శ్రీ గాజె రాధాకాంతారావు—కాకినాడ.

“నిత్యకల్యాణం పచ్చతోరణం” అని పరిపాటిగా అంటారు. ఈ తోరణములకు మామిడి ఆకులనే ప్రత్యేకించడం ఎందుచేత?

—పచ్చనితోరణాలు కట్టడానికి పొడుగైన ఆకులు ఉంటే అందంగా ఉంటుంది. ఎక్కువ పొడుగు కాకుండా కేవలం పొట్టి ఆకులు కాకుండా ఉండేవి మామిడి ఆకులు. త్వరగా వాడిపోక, ఎండిపోక నాలుగు రోజులు పచ్చగా ఉంటాయి. సర్వసామాన్యంగా మన దేశంలో లభించే ఆకు లివి. అదే కారణం. అవి లభించకపోతే నేరేడు ఆకుల తోరణాలు గాని, జువ్వి ఆకుల తోరణాలు గాని, అశోక వృక్షపు ఆకుల తోరణాలు గాని కొంతమంది కట్టుతారు. సస్యశ్యామలమైన పచ్చని పైరుగల పొలములను చూచినప్పుడు కరవు అనేది ఆ ప్రాంతములో ఉండదని నిర్ధారణ చేస్తాం. అదేవిధం

(5-వ పేజీ తరువాయి)

ఉచ్ఛిష్ట రాష్ట్రంగా (*Residuary Province*) అవుతుంది అన్నారు. అటు వంటి ఉచ్ఛిష్ట రాష్ట్రంలో ఒక అగ్ర భాగంగా మద్రాసు నగరాన్ని విడిచిపెట్ట డానికి ఆంధ్రులు అంగీకరిస్తారా?

మద్రాసు నగరముయొక్క ఉత్తరగతి ఏమిటి? దాన్ని నిర్ణయించవలసినబాధ్యత ఆంధ్రులకు ఉన్నదా? లేదా? ముక్కోటి ఆంధ్రులకు యీ బాధ్యత ఉంది యీ విషయములో ఆంధ్రులు కల్పించు కోనవసరం లేదు. మద్రాసునగరపు ఉత్తర గతి ప్రసక్తి మనదేగాని, ఉత్తరహించుటాస్థానము వారిది కాదు.

కాని, ఉత్తరక్షణం మనది కాదు. ఆమాట నిజమే - మన విశాలాంధ్రంలో మనకు విశాలావకాశాలు ఉన్నాయి. (హైద్రాబాదు) భాగ్యనగరం మనదైతే, మద్రాసునగరం మనకెందుకని ఎంచిదానిని అభాగ్య నగరంగా ఆంధ్రులు నిర్లక్ష్యం చేయడము ఆంధ్రులకు అయోగ్యం—

సుభిక్షంగా సౌఖ్య సంపదలతో ఉండగల దని భావిస్తాం. ఆకుపచ్చనిరంగు అందు వల్లనే సౌఖ్య సంపదల చిహ్నం. మన జాతీయపతాకంలోని ఆకుపచ్చరంగు అందుకు చిహ్నంగా ఉంది. నిరపాయంగా మన ప్రయాణమార్గం అంతా భద్రంగానే ఉన్నదని సూచించేది గార్డుయొక్క ఆకు పచ్చ జెండా, ఆకుపచ్చ దీపం. ఇదే విధంగా ఆకుపచ్చతోరణం కూడా శుభ సూచకం.

*　　*　　*

శ్రీ కే. జి. కే. మూర్తి—యీడ్పుగల్లు, (కృష్ణాజిల్లా.)

భార్యాభర్తలు అన్యోన్య దాంపత్య జీవితం గడపవలెనంటే మార్గములు ఏమిటి?

—సంసారముయొక్క నాగలి కాడికి కట్టబడిన రెండు ఎద్దులవలె సమాన బాధ్యత ఉభయులూ వహించాలి. ఒకరికంటె యింకొకరు అధికులు కారు అని గ్రహించాలి. యుగము అంటే "నాగలి కాడి" - "దంపతుల యుగ్మము" అంటే ఒకే కాడికి కట్టబడిన దంపతుల జంట అని అర్థం. ఇదే అన్యోన్య దాంపత్య జీవిత రహస్యం.

*　　*　　*

కాలక్షేపం

ఉత్తరక్షణం మనది కాదు, మనకు రేపు జరుగబోయేది ఏమిటో మనకు తెలియదు. కాని, భవిష్యత్తు అంతా తెలిసినట్లుగా పథకాలు వేసి మథనపడ్తూ ఉంటాము. మన భవిష్యత్తు మనకు తెలిస్తే బ్రహ్మాంతవాళ్ళం-కాని, తెలియకపోయినా, తెలిసినట్లుగా వ్యవహరించడమే సర్వ మానవ సహజ ధర్మం - ఆవిధంగా చూస్తే మన పూర్వ జన్మవృత్తాంతంకూడా మనకు తెలియదు. పూర్వం అపరం తెలియక, తూర్పు తెలియక పడమర తెలియక ప్రవ ర్తించే లోకం అంధకలోకం. (ఆంధ్రు లను అంధకులని బౌద్ధులు పూర్వం అనే వారు) కాబట్టి "తెలిసియు తెలియని నరు దల్ప బ్రహ్మదేవుని వశమే?" అని ప్రత్యేకించి నిందించి నిరసించదగిన నరు డెవరో ఎరుకపడుటలేదు. ప్రతిమానవుడూ కించిజ్ఞుడే. ఆంధ్ర రాజధానిని మా బెజ వాడలో కట్టండి అని ఒకరు, మా కాకినా డలో కట్టండి అని ఇంకొకరు, మా బంద రులో కట్టండి అని మరొకరు, యీ విధంగా "మా బస్సు ఎక్కండి అంటే మా బస్సు ఎక్కండి" అన్నట్లుగా వాంఛూ గారిని ఏటికొకరు కోటికొకరు లాగుతు న్నారు. రాజధానీ నగరాన్ని "మా ఊళ్లో కట్టండి — మా పెరటిలో కట్టండి" అని కోరడంలో ఆ కామధేనువును ఎక్కడ కట్టితే, అక్కడివారికి అది అష్టయిశ్వ ర్యాలు యిస్తుందనే అభిప్రాయముంది. అసలు భాగ్యనగరం మనకు ఉండనే ఉన్నది. విశాలాంధ్ర వచ్చేవరకు యీ అల గోల ఆపకూడదా అంటే, విశాలాంధ్ర వచ్చేది ఎప్పుడో ఎవరికి ఎరుక అంటారు. స్వామి సీతారాంగారు మరొక యజ్ఞమో, దయనమో, రాష్ట్రకామేష్టియో చేస్తేనే గాని అది సిద్ధించదేమో? కనుక ప్రస్తుతం భుక్తమైనదే ప్రశస్తంఅంటారు. మబ్బులలో నీళ్ళు మనవి కావంటారు. ఎదుట ఉన్న వాడే పెళ్లికొడుకు. భావి తెలియని బావి కప్పచొప్పన వర్తమానకాలమే మన దృష్టిలోనున్న కాలం.


అందుకనే, ముందువెనుకలు చూచి ముందంజ వేస్తే ఎందుకైనా మంచిదని ఆంధ్రుల వాంఛితసిద్ధికై వాంఛూగారిని నెహ్రూ పండితుడు పంపించాడు. నివే దికా రచనకై వచ్చిన వాంఛూ పని తీరే వరకు "ఆంఛూ" అని ఎవ్వడూ తుమ్మ కుండా ఉంటే అంతే చాలు

"ఆంధ్రరాష్ట్రసిద్ధి—కొటంక మీ లేదు విశ్వదాభిరామ - వినుర వేమ."

ఆంధ్రులకు "విశ్వ = సమస్తమును; ద = ఇచ్చునట్టి; అభిరామ = మనోహరుడైన వాడా!" అని ఆంధ్రులు పూజించెడి శ్రీరాముడే

"చింతిత కల్యాణ మ్యొద్ధిర స్తనుచు" ఆంధ్రుల నాశీర్వదించగలడు.

మనకు తెలిసిన విషయములకంటె మనకు తెలియని విషయములు విశేషమని మనము గ్రహించి మెల్లిగా ముందడుగు వేయడమే తెలిసినవాని శుభలక్షణం - తెలియనివాని క్రమశిక్షణం. చిన్న పురి వీడి మరొక చిన్న పురికి పరువత్తితే, బరు వత్తడం అవుతుంది. ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ పీఠం మద్రాసులోనే ఉంచండి, లేదా విజయవాడలో పెట్టండి, బందరులో పెట్టండి గుంటూ రులో పెట్టండి, రాజమండ్రిలో పెట్టండి, కాకినాడలో పెట్టండి యనెడి ఆంధ్ర జన నినాదము,' ఆంధ్రజనని నాదము వలెగాని, ఆంధ్ర ఆకాశవాణివలెగాని, వాంఛూగారికి వినిపించుటలేదు. ముఖ్య నగర స్థానవిషయస్థిరచిత్తము ఆంధ్రులకు లేదని విదిత మవుతోంది. మతి నిలుకడలేని మాతృదేశాభిమానులను తెలిసిన మనుజు లనుటకుగాని తెలియని మనుజులనుటకుగాని వీలులేదు. "వారి భావమేమి తిరుమలేశ?" అని వాంఛూగారు ప్రశ్నిస్తారు. వాంఛూ గారే కాదు, వాంఛూను పుట్టించిన బ్రహ్మ కూడా శంకిస్తాడు. ఆంధ్రప్రభుత్వ పీఠ మెక్కడను విషయములో ఆంధ్రజన సంకల్పమెట్టిదో, "బ్రహ్మకైన తెలుసునో తెలియదో?"-స్థిరసంకల్పముగాని, స్థిరచిత్త ముగాని లేనివారు తెలిసియు తెలియని నరులు. అందువల్ల "ఆంధ్ర జనచిత్తము దెల్ప నసాధ్య మేరికిన్" అని లాంఛనానికి వాంఛూ అంగీకారనుకోండి. మనం ఏం చెయ్యాలి? వాంఛూ వచించిన వచనాలను వంచిన తల ఎత్తక యోచించాలి. మన స్థల నిర్ణయమేది? మన స్థిర చిత్తమేది? అని ఆత్మపరిశీలన చేసికోవాలి. కల్యాణి రాగం లో కల్యాణాత్మకమైన ఉపదేశించేస్తూ, "ఏ తావునారా నిలుకడ నీకు ఎంచి చూడ?" అని త్యాగబ్రహ్మం చెప్పిన మాట ఎంచి చూడాలి అది కూడా అర్థం కాని "తెలిసియు దెలియని నరు దెల్ప బ్రహ్మదేవుని వశమే?" ★



భార్య బిడ్డలను విడిచిపోతున్న తండ్రి - ప్రకాశ్ వారి కన్నతల్లిలో

సినిమా పరిశ్రమ

(47-వ పేజీ తరువాయి)

సింగర్" 1935 లో మొదటి రంగుల చిత్రం "బెకీ షార్ప్" తయారైంది

* * *

1933 లో బొంబాయి నిర్మాత హిమాంశురాయ్ అంతర్జాతీయ ప్రదర్శనకోసం "కర్మ" అనే చిత్రం ఇంగ్లీషులో తయారు చేశారు

* * *

సినిమాల ప్రొడక్షన్, డిస్ట్రిబ్యూషన్, ఎగ్జిబిషన్లపై అధికారం స్వీకరిస్తూ ప్రభుత్వం చేసిన మొదటి శాసనం 1918 లో.

1920 లో బొంబాయి, కలకత్తా, మద్రాసు నగరాల్లో మొదటి సారిగా సెన్సారు బోర్డులు ఏర్పడ్డాయి

* * *

1951 లో అరవంలో 25, తెలుగులో 22, మలయాళంలో, కన్నడంలో 2 చిత్రాలు తయారయ్యాయి

1952 లో మొత్తం 73 చిత్రాలు దక్షిణాదిన తయారయ్యాయి. అరవంలో 31, తెలుగులో 25, మలయాళంలో 11, కన్నడంలో, హిందీలో 6 నిర్మించబడ్డాయి 1951 లో కూడా 4 హిందీ చిత్రాలు దక్షిణాదివారు తయారుచేశారు

సినిమావార్తలు

గజాననావారి "కోడరికం" ఫిబ్రవరి రెండవవారంలో ఆంధ్రదేశంలో విడుదల కానున్నట్లు తెలుస్తున్నది కణ్ణాంబ, యస్ వరలక్ష్మి, రేలంగి మొదలైనవారు నటించిన యీ సాంఘికచిత్రాన్ని, శ్రీ కురుమద్దాల రామచంద్రరావు, వేంబు గార్లు డైరెక్టు చేశారు పూర్ణావారి విడుదల

* * *

అరుణావారి "గుమాస్తా" ఫిబ్రవరి మాసాంతంలో విడుదలచేయడానికి నిర్మాతలు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు నాగయ్య, జయమ్మ, పండరీబాయి, సరోజ, మనోహర్, రామశర్మ, పేకేటి మొదలైనవారు నటించారు ఈ చిత్రాన్ని డైరెక్టుచేస్తూవున్నది కెమేరామాన్ కృష్ణస్వామి ఆత్రేయగారు కవి వీరి స్టేజి డ్రామా "యన్ జి ఓ" యితివృత్తమే యీ చిత్రానికి కథావస్తువు అయినట్లు తెలుస్తున్నది. నాగయ్యగారి జైల్ సీన్ యీ వారంలో షూటింగ్ జరుగుతోంది దీని తర్వాత, ఒక నృత్యఘట్టం మాత్రమే యిందులో మిగుల్తుంది

* * *

ప్రకాష్ వారి "కన్నతల్లి" చిత్రం చాలా భాగం పూర్తి అయింది ఫిబ్రవరి మొదటి వారంలో కొన్ని ఔట్ డోర్ దృశ్యాలు తీయడానికి ప్రకాశరావుగారు బృందంతో బెంగుళూరు వెళ్తున్నారు. ఆ తర్వాత రెండు నృత్యాలు షూట్ చేస్తే చిత్రం పూర్తయిపోతుంది మార్చి 12 వ తేదీ విడుదలకు నవయుగావారు అన్నీ సిద్ధం చేస్తున్నారు యీ మధ్యమన చిత్రాలకు

ఎవరూ ట్రైలర్స్ తయారుచేయటం లేదు. కాని "కన్నతల్లి" ట్రైలర్ ను ఆంధ్ర దేశంలో అన్ని ముఖ్యకేంద్రాల్లోనూ ఫిబ్రవరి 8వ వారం నుంచి ప్రదర్శించే ఏర్పాట్లు చేస్తున్నారు. జి. వరలక్ష్మి, వసంత, నాగేశ్వరరావు, నంబియార్, పేకేటి మిక్కిలినేని, శాస్త్రి మొదలైనవారూ వున్నారీ చిత్రంలో సంగీతం — పెండ్యాల, నృత్యాలు, వసుమూర్తి.

* * *

భాస్కర్ వారి "బ్రతుకు తెరువు" ఫిబ్రవరి 2వ వారంలో విడుదల కావచ్చును. రామకృష్ణ గారు దర్శకత్వం వహించారు. సావిత్రి, నాగేశ్వరరావులు చాలా బాగా నటించారని రషెస్ చూసిన వారంటున్నారు.

సంభాషణలు-సముద్రాల—

* * *


జంపన అండ్ నందీవారు "మేనరికం" షూటింగ్ తిరిగి ప్రారంభించారు. శ్యామలా స్టుడియోస్ లో ప్రస్తుతం షూటింగ్ జరుగుతోంది. సుప్రసిద్ధ ఛాయాగ్రాహకుడు వి. యస్. రెడ్డి బొంబాయి నుండివచ్చి పనిచేస్తున్నారు. కవి, దర్శకుడు జంపన.

* * *

శ్రీ బి. అప్పారావుగారు విశాఖపట్నం నుంచి మాకు ఇలా వ్రాస్తున్నారు.

"మీరు "ఝాన్సీ-కి-రాణి" చిత్రంలో చాల లోపాలు కనుపించి, "పరదేశి" చిత్రంలో ఏ లోపాలు కనిపించకపోవడం ఆశ్చర్యంగా ఉన్నది. ఉ॥ బస్సులో పాట, కొండల్లోకిపోయిన లక్ష్మి (అంజలి)కి అగ్ని, బియ్యం మొదలైనవి దొరకడం మీకు కనుపించలేదనుకున్నాను. ఇకమీదనుంచి మీరే చిత్రాన్నైనా ఒకే దృష్టితో విమర్శించడం మంచిదంటాను."

విమర్శకు అర్హమైన చిత్రాలుంటాయి; కేవలం వినోదంకోసమే అనుకుంటూ, వారు చెప్పిన లోపాలవంటి వానిని నిర్మాతలు కోరి తెచ్చిపెట్టుకున్న చిత్రాలూ ఉంటాయి. ఈ రెండో తరగతి చిత్రాల్ని విమర్శించబోతే ఉద్గ్రంథం తయారు చెయ్యవలసివస్తుంది. విమర్శన చేయబడిన విధానాన్ని బట్టి వానివాని అంతస్థుల్ని పాఠకులే గ్రహిస్తారు



రాజా ప్రొడక్షన్స్ వారి "పుట్టిల్లు"లో జమున

★ గోడమీద బొమ్మ

(11-వ పేజీ తరువాయి)

"అబ్బే! ఏమీలేదండీ! వఱ్ఱాడు చదువుకున్నాడట."

"చదువుకుంటే...!"

"అంత పెద్ద చదువుకదా!"

"చ-చదువు! చదువు!! మా-మా ఆఫీసు గుమస్తా-అ-అంతా తెగనమ్మి కొకొడుకుని చదివించాడు! సంవత్సర మయింది. తి-తిరుగుతున్నాడు వుద్యోగంలేక!"

"ఆవిడ తమ్ముడికు రైల్వేలో పెద్ద ఆఫీసరంట! ఉద్యోగం దొరక్క ఏమౌతుందమ్మా అని అన్నా దావిడ!"

"ఇవన్నీ అడిగావూ! ఛీ-ఛీ-ఛీష్!" అంటూ అభినయించాడు. సీతాలుకు యీ ఛీత్కారింపు ముక్కుమీద గ్రుద్దినట్లయింది. చర్రున లేచి, "ఇదంతా నాకోసం — చేస్తున్నట్లు - ఈ సంసారమంతా రేపటినుంచి మీరే చూసుకోండి."

"ఎ-ఎందుకే - కో-కోపం!"

"మీ వేదాంతం మీరున్నూ! సంసారం సాగించండి తెలుస్తుంది. నలుగురిలో వున్నాం కాని అడివిలో లేముకదా!"

"నీ-నీకు నిజంగా కో కోపం లేదులే!"

సీతాలు ముఖం త్రిప్పి, నవ్వటంగాని ఏడవటంగాని చెయ్యలేక ఆగి మళ్లీ, "అన్నం తింటూ పొలమారే పరిస్థితికొస్తే నే నేం చెప్తాను?"

"నే-నేను చెప్పొద్దన లేదు-వాళ్లబ్బాయి వున్నాడని వా-వాడిని పొగిడి చెప్పిందావిడ. జా-జాతికి-జాతి తెగులు నీ-నీటికి-నాచు తెగు లంటారు!"

సీతాలు ప్రసన్నంగా, "ఆవిడ వాళ్ళబ్బాయిని పొగడలేదండీ! మన అమ్మాజీనే పొగిడింది! మీరూ మన సుందరిని పొగడకూడదూ?"

కిష్టయ్యకు ఆకలి విపరీతంగా అవటం వల్ల, పెళ్ళాం సానుభూతి పొందాలనే కామోసు, "నువ్వన్న మాట నిజమే నే. వా-వాళ్ళబ్బాయి బాగానే వుంటాడు."

సీతాలు ముఖంలో వెలుగు కన్నా, గదిలో అమ్మాజీ సుందరికి చెప్పే పాఠంవేపు దృష్టి మరలింది.

"ఓ-ఓడ=ఓడ. కాకో త్రిమిస్తే కో కోకు విసర్గమిస్తే కో-తి గుడిస్తే తి=కోతి." ఆ ఒకటో క్లాసు పుస్తకంలో ఆ రెండు పదాలను నాలుగుసార్లు పెద్దకూతురు సుందరిచే చదివిస్తుంటే వింటూనే, "వ-వడ్డించు" అన్నాడు.

"తినండి రొట్టెలు కాల్చాను."

"ఏ-ఏదో పొరేద్దూ! పూరంతకీ లేనిది మా-మనకెక్కడ అన్నం వ-వస్తుంది!"

కిష్టయ్య రొట్టెలుతిని రెండుగ్లాసుల మంచినీరు త్రాగాడు. మల్లిగాడుకూడ పంక్తి కలిశాడు. తరువాత సీతాలు కూర్చునే సమయానికి కిష్టయ్య భద్రం వచ్చాడని చెప్పగానే సీతాలు బయటకు గబగబ వచ్చి, "మాతమ్ముడ్ని నుక్కు మంచంమీదనే కూర్చోబెట్టేసారేమండీ?" భర్తకు జవాబివ్వడానికి అవకాశం యీయకుండా, "ఏంతమ్ముడూ! కష్టభోజనం యెలావుంది?" కిష్టయ్యకలుగజేసికుని, "ఛాఛా! ఏం మెతుకులవి? ఇ ఇల్లు-ఇల్లే." ఇంత వరకూ తీక్షణమైన మౌనంతో వున్న భద్రం బిరుసుగా అన్నాడు.

"ఎందుకు రమ్మన్నావట!"

"మ-మగెందుకూ? ఏదోమ మనసు మార్చుకోమని"

భద్రం వంటనే ముఖం వంచుకుని, "ఇన్నిసార్లు చెప్పలేనుబావా! నా మంచి నాకు తెలుసు—"

"తె తెలిసినట్టే వుంది!"

సీతాలుకలుగజేసికుని, బాగుంది! మా తమ్ముడికేమీ తెలీదంటారేమిటి? ఆయన మాటలకేం తమ్ముడు?"

"అ-అలకేంటి అలక! మొగాళ్ళకా అలక? ఛా నా-నాకేం నచ్చలేదు."

భద్రం కాస్త గట్టిగానే, "నివ్వెంత చెప్ప అది ఆ ఇంట్లో వున్నంతకాలం నేనా ఇంటిముఖం చూడనంటే చూడను!"

"అయితే పొ-పొద్దున్నమాట చె-చెప్పడానికి వచ్చావా?"

"రమ్మన్నావుకాబట్టి వచ్చాను."

"ని-నీమాట నీదేనా? పాపం! ఎ-ఎటు వెళిపోతుంది?"

"వల్లకాడికి-"భద్రం గొంతుకలో గాద్రపుజీరలుతోనే అన్నాడు. కిష్టయ్య కాసేపు మాట్లాడలేకపోయినా మళ్ళీ సర్దుకుని, సహజమైన మెల్లనిస్వరంతో మెల్లగ నాన్చుతూ,

"అ-అన్నీ తెలిసినవాడికి చె చెప్పడం తప్పే! మామూడు ముళ్లు వేశాక కోతివనీ కొంగవనీ వ-వదిలేస్తామా?"

"మూడక్కా! మాబావ చెప్పేసబబు. మొగుడుచెప్పినట్లు విననిపెళ్లాన్ని కనికరించమంటాడు. నెత్తినెక్కించుకొని వీధి వీధి తిరగమంటాడు!"

"ఆ ఆడాళ్లవి కొత్తనిమనస్సులు-మ-మరిమ-మనం కోపగిస్తే"

"మొగుడు అగ్గిలో దూకమంటే దూకేదే అసలైన పెళ్లాం"

"నిజం తమ్ముడూ!"అందుకుందిసీతాలు.

"ఇ-ఇదక్కడి నిజమే?"

"ఊరుకోండి. మీకేమీ తెలీదు!"

"ఎ-ఎప్పుడు నాకేమీ తె-తెలియదంటావు"భద్రం వేపు తిరిగి "అలా తె-తెంపి పారిస్తే యెలా! ఆ-ఆలోచించు!"

"నేను వద్దన్నపని చేసి నా మాటను యెదురువళ్ళింది. ఇంక నాకది పెళ్లాం? దానికీ నాకు మొన్ననే తెగిపోయింది."

కిష్టయ్య మాటలు రాక కాదు. ఆ వుద్రిక్త పరిస్థితిని మౌనంతో కొంతవరకు వుపశమింప చెయ్యదలచాడు. మళ్ళీ భద్రం నొక్కి చెప్పాడు. "అది ఆ-యింట్లో వుంటే ఆ ఇంట్లో కాలు పెట్టనంటే పెట్టను!"

"అలా అని ఆ ముఖ్యమైన వ్యక్తులతో చెప్పండి" అంది సీతాలు భర్తతో.

కిష్టయ్య వెయ్యి ఫ్రాపుతూ, "చె-చెప్పానే! ఆ వె-ఎంకట్రావ్ అదేం జేస్తుందన్నాడు?"

భద్రం ముందుకువంగి, "నాడా! డబ్బా దాసు - బాగా పోగయ్యాడు." అనడంతోనే కిష్టయ్య తలవూపుతూ, "అది నిజమే" అన్నాడు.

"అదేంటండీ! మీరూ అలా అనేస్తారు? ఆయన మనకు కొంచెం దూరపు బంధువేనండీ! మా పిన్ని..."

"ఊరుకో అక్కా! మా మంచి చుట్టరికమే!" వెటకారంగా మళ్లీ మొదలు పెట్టాడు, "ముడ్డిదిగని పచ్చ జేజరు కోటు వేసుకుని యే గాన కచేరికో వస్తూ, ఇదిగో నోయి ఈ కోటు 1935 సంవత్సరం ఏప్రిల్ నెలలో కలకత్తా వెళ్లినప్పుడు అక్కడ కుట్టించాను. ఈవూళ్లో యిలాంటి కోటు అప్పు డెవరిదగ్గర లేదు. నా కోటుచూసి ఒకరిద్దరు కుట్టించారన్నాడు. కోతలు! కోతలు!!"

"అ-అవన్నీ మాటకేంగానీ, పోనీ మీ-మీతండ్రి ముఖమైనా చూసి వె-వెళ్లవోయ్!"

"వాడు తండ్రికాడు. నేను కొడుకును కాను. నీకు తెలియదు." తెంపేసినట్లు కసరి చెప్పగానే కిష్టయ్యముఖం భార్యవైపు త్రిప్పి "మా-మాటే! నాకు తె-తెలియదంటాడు."

"మా తమ్ముడు మీకేమీ తెలియదంటున్నాడు. వినపడ లేదూ?"

"సరి!" అంటూ తల దించాడు.

"పిల్ల మాటలకేం తమ్ముడూ!"

కిష్టయ్య "వూరుకో"మని గసిరాడు.

"ఈ గసుర్లు మానేయండి. అందరూ కలిసి మా తమ్ముడుకు గతిలేనిదానిని కట్టేసి వాడెవడో వెనక్కూడని పెద్ద వాళ్లుగా

మేడలు మిద్దెలు వున్నవాళ్ళ పిల్లను తెచ్చి పెళ్లి చేస్తారా!"

"నీ-నీకు తెలీదు-ఊరుకో."

"మీరే వూరుకోండి. నిజం ఆడితే నిష్ఠూరం. మా తమ్ముడిది తప్పని చెప్పడానికి యెందరి కెన్ని గుండెలుండాలి? ఊరివాళ్ళతో పాటు కన్న తండ్రి చెడ్డ అనాలా? "వీళ్ళంతా యేకమై నన్నేం చేయగలరో ఇదేదో నేనూ చూస్తాను" అంటూ లేచి పోయాడు.

"సరిసరి! నీ - నీయిష్టం! నీ. నీకు మీద కోస్తే ఒ-ఒకటిగాని రెండవుతుందా? ఏంటో?" కిష్టయ్య మాటలింకా నోటిలో నుండగానే భద్రం వెళ్లిపోతుంటే కిష్టయ్య గుమ్మందగ్గరకు వచ్చి భార్యకు వినపడదనే ధీమాతో, "ల-లక్ష్మీటాకీస్ లో సా-సావన్ ఆయా రే ఆ-అవుతోంది. మ- మంచి లవ్ స్టోరీట. కుర్చీకి ఎందుకు? తొ - తొమ్మిదణాల టిక్కెట్టు చాలు" అన్నాడు.

భద్రం వెళ్ళిపోతూంటే తలుపు చాటు నుండి బయటపడి వరండాలో కూలబడ్డాడు మల్లిగాడు. ఇదివరలా భద్రం పకోడీ పొట్లాం తన చేతిలో పెట్టకపోవడమే దీనికి కారణం. వీధి గుమ్మందగ్గరకు వెళ్తున్న సీతాలును కలుసుకోడానికి గదినుంచి పరుగెత్తుకువస్తున్న సుందరి కాలు తగలగానే కన్నీరు సులభంగా ప్రవహించింది.

సీతాలు కొడుకు ఏడుపు లక్ష్యపెట్టకుండానే గబగబ వీధి గుమ్మందగ్గరకు వెళ్లింది. "ఏం తమ్ముడూ! ఆయనగాని సినిమాకి వెంటబడుతున్నారా?" భద్రం బలవంతాన అబద్ధం చెప్పవలసి వచ్చింది.

"ఏం సినిమాలు పోనిద్దూ! దండగ భక్తి ముక్తి లేనివి."

"మంచి సినిమాయే అవుతోంది! ఏదో సావన్ గయా అట-నర్గీస్, అశోక్ కుమార్" భద్రం నవ్వాపుకొని అంటుంటే కిష్టయ్య తన సినిమా పాండిత్యాన్ని చప్పున వెల్లబరుస్తూ, "సావన్ గయా కాదోయ్ సా-సావన్ ఆయా రే - కి-కిషోర్ సాహు, ర-రమోలన్న మా-మంచి లవ్ స్టోరీ."

"లవ్వుగివ్వన్న - ఎప్పుడూ సినిమాలే-వెళ్ళకండి."

భద్రం నవ్వాపుకుంటూ, "అక్క-వెళ్ళవద్దంటోంది బావా?"

"స-సరేస-సరే - వెళ్లు"అంటు కిష్టయ్య తలదించుకునే వెనక్కు నడిచాడు. భద్రం రెండడుగులు ముందుకు వేస్తూ సిగరెట్టుకి జేబుతడిమి, చప్పున గుమ్మం దగ్గరకు తిరిగి వెళ్ళి, "మల్లిగా" అని కేక వేశాడు. కేక వినడం తరువాయి మల్లిగాడు గబగబ పరుగెత్తి వచ్చి భద్రం చేతిలోని పకోడీపొట్లం అందుకున్నాడు.

"మరచిపోయానురా" అని భద్రం మల్లి చెయ్యి పట్టుకునే, "ఏంవోయి బావా! నీ కొడుకుని దొంగని చేసేశావు?" కిష్టయ్య ఏడుస్తున్న చంటిపిల్లాడ్ని భుజాన వేసికొని లాలిస్తూ ఏ-ఏ నన్నావ్?"

"నీ కొడుకుని దొంగని చేసేశావంటున్నా!"

"వాడా! దొ-దొంగా! దొ - దొంగలను శిక్షించే జ-జడ్జి అవుతాడోయ్!"

"మొలత్రాడే కట్టావుకాదు"

"వే-వేసవికాలం కాగుటోయ్"

"వస్తారా బొల్లేడ్పులమల్లిగా" అంటూ చిన్న జెల్లకొట్టి భద్రం వెళ్లిపోయాడు.

ఇక ఈ అమృతంకోసం దేవదానవ యుద్ధంజరిగింది. పిల్లలంతా పొట్లాం చుట్టూ చేరారు. కిష్టయ్య చంటిపిల్లడిని అమ్మాజీ చేతికిచ్చి పొట్లాం పంచడానికి తయారయ్యాడు. పొట్లాం చేతినిండిపోగానే మల్లిగాడూ చేతులు కాళ్లూ విసురుతూ ఏడుస్తున్నాడు. "అందరూ క-కళ్లుమూసికోండ్రా ప-పంచేస్తాను"అని కిష్టయ్య పరకు పెట్టాడు. "మీరిలా ఒకసారి రండి" అంటూ సీతాలు లోనుంచి కేకలు వేస్తూంది సలహా యివ్వటానికి. జవాబు రాకపోవడంతోనే, లోనుంచి దరాలున వచ్చి, "గాయిలా పలకరేం?" అంది. కిష్టయ్యముఖం దించేశాడు.

ఈలోగా అమ్మాజీ మల్లిగాడిని ఎత్తుకుని, ప్రక్కనేవున్న వాడివాటూ పట్టుకొని వాకిటిలోనికి తీసికొనివచ్చింది. ఆకాశం వైపు చూపిస్తూ, "చందమామరావే-జాబిల్లిగా వే-పకోడీలు తేవే-ఆ అదిగో మల్లీ! నివ్వు తినేస్తే రేపుభద్రంమావ చేత రెండుపొట్లాలు పంపిస్తాడట - తినేయమ్మా!"- చందమామ లేదుగానీ - చుక్కలు మిసమిస నవ్వుతున్నయ్.

"ఎంత వాచిపోయారండీ? పిల్లదగ్గరదే నోటిలో వేసుకోవాలా?" అని తల్లి మందలింపు విని అమ్మాజీనవ్వుకుంది. ఆనిముషంలోనే తండ్రిపాకోడీ నములుకుంటూ దగ్గరగావచ్చి "మ-మల్లిమంచిబాబు"అంటూ కొడుకును తీసుకోపోయాడు. కొడుకు కోపం తగ్గలేదు. కూతురుదగ్గరగా నిల్చోలేకపోయింది కూడాను. వసంతరావు వీధిలోనున్న కిష్టయ్య యింటినుంచి మెయిన్ రోడ్డులోవున్న పాలఘాట్ హోటలుకు వెళ్ళటానికి రెండునిముషాలయ్యింది. భోజనం అయ్యాక భద్రం కొట్టు వేపు వెళ్లిపోతున్నాడు. మిలాప్ హోటలుదగ్గరకు వచ్చేసరికి ఒకపద్దెనిమిదేళ్ల కుర్రాడు వెంటబడ్డాడు. మాసినచొక్కాయుతో, శల్యాలుకనిపించే శరీరంపై కమీజు లేకుండా వున్నాడు. ముక్కు వెంబడి చీమిడికారుతోంది.

"చిల్లర లేదు-పో" అంటూ నడిచిపోతున్నాడు. కుర్రాడు జలగలాపట్టుకుని విడిచిపెట్టకుండా వెంటబడ్డాడు. భద్రం చిరాకుగా, "చెప్తాం లే-పోరా!" అంటూ గప్పున చెయ్యివిసరాడు. కుర్రాడు చెంప పట్టుకుని గిజగిజ గింజుకున్నాడు కళ్లల్లో నీరుకూడా తిరిగింది. మూడడుగులు ముందుకు వేసిన భద్రంఆగి, "ఇల్లారారా" అని పిల్చాడు. కుర్రాడు చెంపపట్టుకునే భయపడుతూనే దగ్గరకు రాకండా కొద్దిగా దూరంగా నిలుచున్నాడు.

"ఏరా! కొట్టానుగదా తిట్టలేదేం?"

"మా అమ్మ ఎవరేంచేసినా ఏమీ అనొద్దంది."

"చిల్లరలేదంటే విడిచిపెట్టాలని తెలదూ?"

"పొద్దున్నొక బాబు చిల్లర లేదులేదని, అంతదూరం రాస్తే అణా యిచ్చినారు బాబూ! ఎంటనే బూర్గుకొని, నానొకటితిని, మా చెల్లెమ్మకు తమ్ముళ్ళకు యిచ్చినాను"

★ గోడమీద బొమ్మ ★

ఇంతసేపు కుర్రవాడు, యేడుపు బలవంతాన ఆపుకుంటూ వినయంగా మాట్లాడుతున్నాడు. ఇదివరకు ఒక కుర్రవాడి నిలా కొట్టేసరికివాడు ఏడ్చుకుంటూ తెగతిట్టాడు. అదేవిధంగా యీ వేళ యీ కుర్రవాడు వెనకకు పరుగెత్తిపోతూ తిడ్తాడేమోనని అనుకొనే ఆగాడు. కొట్టగానే కుర్రాడు తిట్టకపోవడం సరికదా గిజగిజగించుకోవడం బాధను కప్పిపుచ్చి మాట్లాడటంతో — "నాతోరా" అన్నాడు. వెంట వస్తున్న కుర్రవాడిని చూచి ఆగి, "చూశావా! అన్నీ నోట్లే" అని పర్సు విప్పి చూపించాడు. కుర్రాడు రెపరెపలాడుతూ చూచాడు కాని ఏమీ మాట్లాడలేదు. మురికి చేతుల్తో కళ్లు తుడుచుకుంటున్నాడు.

తిన్నగా ముప్పయిమూడు కోట్లు వరకూ వెళ్లి ముందుగావున్న కాకా హొటల్లో యిద్దరూ దూరారు. ఆ రాత్రిమీద మిగతా హోటల్లో ఏమీ వుండవు. అదీ కాకుండా దగ్గర్లో యింకే హోటలూ లేదు. ప్లేటులో వేసిన ఒక బోండా తిని, తక్కిన మూడు చేత్తో పట్టుకున్నాడు.

"అవికూడా తినెయ్"అన్నాడు భద్రం. కుర్రాడు సంశయిస్తూ చూశాడు "తింటావా? లేదా?" గసిరాడు భద్రం.

"మా సెల్లెలికి తమ్ముళ్ళకు బాబూ!"

"వాళ్లకి నే నిస్తాలే. నివ్వు ముందు తిను" అన్నాడు మళ్ళీ. ఆ కుర్రాడు తింటూంటే, "నీ పేరేంటోయ్!" అన్నాడు.

"రాములు బాబూ!"

"మీ నాన్న వున్నాడా?"

"సచ్చిపోనాడు బాబూ!"

"ఎప్పుడు?"

"నిరుడు."

"ఏం చేసేవాడు?"

"గాడీలు నాగేవాడు బాబూ!"

"మీ ఇల్లెక్కడ?"

"కొబ్బరితోటల్లో బాబూ!"

పట్నంలో నివాసస్థలము లన్నిటిలోనూ, మురికికి అగ్రస్థానం వహించిన ఆ స్థలం పేరు వినగానే భద్రం కాసేపు ఆగి అన్నాడు.

"మరి మీ అమ్మేం చేస్తుంద?"

"కూలిపని బాబు!"

"నివ్వూ చెయ్యకూడదా?"

"ఎవురిస్తారు బాబూ?"

"పని ఇప్పిస్తే చేస్తావా? లేక అడుక్కుంటావా?"

"ఓ—చేస్తాను బాబూ!"

భద్రం హోటలువాడితో, "మరి నాలుగు వెయ్యవోయి." అన్నాడు. రాములు తింటూంటే రెప్ప వేయకుండా చూస్తూ,

"తిండి ఎప్పుడు తిన్నావు?"

"నిన్న రాతిర అంబలి తాగాను బాబూ!"

"రాత్రా అంబలి!"

"మా యీదిలో సాలామంది రాత్రిళ్లు అంబలి తాగుతారు బాబూ!"

భద్రం యిక మాట్లాడలేదు. అర్ధరూపాయి బోండాలు పొట్లాలు కట్టించి రాములు చేతికిచ్చి తనవెంట రమ్మన్నాడు పూర్ణా థియేటరు దగ్గరలోవున్న తనబట్టలు కొట్టును చూపిస్తూ,

"రేపు ప్రొద్దున్నే యీ కొట్టు దగ్గరకురా"

"వస్తాను బాబూ!"

"ఎందుకో తెలుసా?"

రాములు జవాబు చెప్పలేక పోయాడు. భద్రం నెమ్మదిగా,

రేపటినుండి నివ్వు అడుక్కోకూడదు. రేపు యిక్కడకు వచ్చేవంటే నీకు మంచి బట్టలు కుట్టిస్తాను. ఇక్కడే పని చేద్దువు గాని. నెలకు పది రూపాయలు జీతం యిస్తాను - తెలుసా?-యీ వేళకు పో" అన్నాడు.

కుర్రాడు ఆత్రతగా "ఏంపని సెయ్యాలి బాబూ! సెప్పండి!" అన్నాడు.

నేను ఏ పని చెయ్యమంటే ఆ పని చెయ్యాలి. వద్దంటే మానెయ్యాలి. ఏం తెలిసిందా?"

కుర్రాడు చేటంత ముఖం చేసుకుని, "ఓ..." అన్నాడు.

"బాబూ! ఎల్లొస్తాన"ని దండం పెట్టి, మరీ వెళ్లాడు. (ఇంకా వుంది)

★ వెన్నెల మబ్బులు ★

(19-వ పేజీ తరువాయి)

'శ్రీమద్రమారమణ గోవిందోహరి !' అంటూనే దీపపుసెమ్మ ఎత్తారు.

'నీతో నేనూ !' అనుకుంటూ వాళ్లతో నడిచింది కాంతమ్మ.

'మూశారా?' అన్నాడు పోలీసు ల్తో రామయ్య.

'ఏయ్ అమ్మాయ్! నీకేమన్నా పిచ్చెత్తిందా? బిచ్చపు వెధవల్తో పోతావేం! తిన్నగా ఉంటావా ? ఖైదుకు తీసుకెళ్ళమన్నావా ?'

'దేశంలో అంతా ఎట్లా ఐతే నాకూ అట్లాగే'

'అంటే????'...

'అంటే ఏమీ లేదు ... ఇతనూ నేనూ పెళ్లాడాం. మా నాయన కిష్టం లేక వెళగొట్టాడు. ఏకాంతార్థమో, ఎంతో అయింది..'

'ఏమిటయ్యా ఈ గొడవంతా ?'

'గొడవా లేదు గొబ్బీ లేదు. విరిచికట్టి అంతా, వాణ్ణీ, దాన్నీనూ.

'ఎవరయ్యా మీరు ?'

'రైతులం !'

'వాడో ?'

'నాకు తెలియదు—ఎవడో ముష్టికుంక!'

'మా నాయనకు తెలుసండీ. ఆయనా మా కులంవాడే.'

'మీ కిదంతా ఎందుకు? స్టేషన్‌కు తీసుకు వదండి వీణ్ణి !'

'మీ అమ్మాయీ రావాలి మరి !'

కాంతమ్మ, తండ్రీ, భజనవాళ్ళూ, పోలీసులూ స్టేషనుకు పోయారు. సబిన్‌స్పెక్టరుకు చెప్పారు జరిగిన కథంతా, పోలీసులూ, వీళ్లూనూ. 'ఏమిట్రా ఈన్యూసెన్సు! ... వీళ్ళిద్దర్నీ ఆ కొట్లో పారెయ్యండి. రేపొద్దున మాట్లాడదాం. నాన్సెన్స్. డిల్లీకేసెస్ !!!—' అన్నాడు సబ్ ఇన్‌స్పెక్టరు. రామయ్య గుండెల్లో దడపుట్టింది. 'మా అమ్మాయిని వదలండయ్యా !' అన్నాడు.

'నీ యిష్టమేనా ఏమిటి ?'

'మా పిల్లజబ్బుపడి లేచిందయ్యా. చిత్తగించాలి'

'అయితే ఏమంటావ్ !'

'మీ దయ'

'ఎందుకయ్యా పోలీసులు ఊరికేపున్నారని అబద్ధాల తగూలు తీసుకొస్తారా? వాళ్ళూవాళ్లూ ఇష్టపడి చేసుకుంటే నీకెందుకీ పిచ్చి !—

'బిచ్చగాడితో కలిసి బిచ్చమెత్తుకుంటూ తిరగమనండి నాకేం !'


'అదా ! ఐతే నీ యింట్లో పెట్టుకు నే పోషించు! వరేవ్ నీ పేరేమిటో ?...ఆయన పూర్వకాలం వాడుగాని బుద్ధిగలిగి ఉండండి పోండి!' అంటూ కానిస్టేబిల్ను కేసి చూశాడు సబ్ ఇన్‌స్పెక్టరు...అంతా బయటికి వచ్చారు. రామయ్య మొహమ్మీద నెత్తురు బొట్టు లేదు. భజనవాళ్ల దీపపుసెమ్మా కాగడాగా చెట్టుకిందికి చేరారు అందరూ. బిడ్డను కావిలించుకుంది సూరమ్మ. గుసగుసలాడాడు రామయ్య నోరు విప్పకుండా ! కాంతమ్మ బండెక్కింది. రామూర్తి 'వెళ్ళొస్తా' నంటూ జట్టులో కలిసి వెళ్లిపోయాడు. తల్లీ బిడ్డా బండిలో పడుకున్నారు. రామయ్య కోడెలకు మేత వేసి, తొట్లో కూచుని చుట్టకాలుస్తూ కునుకు తీశాడు.

ఆకాశమంతా హంసలు సభ తీర్చినట్టు మబ్బులు తొడిగింది. మంచు సన్నగా కురుస్తోంది. అంతలో తొలికోడి కూసింది. రామయ్య లేచాడు. గోదావరి స్నానాలకు వెళ్లేవాళ్లూ, తంబురాదాసులూ, సందడి మొదలైంది. నాకిళ్ళు అన్నీ రథాలతో గజాలతో, అశ్వాలతో, తీగల్తో, పూలతో, నాగుమయ్యలతో, పద్మవ్యూహాలతో, తీర్చిదిద్దారు పిండి ముగ్గులతో ముగ్గులు! గొబ్బితట్టి, బంతిపూలూ, దోసపళ్లూ, రేగుపండ్లూ, చిక్కుడుకాయలూ వాటిమీద అలంకరించి వాటిని కొంటె పిల్లలు తొక్కకండా చెరపకుండా లేపలేపకూ చూసుకుంటూ ఆడబిడ్డలు ఆనందపడుతోంటే కొత్తల్లుళ్ళు కులుకుతూ కోరచూపులు చూసుకున్నారు.

రామూర్తి గంట కొట్టినట్టు వచ్చాడు. తెల్లగా తెల్లవారింది. నదికి స్నానాలకు వెళ్లారు అందరూ. వెంకన్నకోడెలా ఒకలోకం. రామూర్తి ముందుగా దేవుడి దర్శనం చేయిస్తానని గుళ్లోకి తీసుకెళ్ళాడు. స్వామిని చక్కగా చూశారు. మొక్కుబళ్ళు తీర్చుకున్నారు. చుట్టూవున్న కోవెళ్లన్నీ చెప్పుతుంటూ చూపించాడు. స్వామి ఊరేగింపుకు బైల్దేరాడు. వాహనం వెంట ఊరల్లా వీధులు తిరిగి చూసి బసకు వచ్చారు. వంటా, భోజనాలూ అయినయ్. ఏదైనా రామూర్తి చెప్పటం కాంతమ్మ ఊఁకొట్టటమే గాని, రామయ్యా సూరమ్మా, అఁ అనరు ! ఊఁ అనరు !! మొక్కులు

చెల్లించుకున్న రాత్రి అక్కడ నిద్రచెయ్యరాదని, సాయంత్రం ఐదుగంటలకే బండికట్టి అస్తమయం అయ్యేసరికే ఏరు దాటారు. ఆ రాత్రి కిన్నెరసాని ఒడ్డున భోజనాలు చేసి, పెందలాడే బండి ఎడ్లమెడలమీద పెట్టారు. రామూర్తి తొట్లో కూచుని కోడెలను ఉరికిస్తోంటే ఘల్ ఘల్ ఘల్ ఘల్ మని మ్రోసే గంటల మువ్వమోతలకు కాంతమ్మకు కొత్తబలం, ఊపిరీ చేరుకుని తేరుకుంటున్నది! ఈ ఆనందంలో కష్టసుఖాలన్నీ గిర్రున తలలో వరుగులు తీసినై రామూర్తికి. 'కథ చెబుతా ఊఁ కొడతారా ?' అన్నాడు ఎవరినో ? 'నేనూ కొడతా'నంది కాంతమ్మ. 'అనగా అనగా ఒక దిక్కులేనిపక్షి ఉన్నాడు. వాడు చెమటోంపి చెట్లు మొలిపిస్తే అవి నిప్పులు చెరిగినై !' అని ఆగాడు. 'కథ ఇట్లా చెబుతారా?—చక్కగా తెలిసేట్టు చెప్పాలిగాని!' అన్నది కాంతమ్మ. 'సరే. తర్వాత చెబుతానుండు. అయోడెందరికీ కరువొచ్చింది. ఈ దరిద్రుడికి కాటక మొచ్చింది!' మళ్లా ఆగాడు రామూర్తి. 'దరిద్రుడికి కాటకమేమిటి ?' అంది కాంతమ్మ. 'నన్ను చెప్పనియ్యి. పుట్టినచోటికి వచ్చిపోయి చేరాడు ! అమ్మ నన్ను చూద్దామని. అమ్మ లేదు' అంటూ మొహంగుడ్డ పెట్టుకు వెక్కి వెక్కి ఏడ్చాడు! అదిచూసి కాంతమ్మకూ సూరమ్మకూ ఎదలు ద్రవించినై...'మీ అమ్మేమిటి ? నీవు చెప్పేకథేమిటి ?' అన్నది కాంతమ్మ.

'నాకథే. మా అమ్మపోయిందే. నీడకూడా కూలిపోయింది. ఇదంతా చూసి గుండె ముక్కలైపోయింది. నా సముద్రమంత ఏడుపు జూసి జాలిపడ్డ పురుగులేదు...దయాధర్మాలు దగ్ధమైపోయినై ప్రపంచంలో... లేనివాళ్లకి దొప్పనుపారేయటం అలవాటు పడ్డ లోకంలో నా కష్టం ఎవరికి? తల



దేహసౌష్టవం.

26 వ మద్రాసు ఒలింపిక్ పోటీలలో దేహ సౌష్టవానికి మిస్టర్ మద్రాస్ బిరుదు పొందిన శ్రీ ఏ. జనార్దనరావు.

★ వెన్నెల మబ్బులు ★

చిల్లులు పడ్డది ఆలోచనతో! తినటం కోసమే అయితే బతికవక్కర్లేదు బతకటంకోసం తినాలి న్యాయానికి అన్నం లేదు విన్నావా కొంతం? ఇట్లా వాళ్లో చేసే సతిమతమై, దొంగతనాలకుదిగా. సుఖమనిపించింది. పల్లెటూళ్లలో దొంగతనంకష్టం! లాభమూ తక్కువ! అటుబడి ఇటుబడి భద్రాచలం వేపు అడవుల్లోకి చేరుకున్నా. మూరాకట్టా మొన్న రాత్రి అడవిలో మీ బండిని అడ్డంకొట్టింది నేనే! మీరని, మీ బండిఅనీ నాకు తెలీదు ఏటిలో బండిదాటించింద్ మామురాగే! మీ అమ్మా నాన్నలగొంతులు ఆ రాత్రీ ఆ పగటావినీ, అదేబండని పోల్చుకున్నాం నిన్ను మాత్రం కూలీషెబ్బులు ఇచ్చేప్పుడు చూశా గుర్తు పోల్చుకున్నా సాయంత్రం భజన జట్టుమాదేనని మాత్రం చివరకు నీవే తెల్సుకున్నావుగా? పాపం—మీ నాయన నేనని తెల్సుకోలేదుగాని, కూలీవేషం భజన వేషం గుర్తించాడు!' అని ఆగాడు

'ఇన్ని వేషాలు వెయ్యాలా పొట్టకోసం!' అన్నది కొంతమ్మ

'ఇన్నేకాదు ఇంకెన్నో వేసివాళ్లున్నారు - తెలుతా విను దొరల మనకుంటూనే, దొరతనం అనిపించుకుంటూనే దోపిడీ చేసే పెద్దలను, వారి దొంగ స్నేహితులను, వారి దొంగనౌకర్లను, దొంగలని అంటారా? నీ వేమంటావ్ చెప్పు చూద్దాం?'—

'ఏమో నాకు తెలియదు!'

'తెలియదు ఎందుకు తెలుస్తుంది సాంప్రదాయం! పోనీలే, దాన్నట్లా వుంచుదాం! మేం చేసిన ప్రభుత్వం నెబుతావినుమరి నాస్నేహితులలో రకరకాల దొంగతనాలు లేచి విధుబుతున్నారు.. ఇప్పుడు శాక్షాత్తు ఆధారం దొరికిందిగదా అని బైటపెడితే ఎంతోమంది చచ్చిఊరుకుంటారు!' అని ఓవిధంగా నవ్వాడు రామ్మూర్తి

'కొత్తగా కొంతకేగి పోయ్యావు నిన్ననైతే అగ్గమూ, పడితెత్తిన ఆవిగమూడే పెద్ద పెద్దబొట్లూ ఆనవాలే లేదు! ఏటినిగడవ తెచ్చేప్పుడుమటుకు, ఇన్ని రూపాలలో ఒక రూపం జ్ఞాపకపు చిత్తల్లో మాసిందేమోనని నట్టు కొంత అనిపించింది. రాత్రి భజనలలో వింటే, ఇన్ని గొంతుకల్లో ఒకగొంతు ఏదో దూరదూరాల మీరలలో విన్నదే వినిపించినట్టూ, తరిమి, మాసీ చూసీ, వినీ, వినీ నిశ్చయించుకు బైటపడ్డా, అప్పుడో లేక!' అన్నది కొంతమ్మ

'ఏదో ఇంతే! నమ్మేట్టుగా ఉండవు కొన్ని బతుకుల నతలు!'

'నరేగాని, కూలీ, భజనా, శాగానే వుంటనుకో దొంగతనాలకెందుకు దిగావ్?

'దొరికితే ఏమయ్యేవాడివి?'

'దొరికితే దొంగనయ్యేవాణ్ణి!.. అదొక సర్దాలే!! ఈరాత్రి దారి కాపేసి, బండి నిలవెయ్యాలి అంటే- ఈరాత్రి బడితెల్రాజ చేసి నిల్వుదోపిడీ చెయ్యాలి అంటే, వీరాధి వీరులుగా వుండవునే! ఓపికటిలేదు - ఓ పురుగూ లేదు! అసలు నూటికి కొలికిల్లాన చెప్పమంటే దొంగలకు గుండెలుండవు!'

'పోలీసులు పట్టుకుంటేకొంపారదూ?'

'కొంతం! పోలీసులు - ఇప్పుడేమున్నా అసాధ్యమే! నీకేం వినవ్ గా! పోలీసులకు నా పేరెట్లా తెల్సింది?! ..ముఠా నాయకులంతా వారికి తెల్సు! - అసలు దొంగలుంటేనే పోలీసులుంటారు - పోలీసులుంటేనే దొంగలూ ఉండేది!! తెలియదు నీకింకా. ఇంకా మేం చేసిన ప్రతాపాలన్నీ చెబితే అసహ్యించుకుంటావో, హడలి పోతావో గూడ!'

అయోమయంలా కొంతమ్మ గొంతులో నుండి 'ఊఁ' అనేధ్వనే రాలేదు, ఈచివరి మాట వినేసరికే! రామయ్యకు ఇదంతా వినడమూ, అమ్మెత్తమా కొకుండా వుంది! చుట్టమీద చుట్ట తగలేస్తున్నాడు బండి మర్నాడు సరిగ్గా రెండు ఝాములకల్లా రామయ్య ఇంటి ముందుకొచ్చి ఆగింది. రామూర్తి తోగా కూచుని బండి తోలుకు రావటం చూసి బండితోటే ఊరంతా ఒక్కసారి ఒరిగింది వీరి గుమ్మంలోకి! కొంతమ్మ సిగ్గు తోగబగబా ఇంట్లోకి ఉరికింది రంగయ్యతాత నోట్లో చుట్ట అపళంగా వదిలేసి, రామూర్తిని, 'మా నాయనా' అంటూ కౌగిలించుకున్నాడు!

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St Mdraas



పంచతంత్రం
మిత్రలాభం
కర్త... విశ్వాత్ముల నరసింహమూర్తి
సన్యాసులు నన్ను చూచి - వెక్కిరింతగా నవ్వుచు - "కోరలూడినట్టి పాము, - మదము కోలుపోయిన కరి - చిల్లిగవ్వ లేని జీవి - బ్రతికి ఏమి? బ్రతుకకేమి?" - అంటుంటే విన్నాను.
అవమానం వుండులాగ - మనసులోన సలిపినది - వికల మనస్కుడనై నా - పాడు కోటకేగితిని - పక్కమీద నడుము వాల్చి - చింతిస్తూ ఉన్నాను - గది బయటను నా భృత్యులు - ఇట్లను కొంటున్నారు
"మన రాజగు హిరణ్యకుడు పూర్తి క్షవరమైనాడు! చచ్చినవారట్లు చావగ మిగిలిన మనకికనా యిక తిండి పెట్టలేడయన. ఇతని నమ్మి సేవించుట కుక్క తోక పట్టుకు గోదావరి యీదుటయే కద!"
ఈ మాటలు ములుకుల వలె సోకి కుమిలి పోయాను
పోయిన నా రాచరికం తలచుకొంటు, 'ఛీ' అనుకొని, అడవి దారి పట్టాను.
జీవన మిక గడుచు టెట్లు అను చింతే అధికమైంది దొంగతనము హేయమనీ పరులసేవ నీచమనీ నిశ్చయించుకొన్నాను
ఎట్లయినా మళ్ళీ ఆ గుహకు పోయి, సన్యాసులు దోచుకున్న నా ధాన్యము తిరిగి తెచ్చుకో వలెనని - బయలు దేరి వెళ్లాను
గుహలోనికి తొంగి చూడ సన్యాసులు గుర్రుపెట్టి నిద్రించుట కనబడినది
అయినా చూదామనుకొని మెలమెల్లగ దరికి చేరి తలగడపై కొరికాను.
అంత చిన్న అలికిడికే చూడాకర్ణుడు మేల్కొని కర్ర ఎత్తి కొట్టాడు
దెబ్బ తగిలి బొప్పి కట్టి ఒక్క దౌడు తీసితిని. 'పోయిన సిరి పోగా యిక మిగిలినదీ బొప్పి యొకటె,' అనుకొంటూ తిరిగి అడవి మార్గమునే పట్టాను.
ఆస్వంపైన ఆశ వదల లేకనెకద యిన్ని సార్లు సన్యాసుల చేతుల్లో చావు దెబ్బ తిన్నాను.
"వెనుకటికా వ్యాపారికు మూర్ఖుని వలె ఎవరికేది ప్రాప్తము అది తప్పదంటు ఎరుగలేక పోతిని గద!"
"ఆ కథ ఏమి? దాన్నివైనమేమి?"
10


ఫిబ్రవరి
విడుదల!
శ్రీగజాననా వారి
కోడరికం
ఎస్.వరలక్ష్మి....గిరిజ
రామచంద్రకాశ్యప్...రేలంగి
శేషమాంబ...సూర్యకాంతం
పూర్ణా రిలీజ్
స్టూడియో రేవతి
డైరెక్షన్... కె.ఎస్.రామచంద్రరావు & కె.వేంబు * కథ..... సదాశివబ్రహ్మం...